జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం



WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జ్‌లు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528

రంగారెడ్డి | శనివారం 1 ఫిబ్రవరి 2025 | సంపుటి : 17 | సంచిక : 275 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from: GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

# భారీ మెజారిటీ సాధించాలి



- గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలపై నేతలు సీఎం కీలక సూచనలు
- ఎవరూ ఓవర్ కాన్ఫిడెన్స్‌లో ఉండొద్దని నేతలకు సూచన
- ఎన్డీయే పక్షాలతో సమన్వయ సమావేశాలు పెట్టుకుని పని చేయాలి
- క్లస్టర్, యూనిట్, బూత్, ఇంచార్జ్‌లతో పాటు, జనసేన, బీజేపీ కమిటీల నేతలతో ముందుకెళ్లాలి
- రాత్రికి రాత్రే అన్నీ జరిగిపోతాయని చెప్పడంలేదు: సీఎం చంద్రబాబు
- కూటమి మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలతో చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్
- త్వరలో ఎమ్మెల్సీ ఎన్నికలు... నేతలకు చంద్రబాబు దిశానిర్దేశం
- రాజేంద్రప్రసాద్, రాజశేఖర్‌లను భారీ మెజారిటీతో గెలిపించాలని సూచన

### కడపలో 2025 మహానాడు

- వైఎస్ జగన్ ప్రభుత్వ నిర్వాకం వల్లే ఎఫ్ఆర్‌బీఎం లిమిట్ సున్నా అయింది
- మహానాడు కార్యక్రమం అనంతరం కేంద్ర, రాష్ట్ర స్థాయి కమిటీలు ఏర్పాటు
- గత ఎనిమిది నెలల్లో రాష్ట్రానికి రూ. ఆరున్నర లక్షల కోట్లు పెట్టుబడులు వచ్చినా.. ఆ విషయాన్ని ప్రజల్లోకి తీసుకు వెళ్లడంలో మంత్రులు, ఎమ్మెల్యేలు విఫలమవుతున్నారు
- తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పథకాలు ఈ ఏడాది నుంచే

**అమరావతి**

ఎన్డీయే కూటమి మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ముఖ్యనేతలతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శుక్రవారం టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలపై నేతలకు సీఎం దిశానిర్దేశం చేశారు. ఉభయ గోదావరి జిల్లాలు, ఉమ్మడి కృష్ణా - గుంటూరు జిల్లాల గ్యాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పేరాబత్తుల రాజశేఖర్, ఆలపాటి రాజేంద్ర ప్రసాద్‌ను కూటమి అభ్యర్థులుగా బలపరిచామన్నారు. ఫిబ్రవరి 3న నోటిఫికేషన్ వస్తుందని.. 27న ఎన్నికలు, కౌంటింగ్ మార్చి 3న జరుగుతాయని తెలిపారు. ప్రతి గ్యాడ్యుయేట్‌ను కలిసి భారీ మెజారిటీ సాధించాలని... చదువుకున్న వాళ్లంతా కూటమితోనే ఉన్నారని చెప్పారు. త్వరలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనుండడంతో, ఈ ఎన్నికలపై చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. కూటమి బలపరుస్తున్న అభ్యర్థులు రాజశేఖర్, రాజేంద్రప్రసాద్‌లను భారీ మెజారిటీ గెలిపించాలని తెలిపారు. ఏ ఎన్నిక వచ్చినా అధికార పక్షం గెలిచినప్పుడే రాష్ట్రంలో సుస్థిరపాలన ఉంటుందని చంద్రబాబు స్పష్టం చేశారు. కొత్తగా వచ్చిన నేతలు మరింత చిత్తశుద్ధితో పనిచేయాలని ఉద్బోధించారు. ఇచ్చిన హామీలపై కృషి చేయాల్సిన అవసరం ఉందని, అయితే రాత్రికి - మిగతా3లో



# కేంద్రానికి మద్దతు ఉపసంహరించుకోవాలి

- చంద్రబాబుకు వైఎస్ షర్మిల లేఖ
- రాష్ట్రం అప్పుల్ల ఉంది.. కొత్తగా అప్పులు పుట్టడం లేదు
- నరేంద్ర మోదీ రాష్ట్ర విభజన హామీలను వెంటనే నెరవేర్చాలి
- రాష్ట్ర అభివృద్ధి జరగాలంటే సంపద సృష్టి జరగాలి
- కూటమి తమ చిత్తశుద్ధిని నిరూపించుకోలేకపోతే రాష్ట్ర ప్రజల ముందు మరోసారి మిమ్మల్ని ద్రోహిగా నిలబెడతామని హెచ్చరిక

**అమరావతి**

కేంద్రంలో పెద్దన్న పాత్ర పోషిస్తున్న చంద్రబాబు ఏపీకి ప్రత్యేక హోదా గురించి ప్రశ్నించాలని ఏపీ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. హోదా ఇవ్వకపోతే తక్షణమే కేంద్రానికి మద్దతును ఉపసంహరించుకోవాలన్నారు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లోనే కేంద్రాన్ని ప్రత్యేక - మిగతా3లో

## అందరికీ దేశాభివృద్ధి ఫలాలు



- రాష్ట్రపతి ద్రౌపది ముర్ము
- "బడ్జెట్-2025లో రైతులు, మహిళలు, పేదలు, యువతకు ప్రాధాన్యం ఇస్తున్నాం.
- మా ప్రభుత్వం మూడో టెర్మ్‌లో మూడు రెట్ల వేగంతో అభివృద్ధి దూసుకెళ్తోంది
- దేశాభివృద్ధి ఫలాలు అందరికీ అందాలన్నదే మా లక్ష్యం
- అందుకే వేగంగా నిర్ణయాలు తీసుకుని అమలు చేస్తున్నాం.





### యూనిఫామ్ ఇక ఉండదంటేనే

## భావోద్వేగంగా ఉంది

- నా జీవితంలో ఇవి ఉద్విగ్నభరిత క్షణాలు
- సర్వీసులో చేరినప్పటి నుంచి అనేక సవాళ్లు చూశా
- సంప్రదాయ పోలీసింగ్ నుంచి సాంకేతిక పోలీసింగ్ వైపు మారాం
- పదవీ విరమణ వీడ్కోలులో
- ఏపీ డీజీపీ ద్వారకా తిరుమలరావు
- తిరుమలరావు పోలీసు శాఖలో చెరగని ముద్రవేశారు: నూతన డీజీపీ హరీష్ కుమార్ గుప్తా

# ఉద్యోగాలే.. ఉద్యోగాలు

- యువతకు ప్రభుత్వం బంపర్ బొనాంజా
- ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగియగానే డీఎస్సీ నోటిఫికేషన్
- మంత్రి నారా లోకేశ్
- డీఎస్సీ అభ్యర్థులకు తియ్యని కబురు చెప్పిన కూటమి ప్రభుత్వం
- మార్చిలో డీఎస్సీ నోటిఫికేషన్
- విద్యా సంవత్సరం ప్రారంభంలోపే నియామకాలు పూర్తి



**అమరావతి**

డీఎస్సీ నోటిఫికేషన్‌పై మంత్రి నారా లోకేష్ కీలక ప్రకటన చేశారు. శుక్రవారం పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో లోకేష్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగియగానే డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు తెలిపారు. మార్చిలో ప్రక్రియ ప్రారంభించి విద్యాసంవత్సరం ప్రారంభంలోనే టీచర్ల భర్తీ పూర్తి చేస్తామన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనూ, నవ్యాంధ్రలోనూ 80 శాతంపైగా టీచర్ల నియామకం చేసింది తెలుగుదేశం ప్రభుత్వమే అని చెప్పుకొచ్చారు. ఉపాధ్యాయ సంఘాలతో నిత్యం సంప్రదింపులు జరుపుతూ ప్రజాస్వామ్య స్వేచ్ఛ కల్పిస్తున్నామన్నారు. ప్రభుత్వం తీసుకునే ప్రతీ నిర్ణయంలోనూ టీచర్ల అభిప్రాయ సేకరణ - మిగతా3లో



## వికసిత్ భారత్‌కు ఊతమిచ్చేలా బడ్జెట్

- దేశ ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చేలా బడ్జెట్ ఉంటుంది
- 2014 తరువాత మొదటి సారిగా విదేశాల నుంచి ఎటువంటి ప్రయత్నమూ జరగలేదు
- ఈ దఫా పార్లమెంట్ సెషన్ ఒక విధంగా విశిష్టమైనది.
- ప్రతిపక్షాల తీరుపై కూడా వ్యంగ్యోక్తులు విసిరిన ప్రదాని మోడీ.
- 2047 నాటికి 'వికసిత్ భారత్' లక్షాన్ని సాధించడంలో కొత్త విశ్వాసాన్ని, శక్తిని ఈ బడ్జెట్ సెషన్ ఇస్తుందనే దృఢనమ్మకం

# ఏపీలో గవర్నన్స్ ప్రపంచానికే రోల్ మోడల్

- వాట్సప్ గవర్నెన్స్ లాంటి ఆలోచన నారా లోకేష్ మదిలో పుట్టిన వినూత్న ఆలోచన
- ఈ సేవల ద్వారా ప్రభుత్వ సేవలు ప్రజలకు మరింత చేరువ
- వాట్సప్ గవర్నెన్స్ ని సద్వినియోగం చేసుకోవాలనీ ప్రజలను కోరిన మంత్రి ఎన్ఎండి ఫరూక్



## 'పేలవంగా ఉంది'

- 'రాష్ట్రపతి చివరి వరకు చాలా అలసిపోయారు
- ఆమె మాట్లాడలేకపోయారు.
- రాష్ట్రపతి ప్రసంగంపై సోనియా గాంధీ వ్యాఖ్యలు
- మరోవైపు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ వ్యాఖ్యలపై బీజేపీ మండిపాటు



# అందరికీ దేశాభివృద్ధి ఫలాలు

ఢిల్లీ: ప్రపంచంలోనే భారత్‌ను మూడో ఆర్థిక శక్తిగా నిలపనున్నట్లు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తెలిపారు. దేశాభివృద్ధి ఫలాలు అందరికీ అందించడమే లక్ష్యమని అన్నారు. వన్ నేషన్.. వన్ ఎలక్షన్‌కు తమ ప్రభుత్వం కట్టుబడి ఉన్నట్లు రాష్ట్రపతి పేర్కొన్నారు. జనవరి 31న పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం అయ్యాయి. ఈ సందర్భంగా ఉభయసభలను ఉద్దేశిస్తూ పార్లమెంట్‌లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగించారు. ఈ నేపథ్యంలో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు పార్లమెంట్ ఉభయ సభలు నివాళులు అర్పించాయి. ప్రధానిగా ఆయన చేసిన సేవలను పార్లమెంట్ సాక్షిగా కొనియాడారు. మరోవైపు మహా కుంభమేళా తొక్కిసలాట ఘటనలో మృతులకు సైతం ఉభయ సభల సభ్యులు నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా రాష్ట్రపతి ప్రసంగిస్తూ.. "బడ్జెట్-2025లో రైతులు, మహిళలు, పేదలు, యువతకు ప్రాధాన్యం ఇస్తున్నాం. మా ప్రభుత్వం మూడో టెర్మ్‌లో మూడు రెట్ల వేగంతో అభివృద్ధి దూసుకెళ్తోంది. దేశాభివృద్ధి ఫలాలు అందరికీ అందాలన్నదే మా లక్ష్యం. అందుకే వేగంగా నిర్ణయాలు తీసుకుని అమలు చేస్తున్నాం. 3 కోట్ల మంది పేద కుటుంబాలకు ఇళ్లు నిర్మిస్తున్నాం. పేద, మధ్యతరగతి



ప్రజలకు హౌమ్ లోన్ సబ్సిడీ ఇస్తున్నాం. 25 కోట్ల మందిని పేదరికం నుంచి బయటకు తెచ్చాం. రూ.70 వేల కోట్లతో గ్రామీణ రహదారులు అభివృద్ధి చేస్తున్నాం. ఉద్యోగుల కోసం 8వ వేతన సంఘాన్ని నియమించాం. వన్ నేషన్ - వన్ ఎలక్షన్ దిశగా అడుగులు వేస్తున్నాం. ట్యాక్స్ విధానాలను సరళీకరించాం. భారత్ త్వరలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారుతుంది. చట్ట సభల్లో మహిళలకు రిజర్వేషన్లతో గొప్ప ముందడుగు వేస్తున్నాం. 70 ఏళ్లు దాటిన 6 కోట్ల మందికి ఆరోగ్య బీమా కల్పిస్తున్నాం. యువతకు ఉద్యోగాల కల్పనపై ప్రత్యేక దృష్టి పెట్టాం. భారతీయులు అంతరిక్షంలో అడుగుపెట్టే రోజు దగ్గర్లోనే ఉంది. భారత మహిళలు ఒలింపిక్స్‌లో పతకాలు సాధిస్తున్నారు. విద్యా రంగంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టింది. భారత్‌ను గ్లోబల్ ఇన్నోవేషన్ పవర్ హౌస్‌గా మారుస్తాం. ఇండియా ఏఐ మిషన్‌ను ప్రారంభించాం. నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్ ప్రారంభించాం. స్పోర్ట్స్ నుంచి స్పేస్ వరకూ భారత్ దూసుకుపోతోంది. ఎంఎస్ఎమ్ఈల కోసం క్రెడిట్ గ్యారెంటీ స్కీమ్ తీసుకొచ్చాం. ఇ-గవర్నెన్స్‌కు ప్రాధాన్యం ఇస్తున్నాం. ప్రపంచస్థాయి మౌలిక వసతులు కల్పిస్తున్నాం. పౌర విమానయాన రంగం అభివృద్ధి చెందుతోంది. పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయడానికి కృషి చేస్తున్నాం. పోలవరం నిర్మాణానికి రూ.12 వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం. సైబర్ సెక్యూరిటీలో సమర్థత పెంచుతున్నాం. దేశ ఆర్థిక, సామాజిక, జాతీయ భద్రతకు పని చేస్తున్నాం. డిజిటల్ మోసాలు, సైబర్ క్రైమ్, డీప్ ఫేక్ పెనుముప్పుగా మారాయి. దళితులు, వెనకబడిన వర్గాలకు ప్రభుత్వ అభివృద్ధి ఫలాలు అందిస్తున్నాం. ఆదివాసీ ప్రాంతాల్లో 30 వైద్య కళాశాలలు ప్రారంభించాం. అమృత్ భారత్, నమో భారత్ రైళ్లు అందుబాటులోకి తెచ్చాం. ప్రజారోగ్యానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నాం. పెరుగుతున్న క్యాన్సర్ కేసుల దృష్ట్యా ఔషధాలపై కస్టమ్స్ సుంకం తగ్గించామని" చెప్పారు.

# వికసిత్ భారత్‌కు ఊతమిచ్చేలా బడ్జెట్

**న్యూఢిల్లీ :** పార్లమెంట్ సెషన్ ప్రారంభం కావడానికి ముందు దేశంలో 'అగ్గి రగిల్చేందుకు' బహుశా 2014 తరువాత మొదటి సారిగా విదేశాల నుంచి ఎటువంటి ప్రయత్నమూ జరగలేదని ప్రధాని నరేంద్ర మోడీ శుక్రవారంచెప్పారు. పార్లమెంట్ బడ్జెట్ సెషన్‌కు ముందు విలేకరులతో మాట్లాడిన ప్రధాని మోడీ ప్రతిపక్షాల తీరుపై కూడా వ్యంగ్యోక్తులు విసిరారు. 2014 దరిమిలా ప్రతి సెషన్‌కు ముందు ఏదో ఒక అలజడి రేకెత్తించేందుకు విదేశాల్లో కొందరు సిద్ధంగా ఉండేవారని, అటువంటి యత్నాలను ఎగసనదోసేవారికి ఇక్కడా కొరత ఉండేది కాదని ఆయన ఆరోపించారు. (బహుశా 2014 తరువాత మొదటిసారిగా పార్లమెంట్ బడ్జెట్ సెషన్‌కు ఒకటి రెండు రోజుల ముందు విదేశాల నుంచి అగ్గి రగిల్చేందుకు ఎటువంటి యత్నమూ జరగలేదు' అని అన్నారు. 'విదేశాల్లో ఎక్కడ నుంచీ అగ్గి రగిల్చే యత్న ఏడీ జరగకనపోవడం గల పది సంవత్సరాల్లో మొదటిసారిగా చూస్తున్నాను' అని ప్రధాని చెప్పారు.తన ప్రభుత్వం మూడవ విడత శనివారం తన పూర్తి స్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టనుండడంతో, నిరుపేద, మధ్య తరగతి వర్గాలవారిని లక్ష్మీదేవి కనికరించాలని తాను ప్రార్థించినట్లు తెలియజేశారు. పార్లమెంట్ సమావేశాలు సజావుగా సాగేందుకు ప్రతిపక్షాలు సహకరిస్తాయని భావిస్తున్నట్లు చెప్పారు. మూడోసారి ఎన్డీయేకు ప్రజలు పట్టం కట్టారని.. పార్లమెంట్‌లో సంపూర్ణ బడ్జెట్ ప్రవేశపెడుతున్నట్లు చెప్పారు. ఈ బడ్జెట్ ప్రజల్లో కొత్త విశ్వాసం నింపుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పేదలు, సామాన్యులపై మహాలక్ష్మి కృప ఎప్పటికీ ఉండాలని ఆకాంక్షించారు. భారత శక్తి సామర్థ్యాలు మనకు విశేష గుర్తింపునిస్తాయన్నారు. ఈ బడ్జెట్ ప్రజల్లో కొత్త విశ్వాసం నింపుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. దేశ ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చేలా బడ్జెట్ ఉంటుందన్నారు. 2047 నాటికి 'వికసిత్ భారత్' లక్ష్యాన్ని సాధించడంలో కొత్త విశ్వాసాన్ని, శక్తిని ఈ బడ్జెట్ సెషన్ ఇస్తుందనే దృఢనమ్మకాన్ని మోడీ వ్యక్తం చేశారు. సర్వతోముఖ అభివృద్ధి కోసం తన ప్రభుత్వం మూడవ విడత మిషన్ తరహాలో వ్యవహరిస్తోందని ఆయన చెప్పారు.



సృజనాత్మకత, సమ్మిళితం, పెట్టుబడి ప్రభుత్వ ఆర్థిక అజెండాను తీర్చిదిద్దాయని ఆయన తెలిపారు. ఈ సెషన్‌లో పలు చరిత్రాత్మక బిల్లులు చేపట్టనున్నట్లు, దేశ పటిష్ఠతకు సమగ్ర చర్చ అనంతరం అవి చట్టాలు కానున్నట్లు మోడీ చెప్పారు. 'ముఖ్యంగా, మహిళలు సమాన హక్కులు పొందేందుకు, వర్గ లేదా మతవిశ్వాస ఆధారిత వివక్ష తొలగించేందుకు వీలుగా వారి సాధికారతకు ఈ సెషన్‌లో ముఖ్యమైన నిర్ణయాలు తీసుకోనున్నారు' అని ఆయన సూచించారు.ప్రతి ఎంపి, ముఖ్యంగా యువ ఎంపిలు ఈ సెషన్‌లో 'వికసిత్ భారత్' అజెండాకు దోహదం చేస్తారనే దృఢనమ్మకాన్ని కూడా మోడీ వ్యక్తం చేశారు. 'సంస్కరణ, వ్యవహరణ, పరివర్తన' మంత్రం గురించి మోడీ వక్కాణిస్తూ, శీఘ్రతర అభివృద్ధిని సాధించవలసి ఉంటుందని, సంస్కరణపైననే గరిష్ఠ స్థాయిలో ప్రాధాన్యం ఉందని చెప్పారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు కలసి వ్యవహరించవలసి ఉంటుందని, ప్రజల భాగస్వామ్యం ద్వారా పరివర్తనను చూడవచ్చునని ఆయన సూచించారు. 'మనది పిన్న వయస్క దేశండ ఇప్పుడు 2025 వయోవర్గంలో ఉన్న యువజనులు 45, 50 ఏళ్ల వారు అయినప్పుడు వారి అభివృద్ధి భారతదేశ అతిపెద్ద లబ్ధిదారులు అవుతారు. వారి వయో దశలో వారు విధాన నిర్ణయ వ్యవస్థలో కూర్చుంటారుడ వారు గర్వంగా అభివృద్ధి చెందిన భారత్‌తో పాటు ముందుకు సాగుతారు' అని మోడీ పేర్కొన్నారు.ఈ బడ్జెట్ సెషన్‌లో ఎంపిలు అందరూ అభివృద్ధి భారతం సంకల్పాన్ని పటిష్ఠం చేసేందుకు కృషి చేస్తారని మోడీ అన్నారు. 'ముఖ్యంగా మన యువ ఎంపిలకు ఇది సువర్ణావకాశం, ఎందుకంటే ఇప్పుడు సభలో మరింత చైతన్యం, భాగస్వామ్యంతో అభివృద్ధి భారత ఫలాలను వారు తమ కళ్ల ముందు చూడగలరు. అందువల్ల ఇది యువ ఎంపిలకు అమూల్య అవకాశం' అని ప్రధాని అన్నారు. 'మనం ఈ బడ్జెట్ సెషన్‌లో దేశం ఆశలు, ఆకాంక్షల సాఫల్యానికి కృషి చేయగలమని ఆశిస్తున్నాను' అని మోడీ చెప్పారు. కాగా, శుక్రవారం బడ్జెట్ సెషన్ ప్రారంభానికి ముందు లోక్‌సభలో సమీకృతమైన పార్లమెంట్ ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగించారు. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ వరుసగా ఎనిమిదవ సారి శనివారం కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు.

ఈ బడ్జెట్ వికసిత్ భారత్‌కు ఊతం ఇస్తుందని పేర్కొన్నారు. వికసిత్ భారత్ 2047 లక్ష్యంతో పనిచేయాలని ప్రధాని మోడీ పేర్కొన్నారు. ఇన్నోవేషన్, ఇన్‌క్లూజన్, ఇన్వెస్ట్‌మెంట్ లక్ష్యంతో దూసుకెళ్తున్నట్లు చెప్పారు. కొత్త విధానాలపైనే ఆర్థిక ప్రగతి ఆధారపడి ఉంటుందని మోడీ వివరించారు. ఈ సమావేశాల్లో కీలక బిల్లులు ప్రవేశపెట్టనున్నట్లు చెప్పారు. అన్ని అంశాలపై సమగ్ర చర్చ జరిగేలా సభ్యులు సహకరించాలని, బిల్లులకు విపక్షాలు మద్దతు తెలపాలని విజ్ఞప్తి చేశారు.

కాగా, జనవరి 31 నుంచి ఏప్రిల్ 4 వరకు రెండు విడతల్లో బడ్జెట్ సమావేశాలు జరుగుతాయి. మొదటి విడత సమావేశాలు ఫిబ్రవరి 13న ముగుస్తాయి. ఈ సమావేశాల్లో 16 బిల్లులను ప్రవేశపెట్టాలని ప్రభుత్వం భావిస్తున్నది. వక్ఫ్(సవరణ) బిల్లు, బ్యాంకింగ్ చట్టాల(సవరణ) బిల్లు, రైల్వే(సవరణ) బిల్లు, విపత్తు నిర్వహణ(సవరణ) బిల్లుతో పాటు వలస, విదేశీయుల బిల్లులను ప్రభుత్వం ప్రవేశపెట్టనున్నది. ఈ నేపథ్యంలో గురువారం రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన అఖిలపక్ష సమావేశం జరిగింది. పార్లమెంటరీ కమిటీల్లో మెజార్టీని ఉపయోగించి అజెండాను కేంద్రం బలవంతంగా రుద్దుతున్నదని విపక్షాలు ఆరోపించాయి.

## వైద్యురాలిపై సామూహిక అత్యాచారం కేసులో

# తమిళనాడు కోర్టు సంచలన తీర్పు!

తమిళనాడు వెల్లూరులో మహిళా వైద్యురాలిపై జరిగిన సామూహిక అత్యాచారం కేసులో తమిళనాడు మహిళా కోర్టు సంచలన తీర్పును వెలువరించింది. నలుగురు నిందితులకు కోర్టు 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష విధించింది. అలాగే, ఒక్కొక్కరికి రూ.25వేల జరిమానా విధించింది. 2022లో మహిళా వైద్యురాలిపై జరిగిన సామూహిక అత్యాచారం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఘటనను పలువురు సభ్యులు శాసనసభలో లేవనెత్తారు. దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేశారు. మార్చి 16, 2022న, తమిళనాడులోని వెల్లూరులో ఒక మహిళా వైద్యురాలు తన స్నేహితుడితో కలిసి సినిమాకి వెళ్లారు. సినిమా అయ్యాక అర్ధరాత్రి ఇద్దరూ థియేటర్ వద్ద ఆటో కోసం ఎదురుచూస్తున్నారు. అదే సమయంలో ఆటో అటువైపుగా వచ్చింది. అప్పటికే ఆ ఆటోలో నలుగురు వ్యక్తులు ఉన్నారు. సదరు వైద్యురాలు డ్రైవర్‌ని ఆసుపత్రి వరకు వెళ్లాలని చెప్పింది. ఆ తర్వాత ఆటో ఎక్కి బయలుదేరింది. కొద్దిసేపటి తర్వాత డ్రైవర్ ఆసుపత్రికి వెళ్లే మార్గంలోనే కాకుండా.. మరో రూట్‌లో వెళ్లడంతో పాటు ఆటోను స్పీడ్‌గా నడపడం మొదలుపెట్టాడు. సదరు వైద్యురాలు ఎందుకు వేరే రూట్‌లో వెళ్తున్నామని డ్రైవర్‌ను ప్రశ్నించగా.. రాత్రి సమయంలో ఆ రూట్ మూసి ఉంటుందని చెప్పాడు. కొద్దిసేపటి తర్వాత శ్మశానవాటిక సమీపంలోని నిర్జన ప్రదేశంలోకి తీసుకెళ్లి ఆటోను నిలిపాడు. ఆటోలో ఉన్న నలుగురు వ్యక్తులతో పాటు డ్రైవర్ వైద్యురాలితో పాటో ఆమె మిత్రుడిని కొట్టి బెదిరించారు. ఆ తర్వాత ఆమెపై లైంగిక దాడికి పాల్పడ్డారు. అంతటితో ఆగకుండా ఆమె వద్ద రూ.40వేలతో పాటు బంగారాన్ని సైతం లూటీ చేశారు. లేడీ డాక్టర్ కొద్దిరోజులు భయంతో పోలీసులకు ఫిర్యాదు



చేయలేదు. కొద్దిరోజులకు ఆన్‌లైన్‌లో పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి ముగ్గురు నిందితులను అరెస్టు చేశారు. తాగిన మత్తులో సామూహిక అత్యాచారం చేసినట్లు అంగీకరించారు. కొద్దిరోజులకు మిగతా నిందితులను సైతం అరెస్టు చేశారు. ఆటో డ్రైవర్ పార్థిబన్, రోజువారీ కూలీ మణి అలియాస్ మణికందన్, అతని స్నేహితులు భరత్, సంతోష్‌లను అరెస్టు చేశారు. ఐదో నిందితుడు మైనర్ కావడంతో జువెనైల్ జస్టిస్ బోర్డు ముందు హాజరుపరిచారు. కేసును విచారించిన వెల్లూరు సెషన్స్ (ఫాస్ట్ ట్రాక్ మహిళా కోర్టు) జడ్జి ఎస్ మాగేశ్వరి భాను రాక ముందు నిందితులను హాజరుపరచగా.. నలుగురు నిందితులను దోషులుగా తేలుస్తూ 20 సంవత్సరాల కఠిన కారాగారా శిక్ష విధించారు. రూ.25వేల జరిమానా చెల్లించాలని ఆదేశించారు.

## దేశంలోకి చొరబడేందుకు యత్నించిన ఇద్దరు టెర్రరిస్టులు.. మట్టుబెట్టిన సైన్యం





శ్రీనగర్: జమ్ముకశ్మీర్‌లో అక్రమచొరబాటుకు యత్నించిన ఇద్దరు ఉగ్రవాదులను భద్రతాబలగాలు మట్టుబెట్టాయి. గురువారం రాత్రి పూంచ్ సెక్టార్‌లోని సరిహద్దు నియంత్రణ రేఖ వద్ద ఇద్దరు ముష్కరులు దేశంలోకి చొరబడేందుకు ప్రయత్నించారు. గుర్తించిన భద్రతా బలగాలు వారిని అడ్డుకునేందుకు యత్నించగా, ఇరుపక్షాల మధ్య భారీగా కాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ క్రమంలో భారత సైన్యానికి చెందిన వైట్ నైట్ కార్ప్స్ జరిపిన కాల్పుల్లో ఇద్దరు టెర్రరిస్టులు హతమయ్యారు. ఎల్‌ఓసీ వద్ద రాత్రంతా కాల్పులు జరిగాయని, ఘటనా స్థలంలో భారీగా ఆయుధాలను స్వాధీనం చేసుకున్నామని వైట్ నైట్ కార్ప్స్ ఎక్స్ వేదికగా వెల్లడించింది. ఆ ప్రాంతంలో గాలింపు చేపట్టామని తెలిపింది. గత నెలలో కుల్గామ్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఐదుగురు ఉగ్రవాదులు హతమయ్యారు. డిసెంబర్ 18న కుల్గామ్ జిల్లాలోని బెహిబాగ్ ప్రాంతంలో టెర్రరిస్టులు ఉన్నారనే సమాచారంలో భద్రతా బలగాలు కార్డన్ సెర్చ్ నిర్వహించాయి. ఈ సందర్భంగా ఉగ్రవాదులు, భద్రతా దళాలకు మధ్య జరిగిన కాల్పుల్లో ఐదుగురు ముష్కరులు చనిపోయారు.

## మోదీ ఆమెరికా పర్యటనపై విదేశాంగ శాఖ ఏం చెప్పిందంటే?

**న్యూఢిల్లీ:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అమెరికాలో పర్యటించే అవకాశంపై కేంద్ర విదేశాంగ శాఖ స్పష్టత ఇచ్చింది. కొద్దిరోజుల క్రితమే ప్రధాని మోదీ, అధ్యక్షుడు ట్రంప్ ఫోనులో సంభాషించుకున్నారని, సాధ్యమైనంత త్వరగా మోదీ అమెరికాలో పర్యటించేందుకు ఇరుదేశాల అధికారులు కసరత్తు చేస్తున్నారని ఎంఈఏ ప్రతినిధి రణ్‌ధీర్ జైశ్వాల్ చెప్పారు. ఇండో-అమెరికా సంబంధాలు మరింత బలోపేతం చేసే దిశగా మోదీ పర్యటన ఉంటుందని, ఏ తేదీల్లో అమెరికా వెళ్తారనేది త్వరలోనే తెలియజేస్తామని వివరించారు. 26/11 ముంబై పేలుళ్ల నిందితుడు తహవూర్ రాణాను ఇండియాకు రప్పించే విషయమై జైశ్వాల్ మాట్లాడుతూ, నిందితుడి పిటిషన్‌ను అమెరికా సుప్రీంకోర్టు కొట్టేసిందని, దీంతో సాధ్యమైనంత త్వరగా అతన్ని భారతదేశానికి అప్పగించేందుకు అవసరమైన విధివిధానాలపై అమెరికాతో సంప్రదింపులు సాగిస్తున్నామని చెప్పారు.



అక్రమ వలసలపై..

అక్రమ వలసలపై ఇండియా వైఖరి చాలా స్పష్టంగా ఉందని, వీటిని ఎట్టపరిస్థితుల్లోనూ అంగీకరించరాదన్నదే భారత్ వైఖరి అని తెలిపారు. మైగ్రోషన్, మొబిలిటీపై ఇండియా-యూఎస్ మధ్య పరస్పర సహకారం ఉందన్నారు. అక్రమ వలసల నిరోధానికి అవసరమైన ప్రక్రియతో ముందుకు వెళ్తామని చెప్పారు.

## ఆప్‌కు షాక్.. ఏడుగురు సిట్టింగ్ ఎమ్మెల్యేలు రాజీనామా

**న్యూఢిల్లీ:** అసెంబ్లీ ఎన్నికల వేళ ఆమ్ ఆద్మీ పార్టీకి గట్టిదెబ్బ తగిలింది. ఏడుగురు సిట్టింగ్ ఎమ్మెల్యేలు పార్టీకి శుక్రవారంనాడు రాజీనామా చేశారు. మరో ఐదు రోజుల్లో (ఫిబ్రవరి 5) పోలింగ్ ముంచుకొస్తున్న తరుణంలో ఎమ్మెల్యేల రాజీనామా ఆ పార్టీలో అసంతృప్తి పెరిగిందనే సంకేతాలకు తావిస్తోందని అంటున్నారు. పార్టీకి రాజీనామా చేసిన ఎమ్మెల్యేలలో భావనా గౌర్ (పాలం), రాజేష్ రిషి (జనక్‌పురి), మదన్‌లాల్ (కస్తూర్బా నగర్), రోహిత్ కుమార్ మెహ్రౌలియా (త్రిలోక్‌పురి), భూపిందర్ సింగ్ జూన్ (బిజ్వాసన్), నరేష్ యాదవ్ (మెహ్రౌలి) పవన్ కుమార్ శర్మ (ఆదర్శ్ నగర్) ఉన్నారు. నరేష్ యాదవ్ శుక్రవారంఉదయం తన రాజీనామాను ప్రకటించడంలో పార్టీలో అంతర్గత కలహాలు ముదిరినట్టు ఊహాగానాలు మొదలయ్యారు. అయితే మరో ఆరుగురు ఎమ్మెల్యేలు కూడా రాజీనామా చేయడం పార్టీకి గట్టిదెబ్బగా అంచనా వేస్తున్నారు. ఈ పరిణామం అరవింద్ కేజ్రీవాల్‌కు గట్టి సవాలు కావచ్చని చెబుతున్నారు.



ఎమ్మెల్యేల తదుపరి చర్య ఏమిటి?

అసెంబ్లీ ఎన్నికల్లో టిక్కెట్లు ఇవ్వకపోవడం, పార్టీలో అంతర్గత పరిస్థితులపై అసంతప్తి వంటి కారణాలు ఎమ్మెల్యేల రాజీనామాకు దారితీసినట్టు ప్రచారం జరుగుతుండగా, వీరి తదుపరి చర్యపై కూడా చర్చ జరుగుతోంది. రాజీనామా చేసిన ఎమ్మెల్యేలు మాత్రం వేరే పార్టీలో చేరే అవకాశాలపై ఇంతవరకూ ఎలాంటి ప్రకటన లేదు. మరోవైపు, ఎమ్మెల్యేల సామూహిక రాజీనామాపై ఆప్ సైతం అధికారికంగా ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదు. అయితే, సామూహిక రాజీనామాలతో కీలక నియోజకవర్గాల్లో ఆప్ విజయావకాశాలపై ప్రభావం చూపే అవకాశాలు ఉండవచ్చని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

## 'పేలవంగా ఉంది'..

**న్యూఢిల్లీ:** పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల తొలి రోజు ఉభయసభలనుద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగించారు. రాజ్యసభ ఎంపీ, కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ దీనిపై స్పందించారు. రాష్ట్రపతి ప్రసంగం పేలవంగా ఉందని వ్యాఖ్యానించారు. దీనిపై వివాదం చెలరేగింది. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగంపై స్పందించాలని సోనియా గాంధీని మీడియా ప్రతినిధులు అడిగారు. 'తప్పుడు వాగ్దానాలు' అని మెల్లగా ఆమె అన్నారు. 'రాష్ట్రపతి చివరి వరకు చాలా అలసిపోయారు. ఆమె మాట్లాడలేకపోయారు. పేలవంగా ఉంది' అని వ్యాఖ్యానించారు. కాగా, లోక్‌సభలో ప్రతిపక్ష నేత అయిన రాహుల్ గాంధీ కూడా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగంపై స్పందించారు. తన తల్లి వ్యాఖ్యలను ఆయన సమర్థించారు. 'బోరింగ్ నో కామెంట్స్ అదే విషయాన్ని మళ్లీ మళ్లీ చెబుతున్నారా?' అంటూ సోనియా గాంధీ మాటల భావాన్ని ప్రస్తావించారు. మరోవైపు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ వ్యాఖ్యలపై బీజేపీ మండిపడింది. వారు అవమానకరమైన వ్యాఖ్యలు చేశారని బీజేపీ ఎంపీ సుకాంత మజుందార్ విమర్శించారు. 'సోనియా గాంధీ, రాహుల్ గాంధీ వంటి నాయకులు రాష్ట్రపతిపై ఇలాంటి వ్యాఖ్యలు చేయకూడదు. ద్రౌపది ముర్ము ఆదివాసీ కుటుంబానికి చెందినవారు. ఇప్పుడు ఆమె మన దేశంలో నంబర్ వన్ పౌరురాలు. కాంగ్రెస్ జమీందారీ మనస్తత్వం దానిని అంగీకరించదు. అందుకే వారు ఆమె ప్రసంగాన్ని వ్యతిరేకిస్తున్నారు' అని అన్నారు.



# భారీ మెజారిటీ సాధించాలి


-మొదటిపేజీ తరువాయి

రాత్రే అన్నీ జరిగిపోతాయని మనం చెప్పడంలేదని నేతలతో అన్నారు. ఆర్థిక పరిస్థితిని మెరుగుపర్చుకుంటూనే హామీలు అమలు చేస్తామని తెలిపారు.

రాష్ట్రంలో గత ప్రభుత్వ హయాంలో ఏం జరిగిందో అందరికీ తెలుసని, గాడి తప్పిన వ్యవస్థలను ఇప్పుడు చక్కదిద్దుతున్నామని చెప్పారు. త్వరలోనే 16,347 టీచర్ పోస్టులకు నోటిఫికేషన్ ఇస్తున్నామని చంద్రబాబు వెల్లడించారు. ఎవరూ ఓవర్ కాన్ఫిడెన్స్‌లో ఉండొద్దని నేతలకు సూచించారు. ఎన్డీయే పక్షాలతో సమన్వయ సమావేశాలు పెట్టుకుని పని చేయాలని వెల్లడించారు. క్లస్టర్, యూనిట్, బూత్, ఇంచార్జ్‌లతో పాటు, జనసేన, బీజేపీ కమిటీల నేతలతో ముందుకెళ్లాలని నిర్దేశించారు. ఈ ఎన్నికలు ఏపక్షంగా జరగాలని... ఏ ఎన్నిక వచ్చినా గెలిచినప్పుడే సుస్థిర పాలన ఉంటుందని.. ప్రజల్లో మరింత ఆదరణ పెరుగుతుందని చెప్పారు. మొదటిసారి గెలిచిన ఎమ్మెల్యేలు, కొత్తగా రాజకీయాల్లోకి వచ్చిన నేతలు మరింత చిత్తశుద్ధితో పని చేయాలని తెలిపారు.

### బడ్జెట్‌పై రాష్ట్రపతి కీలక ప్రసంగం..

కూటమి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను



ప్రజలకు వివరించాలన్నారు. ప్రభుత్వం ఏర్పాటైన 7 నెలల్లో ఇబ్బందులు అధిగమించి సుపరిపాలన వైపు అడుగులు వేస్తున్నామని.. ప్రజలకు ఇబ్బంది లేని పాలన సాగిస్తున్నామని పేర్కొన్నారు. రాత్రికి రాత్రి అన్నీ జరిగిపోతాయని మనం చెప్పడం లేదని... గాడి తప్పిన వ్యవస్థలను సరిదిద్దుతున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వ సాయంతో విశాఖ స్టీల్ ప్లాంట్, రాజధాని అమరావతికి ఆర్థిక సాయం, పోలవరానికి నిధులు, రైల్వే జోన్‌తో పాటు ఇతర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. జాబ్ ఫస్ట్ విధానంతో నూతన ఇండస్ట్రియల్ పాలసీలు తీసుకొచ్చామన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక దాదాపు రూ.7 లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి తీసుకొచ్చామని.. ఈ పెట్టుబడుల ద్వారా 4,10,125 ఉద్యోగాలు యువతకు వస్తాయని అన్నారు. త్వరలోనే 16,347 టీచర్ పోస్టులకు డీఎస్సీ నోటిఫికేషన్ ఇస్తున్నామన్నారు.

ఇవన్నీ ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత ఉందన్నారు. మూడు పార్టీల నేతలు సార్వత్రిక ఎన్నికలకు ముందు సమన్వయంతో పని చేసినట్లుగానే ఇప్పుడూ అదేవిధంగా పని చేయాలని సూచనలు చేశారు. జరిగే ప్రతి ఎన్నికల్లో గెలిచేందుకు ప్రణాళిక రూపొందించుకోవాలని సీఎం చంద్రబాబు అన్నారు. కూటమికి యూటీఎఫ్ మినహా మిగతా ఉపాధ్యాయ సంఘాల మద్ధతు ఉందని ఈ సందర్భంగా అభ్యర్థులు సీఎంకు తెలిపారు.

# కడపలో 2025 మహానాడు

**అమరావతి :** తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహించే మహానాడు కార్యక్రమం.. ఈ ఏడాది కడపలో నిర్వహించాలని ఆ పార్టీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఈ మహానాడు కార్యక్రమం అనంతరం కేంద్ర, రాష్ట్ర స్థాయి కమిటీలు ఏర్పాటు చేయాలని భావిస్తున్నారు. శుక్రవారం అమరావతిలో సీఎం చంద్రబాబు నాయుడు అధ్యక్షతన పొలిట్ బ్యూరో సభ్యుల సమావేశం జరిగింది.

ఈ సమావేశంలో పలు కీలక అంశాలు చర్చకు వచ్చాయి. ఆ క్రమంలో వైసీపీ హయాంలో స్థానిక సంస్థల్లో తగ్గిన బీసీ కోటా రిజర్వేషన్లు పునరుద్దరించేందుకు చట్టపరమైన అంశాలు పరిశీలించాలని ఈ సమావేశంలో పాల్గొన్న సభ్యులకు సీఎం చంద్రబాబు సూచించారు. అలాగే జిల్లాల పునర్విభజనపై సైతం కీలక చర్చ జరిగింది. వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన జిల్లాల పునర్విభజనకు సంబంధించిన పొరపాట్లను సరిదిద్దాలని పలువురు నేతలు సీఎం చంద్రబాబుకు సూచించారు. అందుకు ఆయన సానుకూలంగా స్పందించారు.

వైఎస్ జగన్ ప్రభుత్వ నిర్వాకం వల్లే ఎఫ్ఆర్‌బీఎం లిమిట్ సున్నా అయిందని సీఎం చంద్రబాబు ఈ సందర్భంగా గుర్తు చేశారు. గత ఎనిమిది నెలల్లో రాష్ట్రానికి రూ. ఆరున్నర లక్షల కోట్లు పెట్టుబడులు వచ్చినా.. ఆ విషయాన్ని ప్రజల్లోకి తీసుకు వెళ్లడంలో మంత్రులు, ఎమ్మెల్యేలు విఫలమవుతున్నారని సీఎం చంద్రబాబు అసంతృప్తి వ్యక్తం చేశారు.

2014-19 మధ్య రాష్ట్రంలో జరిగిన తప్పిదాలు పునరావృతం కాకూడదని ఈ సమావేశంలో సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పథకాలు ఈ ఏడాది నుంచే ప్రారంభించాలని ఆయన ఆకాంక్షించారు. అన్నదాత సుఖీభవ కేంద్రం రూ. 6 వేలు ఇచ్చినా మిగిలిన రూ.14 వేలు రాష్ట్ర ప్రభుత్వమే భరించి 3 విడతల్లో రూ. 20 వేలు చెల్లిద్దామని సీఎం చంద్రబాబు తెలిపారు.

రాష్ట్ర ఆదాయం పెంచే మార్గాలు కోసం అన్వేషిస్తున్నట్లు చెప్పారు. బనకచర్ల ప్రాజెక్టు నిధులు పీపీపీ మోడల్‌లో రాష్ట్ర ప్రభుత్వం 50 శాతం, కాంట్రాక్టర్లు 50 శాతం పెట్టుకునేలా ప్రణాళికలు సిద్ధం చేద్దామన్నారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం పెట్టుకునే 50 శాతం నిధుల్లో సగమైనా కేంద్రాన్ని అడుగుదామని ఈ సమావేశంలో సీఎం చంద్రబాబు అభిప్రాయపడ్డారు. ప్రతి రెండేళ్లకు ఒకసారి మహానాడు కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ నిర్వహిస్తోంది. ఆ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు నందమూరి తారక రామారావు జన్మదినమైన మే 28 వ తేదీన ప్రారంభమై రెండు రోజుల పాటు నిర్వహిస్తారు. 2023లో రాజమండ్రి వేదికగా ఈ మహానాడు కార్యక్రమాన్ని నిర్వహించారు. 2025లో మహానాడు కార్యక్రమాన్ని కడపలో నిర్వహించనున్నారు. 2024 మే, జూన్ మాసాల్లో ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీతోపాటు లోక్ సభ ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమిగా కలిసి పోటీ చేశాయి. దీంతో 164 స్థానాలను కూటమి కైవసం చేసుకొంది. దీంతో చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం కొలువు తిరింది. ఈ ప్రభుత్వం ఏర్పాటు అయిన అనంతరం జరుగుతోన్న తొలి మహనాడు కడప వేదికగా జరుగుతోంది.

# ఉద్యోగాలే ఉద్యోగాలు..

-మొదటిపేజీ తరువాయి

ఉంటోందన్నారు. ప్రతీ శుక్రవారం కమిషనర్ ఉపాధ్యాయులకు వారి సమస్యలపై అందుబాటులో ఉంటున్నారని.. తాను కలుస్తున్నట్లు తెలిపారు. టీచర్ల బదిలీ పారదర్శకంగా ఉండేందుకు ట్రాన్స్ఫర్ యాక్ట్ తీసుకొస్తున్నామన్నారు. విద్యా వ్యవస్థ అంటే అనాలోచిత నిర్ణయాలు తీసుకునే వ్యవస్థ కాదని నిరూపిస్తున్నామని.. అందులో భాగస్వాముల్యైన వారందరితో చర్చించాకే నిర్ణయం తీసుకుంటూ ప్రజాస్వామ్య విలువలు చాటుతున్నామని మంత్రి వెల్లడించారు.

### వైసీపీ ఆందోళనలు విడ్డూరం

జగన్ ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు 3 వేలు కోట్లు పెట్టి దిగిపోయారని విమర్శించారు. "మేము మా విడతగా రూ.800 కోట్లు చెల్లింపులు చేశాం. జగన్ పెట్టిన జగన్ ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలపై వైసీపీ నేతలు ఆందోళనలు చేయటం విడ్డూరంగా ఉంది" అని మండిపడ్డారు. జగన్ రైతులకు పెట్టిన ధాన్యం బకాయిలు, పెండింగ్ బిల్లులు, ఉద్యోగుల బకాయిలు అన్నీ తామే తీరుస్తున్నామన్నారు. అలాగే జగన్ పెట్టిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు తీర్చేది కూడా తామే అని స్పష్టం చేశారు. విద్యా వ్యవస్థలో విద్యార్థులు, ఉపాధ్యాయుల వివరాలను వైసీపీ ప్రభుత్వం గందరగోళం చేసిందని వ్యాఖ్యలు చేశారు. విద్యార్థుల సంఖ్య ఖచ్చితత్వాన్ని తెలుసుకునేందుకు ఆపార్ కార్డ్ విధానం తెస్తున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల డ్రాప్



ఔట్స్ నివారణకు ప్రత్యేక వ్యవస్థ తీసుకొస్తున్నామని మంత్రి పేర్కొన్నారు.

### నాయకల ఎదుగుదలకు కొత్త ప్రతిపాదన

నాయకులు, పార్టీ శ్రేణులు ఎదుగుదల కోసం ఒకే పదవిలో మూడు సార్లు కంటే ఎక్కువ ఉండకూడదనే ప్రతిపాదన తెచ్చానన్నారు. దీనిపై విస్తృత చర్చ తర్వాత పార్టీ నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు. గ్రామ స్థాయి నాయకుడు మండల స్థాయికి, మండలి స్థాయి వాళ్లు నియోజకవర్గ స్థాయికి, అక్కడి నుంచి జిల్లా స్థాయికి ఎదిగేందుకు ఈ విధానం ఉపయోగపడుతుందన్నారు. తెలుగుదేశం సంస్థాగత నిర్మాణం ఎంతో గొప్పదని చెప్పుకొచ్చారు. అధినేత మినహా ఈ విధానం తనతో సహా అందరికీ వర్తింప చేస్తేనే కొత్తతరం రాజకీయాల్లోకి వస్తుందన్నారు. 40 ఏళ్లుగా పార్టీ పటిష్ఠంగా పనిచేస్తోందంటే అందుకు కారణం ఎన్టీఆర్ వేసిన బలమైన పునాదే అని అన్నారు.

### లోకేష్ సీరియస్...

పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో పోలీసుల అత్యుత్సాహంపై నారా లోకేష్ అసహనం వ్యక్తం చేశారు. పార్టీ కార్యాలయంలో పోలీసులు ఎందుకు ఎక్కువ ఉన్నారంటూ మంత్రి సీరియస్ అయ్యారు. ఇంతమంది పోలీసులు ఎందుకు వచ్చారనే దానిపై అధికారులను ప్రశ్నించారు. పార్టీ కార్యాలయంలో జరిగే పొలిట్ బ్యూరో సమావేశానికి ఇంతమంది పోలీసులు అవసరమా అని అధికారులను అడిగారు. బందోబస్తు పేరుతో పార్టీ కార్యాలయానికి వచ్చే కార్యకర్తలను ఇబ్బందులకు గురి చేయొద్దని స్పష్టం చేశారు. పార్టీ కేంద్ర కార్యాలయానికి ప్రతిరోజు కార్యకర్తలు వస్తారు కాబట్టి, వారి వారి సమస్యలు చెప్పుకునేందుకు వచ్చే కార్యకర్తలను పోలీసులు ఇబ్బంది పెట్ట వద్దంటూ హితువు పలికారు. "మా పార్టీకి కార్యకర్తలే బలం... కార్యకర్తలు సమస్యలపై వచ్చినప్పుడు పోలీసులు హడావుడితో వారిని ఇబ్బంది పెట్టొద్దు" అని మంత్రి లోకేష్ స్పష్టం చేశారు.

## పంచ గ్రామాలకు శాశ్వత పరిష్కారం

ఎంతో కాలం నుండి అపరిష్కృతంగా ఉన్న సింహాచలం పంచ గ్రామాల సమస్యకు సంబంధించి పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు.పంచగ్రామాల్లో సింహాచలం భూముల్లో ఉన్న 12,149 ఇళ్లను క్రమబద్దీకరించేందుకు ప్రభుత్వం నిర్ణయం అమోదం తెలిపింది. ఇందుకు ప్రత్యామ్నయంగా దాదాపు రూ.5,300 కోట్ల విలువ చేసే 610 ఎకరాల ప్రభుత్వ భూమిని సింహాచల దేవస్థానానికి ఇచ్చేందుకు ప్రభుత్వం సంసిద్దత వ్యక్తం చేసినట్టు రెవిన్యూ మంత్రి తెలిపారు.ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి సింహచల దేవ స్థానం అనువంశిక ధర్మకర్త పూసపాటి అశోక్ గజపతిరాజు కూడా ఆమోదం తెలిపారు. ఈ సమస్యకు సంబందించి గతంలో ప్రభుత్వం జారీ చేసిన జి.ఓ.పై పలువురు కోర్టుకు వెళ్లారు. ప్రస్తుతం కోర్టులో ఉన్న ఆ కేసులను కూడా పరిష్కరించేందుకు ప్రభుత్వం త్వరలోనే చర్యలు చేపడుతుందని మంత్రి వివరించారు.2014-19 మధ్య కాలంలో ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడుఅక్రమ నిర్మాణాలను క్రమబద్దీకరించేందుకు జి.ఓ.నెం. 338, 296 లను జారీ చేశామని ఈ జీవోల కింద విశాఖలో 70 వేల మంది క్రమబద్దీకరణ కోసం దరఖాస్తు చేసుకున్నట్టు మంత్రి వివరించారు. జి.ఓల ప్రకారం రెండేళ్ల కాల వ్యవధిలో ఆ భూములపై లబ్దిదారులకు అన్ని హక్కులు దక్కేలా కన్వేయన్సు డీడ్ కూడా ఇవ్వాలని నిర్ణయించారు.గత ప్రభుత్వం ఆ జి.ఓలను పట్టించుకోకుండా లబ్దిదారులకు న్యాయం చేసే విధంగా స్పందించ లేదని, తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ సమస్యను పరిష్కరించాలని స్థానిక శాసన సభ్యులు ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేయడంతో ఆయన సానుకూలంగా స్పందించారని మంత్రి వివరించారు.జి.ఓ.ను 2017లో జారీ చేసిన నేపథ్యంలో అప్పటి నుండే ఈ భూములను క్రమబద్దీకరించాలని, అప్పటి నుండి రెండేళ్ల కాలవ్యవధి పూర్తి అయిన వాటికి కన్వేయన్సు డీడ్లును కూడా జారీచేయాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. అదే విధంగా రైతులు సాగు చేసుకునే భూములు, కొన్ని కాళీ స్థలాలకు సంబందించి కోర్టులో పలు కేసులు ఉన్నందున, వాటిని కూడా పరిష్కరించరించేందుకు దశల వారీగా ప్రభుత్వం చర్యలు చేపట్టనున్నట్లు మంత్రి తెలిపారు.అర్బన్ ల్యాండ్ సీలింగ్‌లో అదనపు భూములు ఏవైనా ఆక్రమణకు గురైనా, వాటిని పి.ఓ.టి. చట్టం ప్రకారం పదేళ్ల కాల వ్యవధిలో అలియనేట్ చేయాల్సి ఉందని, అయితే అటు వంటి భూములకు కూడా రెండేళ్ల కాలవ్యవధిలోనే కన్వేయన్సు డీడ్లును ఇచ్చేందుకు ఈ సమావేశంలో ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు.గాజువాక ఇనాం భూముల క్రమబద్దీకరణకు సంబందించి తమ ప్రభుత్వం 2018లో జి.ఓ.నెం.301 ను జారీచేయగా ఆ జి.ఓ. ప్రకారం దాదాపు 7 వేల మంది దరఖాస్తు చేసుకున్నారని, ఈ ప్రక్రియ కూడా పూర్తి కాకుండా అపరిష్కృతంగా ఉన్నందున, తిరిగి ఆ జి.ఓ.ను కూడా సవరించి నూతన మార్గదర్శకాలతో నూతన జి.ఓ.ను జారీ చేయనున్నట్లు మంత్రి తెలిపారు.సింహాచలం దేవస్థానం భూమి సుమారు 420 ఎకరాలు ఆక్రమణకు గురై వాటిలో దాదాపు 12,149 ఇళ్లను నిర్మించుకున్నారని పల్లా శ్రీనివాసరావు చెప్పారు. ఆ ఇళ్లను క్రమబద్దీకరించేందుకు గతంలో తమ ప్రభుత్వం జి.ఓ.నెం.229 నూ జారీ చేస్తూ 420 ఎకరాల ప్రభుత్వ భూమిని మరో చోట ఇచ్చేందుకు, క్రమబద్దీకరణ క్రింద వచ్చే ఫీజును కూడా దేవస్థానానికి ఇచ్చేందుకు నిర్ణయించారని చెప్పారు.ఆక్రమణకు గురైన దేవస్థానం భూమి విలువకు తగిన భూమిని ఇవ్వాలని కోరుతూ కొంత మంది కోర్టుకు వెళ్లారని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్ణయం మేరకు 420 ఎకరాలకు బదులుగా 610 ఎకరాలు (సమాన రిజిస్ట్రేషన్ విలువతో) సింహాచలం దేవస్థానానికి బదలాయించాలని నిర్ణయం తీసుకున్నట్టు చెప్పారు. దీని రిజిస్ట్రేషన్ విలువ దాదాపు రూ.5,300 కోట్ల వరకూ ఉందన్నారు.

## యూనిఫామ్ ఇక ఉండదంటేనే భావోద్వేగంగా ఉంది

**అమరావతి :** యూనిఫామ్ ఇక ఉండదంటేనే భావోద్వేగంగా ఉందని ఏపీ డీజీపీ సీహెచ్ ద్వారకా తిరుమల రావు అన్నారు. శుక్రవారం డీజీపీ ద్వారకా తిరుమలరావుకు పదవీ విరమణ వీడ్కోలు పరేడ్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నా జీవితంలో ఇవి ఉద్విగ్నభరిత క్షణాలు. సర్వీసులో చేరినప్పటి నుంచి అనేక సవాళ్లు చూశా. సంప్రదాయ పోలీసింగ్ నుంచి సాంకేతిక పోలీసింగ్ వైపు మారాం. సైబర్ క్రైమ్, గంజాయి, చిన్నారులపై నేరాల విషయంలో చర్యలు చేపట్టాం. విపత్తుల సమయంలో ఏపీ పోలీసులు సాహసోపేతంగా పనిచేశారు. ప్రభుత్వ సహకారం వల్లే పోలీసు వ్యవస్థను బలోపేతం చేశాను అని వివరించారు. అనంతరం నూతన డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా మాట్లాడుతూ తిరుమలరావు పోలీసు శాఖలో చెరగని ముద్రవేశారని కొనియాడారు. ప్రజల భద్రత, సేఫ్టీ కోసం అనేక సంస్కరణలు చేపట్టారని గుర్తు చేశారు. మత్తు పదార్థాల నియంత్రణకు ఈగల్ టీమ్ ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. నూతన డీజీపీగా నా శక్తిమేర పనిచేస్తా. ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తా. సైబర్ నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి పెడతాం. సోషల్ మీడియాలో అసభ్య పోస్టులు పెట్టేవారిపై కఠిన చర్యలు తీసుకుంటాం అని హరీశ్‌కుమార్ గుప్తా పేర్కొన్నారు.

## ఏపీలో గవర్నన్స్ ప్రపంచానికే రోల్ మోడల్

**నంద్యాల :** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , మంత్రి నారా లోకేష్ బాబు ఆధ్వర్యంలో ఏపీలో సుపరిపరిపాలన విధానం ప్రపంచానికే రోల్ మోడల్ గా మారుతోందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ అన్నారు. రాష్ట్రంలో వాట్సప్ గవర్నెన్స్



ప్రారంభించిన నేపథ్యంలో సీఎం చంద్రబాబు నాయుడు కి , మంత్రి నారా లోకేష్ కి మంత్రి ఫరూక్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ గతంలో ప్రజల వద్దకే పాలన తెచ్చామని గొప్పలు చెప్పుకున్న వైసిపి నాయకులు చిన్న సమస్యను కూడా పరిష్కరించలేకపోయారన్నారు. ప్రజల సమస్యల కోసం కార్యాలయాల చుట్టూ ప్రదక్షణలు తప్ప ప్రజలకు జరిగిన ప్రయోజనం లేదన్నారు. ప్రజల ఎదుర్కొంటున్న కష్టాలపై ఎన్నో అంశాలు టీడీపీ యువ నాయకుడు నారా లోకేష్ గారికి యువగళం పాదయాత్ర ద్వారా తెలిశాయన్నారు. అందుకే అప్పట్లోనే తట్టిన వినూత్న ఆలోచనే ఇలాంటి గవర్నెన్స్ తీసుకురావాలని మంత్రి నారా లోకేష్ బాబు కోరిక మేరకు కూటమి ప్రభుత్వం ఈ పథకాన్ని అమలకు శ్రీకారం చుట్టిందన్నారు. దేశంలోనే తొలిసారిగా ఇలాంటి వాట్సప్ గవర్నెన్స్ తీసుకొచ్చిన ఏపి కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు , డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ నాయకత్వంలో మంత్రి నారా లోకేష్ ఆలోచనతో ఈ విధానం ద్వారా ప్రజల సమస్యలు త్వరగా పరిష్కారమవుతాయన్నారు. తొలివిడతలో దేవాదాయ, విద్యుత్, ఆర్టీసీ , రెవెన్యూ, అన్నక్యాంటీన్, సీఎంఆర్ఎఫ్, మున్సిపాల్ శాఖల్లో 161 సేవలు అందించనున్నట్టు చెప్పారు. దీని ద్వారా వేగంగా పౌరసేవలు, పారదర్శకత, జవాబుదారీతనంలో భాగంగా వాట్సాప్ గవర్నెన్స్ ఉపయోగపడుతుందన్నారు. రెండో విడతలో వాట్సాప్?లో 360 సేవలను అందుబాటులో ఉంచుతారన్నారు. ప్రజలు గతంలోగా ఏదైనా సర్టిఫికెట్ కావాలంటే కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదని వాట్సప్ గవర్నెన్స్ ద్వారా పొందవచ్చన్నారు. ప్రతి సర్టిఫికెట్ పైన క్యూఆర్ కోడ్ ఉంటుందని.. వాట్సాప్ గవర్నెన్స్ తో ఎక్కడా నకిలీకి ఆస్కారం ఉండదన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ సేవల్ని 9552300009 వాట్సాప్ నెంబర్ ద్వారా ప్రజలు అన్ని సేవలు సద్వినియోగం చేసుకోవాలని మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ పిలుపునిచ్చారు.

## కేంద్రానికి మద్దతు ఉపసంహరించుకోవాలి..

-మొదటిపేజీ తరువాయి

హోదాపై నిలదీయాలని చంద్రబాబుకు రాసిన సుదీర్ఘ లేఖలో పేర్కొన్నారు. మీ మద్దతుతో అధికారం అనుభవిస్తున్న నరేంద్ర మోదీ రాష్ట్ర విభజన హామీలను వెంటనే నెరవేర్చాలని కోరారు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో కూటమి పార్టీ ఎంపీలు తమ గళాన్ని విప్పాలని సూచించారు. 10 ఏళ్లు హోదా ఇస్తామని ప్రధాని హామీని ప్రశ్నించాలన్నారు. కూటమి తమ చిత్తశుద్ధిని నిరూపించుకోలేకపోతే రాష్ట్ర ప్రజల ముందు మరోసారి మిమ్మల్ని ద్రోహిగా నిలబెడతామని హెచ్చరించారు.

2014లో బీజేపీ ప్రత్యేక హోదా ఇస్తుందని ఎన్డీయేలో భాగస్వామ్యమై కేంద్ర క్యాబినెట్‌లో పదవులు అనుభవించారని, ప్రస్తుత కేంద్ర మంత్రి వర్గంలోనూ ప్రాతినిధ్యం అనుభవిస్తున్న దృష్ట్యా హోదాపై స్పందించాలని డిమాండ్ చేశారు.

రాష్ట్రం అప్పుల్ల ఉందని, కొత్తగా అప్పులు పుట్టడం లేదని, రాష్ట్ర అభివృద్ధి జరగాలంటే సంపద సృష్టి జరగాలని చెప్పే మీరు హోదాతోనే సంపద సృష్టి జరుగుతుందని తెలుసుకోకపోవడం మీ అవివేకానికి నిదర్శనమని విమర్శించారు.

## ఉపందుకున్న రియల్ భూమ్

**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా భూముల రిజిస్ట్రేషన్ చార్జీల్లో సవరణలు శనివారం నుంచి అమల్లోకి రానున్నాయి. ఈ నేపథ్యంలో రిజిస్ట్రేషన్ కార్యాలయాల వద్ద భారీ క్యూలు దర్శనమిస్తున్నాయి. మార్కెట్ విలువలకు అనుగుణంగా రిజిస్ట్రేషన్ విలువలను సవరిస్తామని కూటమి ప్రభుత్వం ప్రకటించింది. రిజిస్ట్రేషన్ల చార్జీలు పెరుగుతాయనే కారణంతో సబ్ రిజిస్ట్రార్ ఆఫీసుల వద్ద ప్రజలు నిన్న, ఇవాళ భారీగా క్యూ కట్టారు. గురువారం ఒక్కరోజే రిజిస్ట్రేషన్ల ద్వారా రూ.107.78 కోట్ల ఆదాయం ప్రభుత్వానికి సమకూరింది. అత్యధికంగా ఎన్టీఆర్ జిల్లాలో రూ.13.82 కోట్లు వచ్చింది. విశాఖపట్నంలో రూ.13.61, గుంటూరులో రూ.13.08 కోట్ల రిజిస్ట్రేషన్ల ఆదాయం వచ్చింది. నిన్న(గురువారం) ఒక్కరోజే ఏపీ వ్యాప్తంగా 14 వేల 250 రిజిస్ట్రేషన్లు అయ్యాయి. ఒక్క గుంటూరు జిల్లాలోనే 1184 రిజిస్ట్రేషన్లు అయ్యాయి. రెండో స్థానంలో ఎన్టీఆర్, మూడో స్థానంలో పల్నాడు జిల్లాలు ఉన్నాయి. ఇవాళ కూడా భారీ రిజిస్ట్రేషన్ల ద్వారా ఆదాయం వస్తుందని స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ అధికారులు అంచనా వేస్తున్నాయి. ఏపీలో ఫిబ్రవరి 1 నుంచి నూతన రిజిస్ట్రేషన్ ధరలు అమల్లోకి వస్తున్న సంగతి తెలిసిందే. కొద్దిమేర రిజిస్ట్రేషన్ విలువలు పెరగనున్నాయి. ఈ నేపథ్యంలో, పాత ధరలతో రిజిస్ట్రేషన్లు చేయించుకునేందుకు ప్రజలు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు భారీగా తరలివస్తున్నారు. రిజిస్ట్రేషన్ చార్జీలు పెరుగుతాయని ప్రభుత్వం సంకేతాలు ఇచ్చినప్పటి నుంచి ఇదే ఒరవడి కనిపిస్తోంది.

### ఉపందుకున్న రియల్ భూమ్

కాగా..ఏపీలో రిజిస్ట్రేషన్ చార్జీలు రేపటి నుంచి పెరుగనున్నాయి. ఈ మేరకు కూటమి ప్రభుత్వం ప్రకటించింది. పట్టణ, పల్లె ప్రాంతాల్లో పెరిగిన ధరలు అమల్లోకి వస్తాయని సర్కార్ స్పష్టం చేసింది. భూమి ధరలకు అనుగుణంగా రిజిస్ట్రేషన్లను సవరించాలనే నిర్ణయంలో భాగంగా చాలా చోట్ల 10 నుంచి 20 శాతం మేర, మరికొన్ని ప్రాంతాల్లో 10 నుంచి 25 శాతం మేర పెంచేలా ప్రభుత్వం సవరించింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రియల్ భూమ్ కాస్త ఉపందుకుంది. ఇప్పుడు రిజిస్ట్రేషన్ విలువ పెంచుతూ సర్కారు నిర్ణయం తీసుకోందిం. దీంతో రిజిస్ట్రేషన్లు పెరుగుతాయా లేక తగ్గుతాయా అనేది మరికొద్దిరోజుల్లోనే తేలనుంది.

### భారీ ఎత్తున లావాదేవీలు

రిజిస్ట్రేషన్ చార్జీలు పెరుగబోతున్నాయని నెల రోజులుగా ప్రచారం జరిగింది. అందుకు అనుగుణంగానే రిజిస్ట్రేషన్ చార్జీలు పెంచింది. కొనుగోలుదారుల లావాదేవీలు భారీ ఎత్తున సాగాయి. రిజిస్ట్రేషన్ ధరలు పెరగక ముందే గత నెల రోజుల్లో ప్రజలు భారీగా రిజిస్ట్రేషన్లు చేయించుకున్నారు. వాస్తవానికి నెల రోజుల క్రితమే రిజిస్ట్రేషన్ చార్జీలు పెంచాలని ప్రభుత్వం ప్రతిపాదించింది. అయితే ఈ విషయంపై కసరత్తు చేయాలని రిజిస్ట్రేషన్స్ అండ్ స్టాంప్స్ అధికారులను కూటమి ప్రభుత్వం ఆదేశించింది. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో మూడు సార్లు రిజిస్ట్రేషన్ చార్జీలు పెరిగాయని ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు.

## సంపాదకీయం

# 'రక్తహీనత ముక్త్‌భారత్' ప్రభుత్వ లక్ష్యం

కేంద్ర ప్రభుత్వం 2018లో రక్తహీనత ముక్త్‌భారత్ అన్న సంకల్పంతో మొత్తం ఆరు లక్షాలతో నివారణ మార్గాలను సూచించింది. ఆ మేరకు ఆహార విధానం, వైద్యచికిత్స, ఐరన్ లోపాన్ని నివారించడం, తీవ్రమైన రక్తహీనత ఉన్న గర్భిణులను గుర్తించి వారికి తగిన చికిత్స అందించడం, దీని కోసం మెడికల్ ఆఫీసర్లకు, ఫ్రంట్‌లైన్ వర్కర్లకు శిక్షణ ఇవ్వడం మొదలైన విధానాలు ఆరు లక్షాల్లో ఉన్నాయి. జాతీయ కుటుంబ ఆరోగ్యసర్వే 5(201921) ప్రకారం ఆరు గ్రూపుల వారిలో రక్తహీనత ఎక్కువగా ఉంటుందని తేలింది. పురుషుల్లో 25.0%, (1519 సంవత్సరాలు), మహిళల్లో 57.0% (1549 సంవత్సరాలు), కౌమార దశలో ఉన్న అబ్బాయిల్లో 31.1% (159 సంవత్సరాలు), కౌమార దశలో ఉన్న బాలికల్లో 59.1%, గర్భిణీలలో 52.2% (15 49 సంవత్సరాలు) పిల్లల్లో 67.1 శాతం (659 నెలలు) వరకు ఉంటుందని తేలింది. కొన్ని రాష్ట్రాలు / కేంద్రపాలిత ప్రాంతాలు రక్తహీనత తీవ్రంగా చూపించాయి. దక్షిణాది రాష్ట్రాల్లో తెలంగాణలోని మహిళల్లో రక్తహీనత ఎక్కువగా ఉంటోంది. 15 నుంచి 45 సంవత్సరాల వయసుగల మహిళలు తెలంగాణ రాష్ట్రంలో 57.6 శాతం వరకు ఉండగా, వీరిలో అత్యధిక శాతం రక్తహీనతతో బాధపడుతున్నారని నివేదికలు చెబుతున్నాయి. 59.1% మంది బాలికలు రక్తహీనతతో బాధపడుతున్నారని తేలింది. మహిళల్లో రక్తహీనత అన్నది 15 సంవత్సరాల కంటే తక్కువ వయసున్న కౌమార బాలికలకు లీటరు రక్తానికి 120 గ్రాముల కంటే తక్కువ హిమోగ్లోబిన్ సాంద్రత, గర్భిణీలో 110 గ్రాముల కంటే తక్కువ హిమోగ్లోబిన్ కంటెంట్ ఉంటే రక్తహీనతగా ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్వచిస్తోంది. సాధారణంగా ఐరన్ లోపమే అనీమియాకు దారి తీస్తుందన్న అభిప్రాయం చాలామందిలో ఉంది. కానీ విటమిన్ బి12 లోపం నుంచి వాయు కాలుష్యం వరకు తదితర అంశాలు అనీమియాకు దారి తీస్తున్నాయన్న ఉదంతాలు బయటపడ్డాయి. ఐరన్ లోపమే అనీమియాకు ప్రధాన కారణమన్న సంప్రదాయ విజ్ఞానానికి భారతదేశంలో కాలం చెల్లిపోవచ్చు. ఈ అధ్యయనంలో అనేక సంస్థలకు చెందిన పరిశోధకులు పాల్గొన్నారు. ఈ వారం మొదట్లో ఈ అధ్యయనం వెలువడింది. అనీమియా పరీక్షకోసం ప్రజారోగ్య కార్యక్రమాల కింద ఎక్కువగా సేకరించిన రక్తనమూనాలు నాటకీయంగా అంచనాలను మార్చివేయవచ్చు. యూరోపియన్ జర్నల్ ఆఫ్ క్లినికల్ న్యూట్రిషన్‌లో ఈ అధ్యయనం వెలువడింది. ఎర్రరక్తకణాలు లేదా హిమోగ్లోబిన్ తగినంతగా లేకపోతే అనీమియా వస్తుందని వైద్యులు సాధారణంగా చెబుతుంటారు. ఐరన్ విటమిన్ లోపించడం వల్లనే అనీమియాకు దారితీస్తుందన్న సామాన్య పరిజ్ఞానమే ప్రజారోగ్య విధానాల వెనుక నడిపించేశక్తిగా ఉంటుంది. తద్వారా ఐరన్ సప్లిమెంటేషన్ లేదా ఆహార పదార్థాలలో ఐరన్ ధాతువును కలపడం (బయో ఫోర్టిఫికేషన్) వంటివి జరుగుతున్నాయి. అయితే 2019 నుంచి 2021 వరకు ఐదోసారి నిర్వహించిన నేషనల్ ఫ్యామిలీ హెల్త్ సర్వే (ఎన్‌ఎఫ్‌హెచ్‌ఎస్) ప్రకారం దశాబ్దాలుగా ప్రభుత్వపాలసీ జోక్యం ఉన్నప్పటికీ అనీమియా మరింత అధ్వానంగా మారుతోందని తేలింది. డిపార్ట్‌మెంట్ ఆఫ్ బయోటెక్నాలజీ ఆర్థిక సాయంతో నిర్వహించిన తాజా అధ్యయనంలో 8 రాష్ట్రాలకు చెందిన 4500 మంది నుంచి వీనస్ బ్లడ్ హిమోగ్లోబిన్ నమూనాలను సేకరించి అధ్యయనం చేశారు. మొత్తం మీద 34.9% అనీమిక్ అని తేలింది. ఇందులో 9% మాత్రమే ఐరన్ లోపించిన అనీమియాగా బయటపడింది. 22 శాతం అనీమియాకు తెలియని కారణాలు ఉన్నాయని తేలింది. అన్ని గ్రూపుల్లో తెలియని కారణాల వల్ల ఏర్పడిన అనీమియా భారీ నిష్పత్తిని అధ్యయనం చేశారు. రక్తాన్ని ఉత్పత్తి చేయగల బి12 లేదా ఫోలేట్ లేదా హిమోగ్లోబినోపథీస్, కనుగొనలేని రక్తహీనత, అపరిశుభ్రత వాతావరణం (20) లేదా వాయుకాలుష్యం వంటి ఇతర కారణాలు అనీమియాకు దారి తీస్తున్నాయని పరిశోధకులు కనుగొన్నారు. ఎన్‌ఎఫ్‌హెచ్‌ఎస్ 5 లో 60.8% అనీమియా వ్యాప్తితో పోలిస్తే 15 నుంచి 49 ఏళ్ల వయసు మహిళల్లో 41% వరకు అనీమియా వ్యాప్తిలో ఉంటోంది. ఎన్‌ఎఫ్‌హెచ్‌ఎస్ 5 సర్వేలో 62.6% అనీమియా వ్యాప్తితో పోలిస్తే 15 నుంచి 19 ఏళ్ల కౌమార బాలికల్లో 44.3 శాతం అనీమియా వ్యాపించి ఉంటోందని తేలింది. ఎన్‌ఎఫ్‌హెచ్‌ఎస్ సర్వేతో పోల్చినప్పుడు అనీమియా శాతం తక్కువగా కనిపించడానికి కారణం రక్తనమూనాల సేకరణ విధానమే అని పరిశోధకులు వివరించారు. సిరలనుంచి రక్తాన్ని సేకరించడంతో పోలిస్తే ఎన్‌ఎఫ్‌హెచ్‌ఎస్‌లో కేశ నాళికల నుంచి రక్తనమూనాలను సేకరిస్తారు. లేదా సూదితోగుచ్చి రక్తాన్ని సేకరిస్తారు. శరీరంలో రక్తం లేకపోవడం వల్ల రక్తహీనత వస్తుంది. ఈ రక్తహీనత సమస్య ముఖ్యంగా మహిళలు, పిల్లలు, వృద్ధుల్లో కనిపిస్తుంది. దీని వల్ల శరీరంలోని అవయవాలకు, కణజాలాలకు తగినంత ఆక్సిజన్ చేరకపోవడంతో శరీరంలో అలసట, బలహీనత, ఇతర ఆరోగ్య సమస్యలు కనిపిస్తుంటాయని వైద్యులు చెబుతున్నారు. రక్తహీనత ప్రధాన లక్షణాలు తెలికపాటి వాపు, బలహీనత, కండరాలు, కాళ్లనొప్పి వంటివి కనిపిస్తాయి. నడవడంలో ఇబ్బంది పడుతుంటారు. అధిక నిద్ర, బిపి తగ్గడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. రక్తహీనత చాలా మందిని పీడిస్తుంటుంది. కొందరిలో ఎర్రరక్తకణాలు ఆకృతి కోల్పోయి త్వరగా చనిపోతుంటాయి. దీంతో ఆరోగ్యవంత కణాల సంఖ్య బాగా తగ్గిపోయి, రక్తసరఫరా సమస్యలు తలెత్తుతాయి. 'సికిల్ సెల్ అనీమియా' గా పిలిచే ఈ రుగ్మతకు సంబంధించి పలు నిగూఢ అంశాలను పరిశోధకులు కనుగొన్నారు. అందుకు తాము హెమోగ్లోబిన్ మాలిక్యులర్ డైనమిక్స్ అనుకరణలను వినియోగించినట్టు తెలిపారు. 'ఎర్రరక్తకణాల జన్యుసంకేతాల్లో మార్పుల (ఉత్పరివర్తనాలు) కారణంగా సికిల్ సెల్ అనీమియా తలెత్తుతుంది. రక్తంలో ఆక్సిజన్ గాఢత తగ్గినప్పుడు, ఎర్రరక్తకణాలు ఒత్తిడికి గురైనప్పుడు, ఆక్సిజన్ సరఫరాకు దోహదపడే ప్రొటీన్ దెబ్బతింటుంది. ఫలితంగా ఈ రక్తకణాలు ఆకృతి కోల్పోతాయి.

# సాహితీ వట వృక్షం జువ్వాడి



ఆయన ఒక సాహితీ వట వృక్షం. స్వయంగా కవి మాత్రమే కాకుండా, ఎందరో సాహితీ వేత్తలకు ఆశ్రయ దాత. దివంగత ప్రధాని పీ.వి. నరసింహా రావు, కాళోజీ నారాయణరావు, కోవెల సుప్రసన్న, సంపత్ కుమార ఆచార్య, సామల సదాశివ లాంటి సాహితీ దురంధరులతో సాన్నిహిత్యం కలిగి ఉన్నవారు. ప్రధానంగా కవి సామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణతో ఆయనకు గల అనుబంధం, విశ్వనాథను కరీంనగర్ రప్పించి, అక్కడి డిగ్రీ కళాశాల ప్రాచార్యునిగా విధులు నిర్వహించేలా చేసింది. తద్వారా ఉత్తర తెలంగాణకు చెందిన సాహితీవేత్తల సంగమానికి వేదికను ఏర్పరచి, సాహిత్య సుసంపన్నానికి కార్య క్షేత్రాన్ని సిద్ధం చేసింది. ఇలా కరీంనగర్ లో సాహితీ సౌరభాలు గుబాలించ డానికి అహరహం శ్రమించిన సాహితీ ప్రియుడు జువ్వాడి గౌతమరావు. గౌతమ రావు సాహితీ వేత్త నే కాకుండా, స్వాతంత్ర్య పోరాటంలో యోధుడు. సోషలిస్టు భావాలను జీర్ణించుకున్న వ్యక్తి. ఔరంగాబాద్ జైలు గోడలను ఛేదించుకొని వచ్చిన ధైర్యశాలి. పార్టీ పక్షాన 1977లో పోటీ చేసి ఓటమి చెందాడు. జువ్వాడి గౌతమరావు (ఫిబ్రవరి 1, 1929 – 2012) కరీంనగర్ మండలం ఇరుకుళ్ళ గ్రామంలో 1929, ఫిబ్రవరి 1 న జువ్వాడి గౌతమరావు జన్మించాడు. కరీంనగర్‌లో విద్యాభ్యాసం సాగించాడు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో బీఏ ఎల్ఎల్‌బీ పట్టా పుచ్చుకున్నాడు. పీవీ నరసింహారావు, కోవెల సుప్రసన్నాచార్య, కోవెల సంపత్కుమారాచార్య వంటి సాహితీ మిత్రులతో ఆయనకు చాలా సాన్నిహిత్యం ఉన్నది. కరీంనగర్ సాహిత్య చైతన్య కేంద్రంగా భాసిల్లడంలో గౌతంరావు పాత్ర అసామాన్యం, అద్వితీయం. కరీంనగర్‌లో తెనుగు ఉనికిని కాపాడుతూ, అనేక కవితా గోష్ఠులలో పాల్గొంటూ నిరంతర సాహిత్య సేవ చేసిన భాషాభిమాని జువ్వాడి. ఆధునిక కాలంలో అడుగంటి పోతున్న సంప్రదాయ కవితా పరిరక్షణ కోసం పాటు పడ్డాడు. వరంగల్‌లో కాళోజీ, ఆదిలాబాదులో సామల సదాశివ మాదిరిగా కరీంనగర్‌లో జువ్వాడి గౌతంరావు సాహితీ వటవృక్షంగా వేలాది మంది సాహితీ కారులకు ఆశ్రయమిచ్చాడు. ప్రగతి గామిగా ఉంటూనే విశ్వనాథ రామాయణ కల్పవృక్షానికి, విశ్వనాథకు భక్తుడిగా మారాడు. ప్రేమతో విశ్వనాథుని తన హృదయంలో దాచుకొన్నాడు. కవి సామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణకు జువ్వాడి అత్యంత ఆత్మీయుడు. విశ్వనాథ రచించిన రామాయణ కల్పవృక్షాన్ని శ్రావ్యమైన కంఠంతో తమదైన శైలిలో అంతరార్థాలను విశదీకరిస్తూ రసికులకు వినిపించ గలిగి, అయన మూర్తి తత్వాన్ని ఆవిష్కరించాడు. తానే రచించాడా అన్నంతగా ప్రజల్లోకి రామాయణ కల్పవృక్షాన్ని తీసుకెళ్లాడు. జువ్వాడి ప్రోద్భలంతోనే విశ్వనాథ సత్య నారాయణ కరీంనగర్ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్‌గా పని చేశారు. విశ్వనాథ 'భక్తియోగ' అనే పద్యకావ్య సంపుటిని జువ్వాడి కోసం రాసి అంకితం ఇచ్చారు. 'కల్పవృక్షంలో కైకేయి', 'వేయి పడగలలో విశ్వనాథ జీవితం' వంటి జువ్వాడి సాహిత్య వ్యాసాలు సాహిత్యలోకంలో సంచలనాలు సృష్టించాయి. నవ్య సాహిత్యోద్యమ కాలంలో కవిసామ్రాట్ విశ్వనాథ సత్య నారాయణ కొంతకాలం పాటు "జయంతి" అనే సాహిత్య పత్రిక నడిపాడు. తర్వాత దానికి జువ్వాడి సారథ్యం వహించాడు. వివిధ పత్రికల్లో జువ్వాడి రాసిన వ్యాసాలన్నింటినీ సంకలనం చేసి తెలుగు అకాడమీ మాజీ డైరెక్టర్ వెలిచాల కొండలరావు 'సాహిత్య ధార' పేరుతో ఒక పుస్తకాన్ని ముద్రించాడు. జువ్వాడి సాహిత్య కృషికి గాని, సంపాదకత్వం వహించినప్పటి జయంతి పత్రికకు గాని రావాల్సిన కీర్తి ప్రతిష్ఠలు రాలేదు. అయినా జయంతి సంపాదకుడిగా ఆయన సంపాదకత్వం పత్రికా రంగానికే వన్నె తెచ్చింది. నాడు ఇంటర్ చివరి సంవత్సరం చదువుతున్న సి.నారాయణరెడ్డి తొలి కవిత అచ్చయింది ఆ పత్రికలోనే. జీవితమంతా సాహితీ అధ్యయనం తోను, విశ్వనాథ కల్పవృక్ష గానంతోను గడిపాడు. ఇటీవలే విశ్వనాథ ప్రత్యేక సంచికను సాహిత్యపీఠం ఆయనకు అంకితం చేసింది.

# మహిళలకు స్ఫూర్తి కల్పనా చావ్లా




కల్పనాచావ్లా... భారతదేశ గర్వించ దగ్గ వ్యోమగామి. ప్రపంచ వ్యాప్తంగా ఎందరికో స్ఫూర్తిగా నిలిచిన మహిళ. అంతరిక్షయానం చేసిన తొలి భారతీయ, అంతేకాక ఇండో – అమెరికన్ మహిళ వ్యోమగామి కల్పనా చావ్లా. పట్టుదల, కృషి, అంకితభావం ఉంటే సాధించ లేనిది ఏదీ ఉండదని ఆమె నిరూపించారు. ఎందరో యువతులకు స్ఫూర్తి ప్రదాతగా నిలిచారు. కల్పనా చావ్లా, భారత దేశంలో హర్యానా లోని కర్నాల్ అనే ఊరులో సంప్రదాయ శాఖాహార ఒక పంజాబీ కుటుంబం లో మార్చి17, 1962 లో పుట్టారు. తండ్రి బనారసీ లాల్ చావ్లా. సోదరుడు సంజయ్ చావ్లా కమర్షియల్ పైలట్ కావాలని కలలు కనేవాడు. తన గదిలో విమా నాల బొమ్మలుంచేవాడు. అవి కల్ప నలో స్ఫూర్తిని రగిలించాయి. కల్ప నా చావ్లా ముందుగా, కర్నాల్ లో ఉన్న టాగోర్ పబ్లిక్ స్కూల్లో చదువుకున్నారు. పంజాబ్ ఇంజినీరింగ్ కాలేజీలో ఏరోనాటికల్ ఇంజినీరింగ్ డిగ్రీ పూర్తి చేసిన కల్పనా చావ్లా ఎంఎస్ కోసం 1982లో అమెరికాకు వలస వెళ్లారు. 1982 లో ఈమె అమెరికా వెళ్లి అక్కడ "ఏరోస్పేస్ ఇంజనీరిం గ్" లో మాస్టర్ అఫ్ సైన్సు డిగ్రీని, అర్లింగ్టన్ లో ఉన్న టెక్సాస్ విశ్వ విద్యాలయం నుంచి 1984 లో పొందారు. 1986 లో, చావ్లా రెండవ మాస్టర్ అఫ్ సైన్సు డిగ్రీని మరియు ఏరోస్పేస్ ఇంజనీరింగ్ లో పిహెచ్డి ని బౌల్డర్ లో ఉన్న కోలోరాడో విశ్వ విద్యాలయం నుంచి పొందారు. ఆమె 1983 లో విమానయాన శిక్షకుడు మరియు విమాన చోదక శాస్త్ర రచయిత ఐన జీన్–పియర్ హారిసన్ ను వివాహం చేసు కున్నారు. భారత దేశంలో మొట్టమొదటి విమానాన్ని నడిపిన జె.ఆర్.డి. టాటా యే తనకు స్ఫూర్తి, అందుకనే ఏరోనాటిక్స్ ఇంజనీరింగ్ ను కెరీర్ గా తీసుకున్నానని చెపుతుండేవారు. లింగ వివక్షతను అధిగమించి తల్లి సహకారంతో ఆమె తన కలలను సాకారం చేసుకున్నారు. కల్పన అంటే ఆలోచన లేదా ఊహా. చిన్న నాటి నుంచే ఆకాశంలో విహరిం చాలనే కోరికతో కల్పన తన పేరును సార్థకం చేసుకున్నారు. టెక్సాస్ యూనివర్సిటీలో మాస్టర్స్ డిగ్రీ పూర్తయిన తర్వాత, 1988లో కొలరాడో యూనివర్సిటీ నుంచి ఏరోస్పేస్ ఇంజినీరింగ్‌లో పీహెచ్ పట్టాను స్వీకరించారు. 1988లో అమెరికా అంతరిక్ష పరిశోధన సంస్థ నాసాకు చెందిన ఏమ్స్ రిసెర్చ్ సెంటర్లో ఉద్యోగంలో చేరారు. ఏడాది నాసా పరిశోధన కేంద్రంలో చేరిన కల్పన పవర్ లిఫ్ట్ కాంప్యూటే షనల్ ఫ్లూయిడ్ డైనమిక్స్ విభాగంలో వైస్–ప్రెసిడెంట్‌గానూ బాధ్యతలు నిర్వర్తించారు. ఆ తర్వాత నాసాకు వైస్–ప్రెసిడెంట్‌గా సేవలు అందించారు. 1991లో ఆమెకు అమెరికా పౌరసత్వం లభించింది. తొలిసారిగా 1997లో కొలంబియా నౌక ద్వారా అంతరిక్ష యానం చేసిన కల్పనా చావ్లా చరిత్ర సృష్టించారు. అంతరిక్షంలో 376 గంటలు గడిపి భూమిచుట్టూ 252 సార్లు పరిభ్రమించి 6.5 మైళ్లు తిరిగారు. అంతరిక్షయానం చేసిన తొలి భారతీయ మహిళగానే కాదు, తొలి ఆసియా మహిళగానూ కల్పన రికార్డులకెక్కారు. తన మొదటి స్పేస్ మిషన్‌లో భాగంగా కొలంబి యా %యాూ%–87 అంతరిక్ష నౌకలో ప్రయాణించే టప్పుడు ఆమెఅప్పటి భారత ప్రధాని ఐకే గుజ్రాల్‌తో మాట్లాడారు. ఆ సమయంలో అంతరిక్షం నుంచి తీసిన హిమాల యాల ఫోటోలను గుజ్రాల్‌కు చూపించారు. 2003 జనవరిలో రెండోసారి అంతరిక్షంలోకి వెళ్లి 16 రోజులు గడిపి 80 ప్రయోగాలను విజయ వంతంగా నిర్వహించారు. భారత మూలాలు ఉన్న కల్పన 40 ఏళ్ల వయసులో, 2003లో చని పోయారు. 2003 ఫిబ్రవరి 1 న అంతరిక్షం నుంచి తిరిగివస్తూ ఆమె ప్రయాణిస్తున్న అంతరిక్ష నౌక భూమి వాతావరణం లోకి ప్రవేశిస్తు న్నప్పుడు ప్రమాదం జరిగింది. ఆ ప్రమాదంలో కల్పనతో పాటు ఆమె తో కలిసి ప్రయాణిస్తున్న మరో ఆరుగురు సిబ్బంది కూడా మరణించారు. కొలంబియా అంతరిక్ష నౌక షెడ్యూల్ ల్యాండింగ్‌కు 16 నిమిషాల ముందు అమెరికాలోని టెక్సాస్ ప్రాంతంలో కూలిపోయింది. ఆమె గౌరవార్థం తమిళనాడు ప్రభుత్వం కల్పనా చావ్లా పురస్కా రాన్ని 2003 నుంచి ఏటా ప్రకటిస్తోం ది. దీన్ని వివిధ రంగాల్లో 15 మంది శక్తివంతమైన మహిళకు అంద జేస్తుంది. కల్పన గౌరవార్థం దేశం లోని ఎన్నో విద్యాసంస్థలకు, అవార్డులకు ఆమె పేరు పెట్టారు. యువ మహిళా శాస్త్రవేత్తలను ప్రోత్సహించేందుకు కర్ణాటక ప్రభు త్వం 2004లో కల్పనా చావ్లా అవార్డును ఏర్పాటు చేసింది. భారతీయ అంతరిక్ష పరిశోధన కేంద్రం 2003లో ప్రయోగించిన మెట్ శాట్‌కు కల్పనా చావ్లా పేరు పెట్టారు. తండ్రి బనారసీలాల్ చావ్లా సాధారణ వ్యాపారి. కల్పనపై ఆయన ప్రభావం ఎక్కువ. పేదరికం నుంచే ఆయన పైకెదిగీ, పట్టుదల, అందుకు తగిన కృషి ఉంటే సాధించలేనిది ఏదీ లేదని నిరూపించిన వ్యక్తి ఆయన. చిన్నగా టైర్ల వ్యాపారాన్ని ప్రారంభించిన ఆయన తొలుత ఎన్నో కష్టనష్టాలకు గురయ్యారు. అయినా దాన్ని వదలకుండా అనుకున్నది సాధించేందుకు ముందుకు సాగిపోయారు. అప్పటి వరకూ టైర్ల తయారీకి విదేశీ యంత్రాన్ని ఉపయోగించేవారు. ఆక్రమంలో ఆయన దేశీయంగానే ఆ యంత్రాన్ని రూపొందించారు. బనారసీలాల్ శ్రమ ఫలించింది. రాష్ట్రపతి నుంచీ అభినందనలు అందుకున్నారు. తర్వాత డబ్బుకోసం బనారసీ కుటుంబం ఇబ్బంది పడింది లేదు. ఆడపిల్లే అయినా జీవితంలో ఏదో సాధించాలన్న తపన కల్పనలో పాదుకోవడానికి తండ్రేకారణం. "పరిస్థితులు ఎలాగున్నా... కన్న కలల్ని నిజం చేసుకోవడమే అంతిమ లక్ష్యం అన్న మాటలు నా తండ్రి జీవితంలో నిజమయ్యాయి. ఫలితంగా అవే నాలోనూ జీర్ణించుకు పోయాయి. అందుకు నాన్నే కారణం." అంటూ తొలి అంతరిక్షయానం తర్వాత ఇచ్చిన ఇంటర్వ్యూలో తన ఆలోచనలు ఏ విధంగా ప్రభావితమయిందీ కల్పన వివరించారు. ఏదో ఒకటి చేయండి, కానీ దాన్ని మీరు మనఃస్ఫూర్తిగా చేయాలను కోవాలి. ఎందుకంటె ఏదైనా పనిని కేవలం ఒక లక్ష్యం కోసం చేయడం కాక,... దానిలో లీనమై అనుభవిం చాలి" అని యువతులకు సందేశం ఇచ్చేవారు.

## పరమ పవిత్రం మాఘమాస అరుణోదయ స్నానం

హైందవ సాంప్రదాయంను అనుసరించి ప్రతి మాసానికి ఒక విశిష్టత ఉంది. మాఘ ఫాల్గుణాలు శిశిర రుతువులో ఉంటాయి. సంవ త్సరంలో పదవ మాసమూ, హేమంత రుతువులోని రెండో మాసమూ అయిన పుష్యం తెలుగు వారికి శూన్యమాసం. సంవత్స రంలోని నాలుగవ మాసమూ, గ్రీష్మ రుతువులోని రెండవ మాసమూ అయిన ఆషాఢం కూడా తెలుగు వారికి శూన్య మాసమే. శూన్య మాసాలు శుభ శోభనాలకు పనికిరానివి. ఒక సంవత్సరం చివరి పాదంలో వచ్చే పుష్య మాసానికి, మరు సంవత్సరం రెండవ పాదంలో వచ్చే ఆషాఢానికీ మధ్య ఆయిదు మాసాల తేడా ఉంటుంది. మాఘం, ఫాల్గుణం, చైత్రం, వైశాఖం, జ్యేష్ఠం లకు "మాఘాది పంచకం" అని పేరు. ఇవి శుభకార్యాలకు అనుకూల కాలం. వాన, చలి అంతగా ఉండక, వస్త్ర గృహ సమస్య ఇబ్బంది కలిగించక, ధాన్యలక్ష్మి ఆరు బయట విరివిగా మసలే కాలమిది. శాక పాకాలు సమృద్ధిగా, అనుకూలంగా ఉండే మాస పంచకానికి తొలిమాసం మాఘం. 'మఘం' అంటే యజ్ఞం. యజ్ఞయాగాది క్రతువులకు మాఘ మాసాన్ని శ్రేష్ఠమైనదిగా భావించే వారు. మాఘమాసం మహిమ అఘము అనే పదానికి సంస్కృతంలో పాపము అని అర్థం. మాఘము అంటే పాపాలను నశింప చేసేది అనే అర్థం. ఈ మఘాధి పత్యాన క్రతువులు జరిగే మాసం గనుక మాఘ మాసమైంది. సంవత్సరంలో పదకొండవ మాసమైన మాఘంలో గృహ నిర్మాణాలు ఆరంభిస్తే సంపత్తి కలుగగలదని మత్స్య పురాణం స్పష్ట పరుస్తున్నది. మాఘ మాసపు ఆదివారాలు మహిమాన్వితాలు. ఈ రోజులలో సూర్యపూజ చేసిన వారికి ఆరోగ్య, భోగ భాగ్యాలు కలుగుతాయని పద్మ పురాణా ధారం. కార్తీకంలో "దీపానికి" ఎంత ప్రాధాన్యత ఉందో, మాఘ మాసంలో "స్నానానికి" అంత ప్రాముఖ్య ఉంది. మకర లగ్నంలో సూర్య భగవానుడు ఉండే సమయాన స్నానం ఫలితం కోటి జన్మాల పుణ్య కార్యాలతో లభ్యం కానిదని చెపుతారు. మాఘస్నాన మహాత్యాన్ని బ్రహ్మాండ పురాణం పేర్కొంటోంది. సూర్యుడు ఉదయించే సమయంలో స్నానం చేస్తే మహాపాతకాలు నశిస్తాయని నిర్ణయ సింధులో పేర్కొన బడింది. మాఘమాసంలో ఉషఃకాల స్నానం పుణ్యప్రదం. సూర్యుడు ఉన్న మకర రాశిని బట్టి ప్రత్యూష కాలంలో సూర్యకిరణాలు ఒక ప్రత్యేక కోణంలో భూమిని చేరు తాయి. ఆ సమయంలో సూర్య కిరణాల్లో ఉండే అతినీల లోహిత, పరారుణ కిరణాల సాంద్రతల్లో మార్పులొస్తాయి. సూర్యుడు మకర రాశిగతుడు అయినప్పటి నుండి ప్రాతఃకాల స్నానాలు తప్పక చేయాలి. మాఘ మాసంలో ఉషఃకాల సమయాన నదులలో, చెరువులలో, మడుగులలో, కొలను లలో, తుదకు బావులలో స్నానం చేస్తే ప్రయాగ స్నాన ఫలితం దక్కుతుంది. మాఘమాసంలో సూర్యుడు మకరరాశిలో ఉండే సమయంలో సూర్యోదయానికి ముందు వేడి నీటిలోనైనా ఇంట్లో స్నానం చేసిన స్నానంతోన్కెనా ఆరు సంవత్సరాల అఘమర్షణ స్నాన ఫలం లభిస్తుందని చెబుతుంటారు. బావి నీటి స్నానం పన్నెండేళ్ల పుణ్య ఫలాన్ని, తటాక స్నానం ద్విగుణం, నదీ స్నానం చాతుర్గుణం, మహానదీ స్నానం శత గుణం, గంగా స్నానం సహస్ర గుణం, త్రివేణీ సంగమ స్నానం నదీ శత గుణ ఫలాన్ని ఇస్తాయని పురాణాలు చెబుతున్నాయి. హిందూ సంప్రదాయం ప్రకారం మాఘ మాసములో నదీస్నానము చేసి, శ్రీమన్నారాయణుని పూజించి, శక్తికొలది దానం చేస్తే కోటి క్రతువులు చేసినంత ఫలితం కలుగుతుంది. మాఘమాసంలో ఏ నది నీరైననూ గంగానదితో సమానం. "గంగేచ యమునే చైవ గోదావరి సరస్వతీ – నర్మదా సింధు కావేరీ జలేస్మిన్ సన్నిధిం కురు". గంగ, గోదావరి, కావేరి లాంటి పవిత్ర నదులను తలుచుకుని, పుణ్య స్నానం ఆచరించాలి. సూర్యుడికి అర్ఘ్యం ప్రదానం చేయాలి. అశక్తత చేత నిర్ణీత సమయ మందు స్నానం చేయ జాలని వారు పొద్దు పొడిచిన జాములోగా చేయాలి. చలికి వెరవ కయే, మంచు ఆవరించి ఉన్న నదీ జలాలలో, స్నానం శ్రేష్ఠమని పురా ణాలు ఘోషిస్తున్నాయి. స్నానానం తరం శివాలయాలకు వెళ్ళి, నువ్వు ల నూనెతో దీపాలు వెలిగిస్తే సకల దోష పరిహారం కాలదనే విశ్వాసం. మాఘమాస అరుణోదయ స్నానం, అరుణోదయ దీపారాధనం, తిల దానం, తిల భక్షణం ఉత్కృష్ట మైనవి.

# బీజేపీ జిల్లా అధ్యక్షులుగా ఎన్నిక అయ్యాక మొదటి సారిగా స్వస్థలానికి చేరుకున్న సిరిపురం.





**సిరిపురం తేజేశ్వరరావు కి ఘన స్వాగతం పలికిన పాతపట్నం నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు ప్రజలు..**

**పాతపట్నం జనవరి 31, ప్రజా జ్యోతి న్యూస్..** శ్రీకాకుళం జిల్లా భారతీయ జనతా పార్టీ నూతన అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరావు అధ్యక్ష పదవి చేపట్టిన శుభసందర్భంగా సొంత నియోజకవర్గం ఐన పాతపట్నం నియోజకవర్గంలో కొలువైయున్న ఉత్కలాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ నీలమణి దుర్గ అమ్మవారినీ దర్శించుకుని దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం శ్రీ కల్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం పాతపట్నం సిరిపురం క్యాంపు కార్యాలయనికి నాయకులు, కార్యకర్తల ఘన స్వాగతాల మధ్య చేరుకున్నారు. భారతీయ జనతా పార్టీకి చెందిన నాయకులు కార్యకర్తలు, అభిమానులు క్యాంప్ కార్యాలయానికి చేరుకొని బిజెపి నూతన అధ్యక్షులు సిరిపురం తేజేశ్వర రావుకి ఘన స్వాగతం పలుకుతూ, పూల బొకేలు అందించి దుస్సాల్వలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం నాయకులు, కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేసి భవిష్యత్తు కార్యచరణ గురించి చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు ఐదు మండలాల బిజెపి అధ్యక్షులు మరియు వివిధ హోదాలలో ఉన్న నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల బంద్ విజయవంతం

స్థానిక గుంటకల్ పట్టణంలోని పొట్టి శ్రీరాములు సర్కిల్లో వైఎస్ఆర్ ఎస్ యు, ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో బంధు నిర్వహించి ధర్నా చేయడం జరిగింది

నారాయణ విద్యాసంస్థల యాజమాన్యాలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి

నారాయణ విద్యాసంస్థలకు తొత్తుగా పనిచేస్తున్న జిల్లా ఆర్ఐఓ ను సస్పెండ్ చేయాలి

మంత్రి నారాయణను మంత్రివర్గం నుండి తొలగించాలి

ప్రైవేట్ విద్యాసంస్థలలో ఫీజుల దోపిడీని అరికట్టాలి




**గుంతకల్ టౌన్ ప్రజా జ్యోతి:** అనంతపురం అర్బన్ అనంతపురం నగరంలో గత వారం రోజుల క్రితం నారాయణ విద్యాసంస్థలలో విద్యార్థి కళాశాల భవనం పైనుంచి ఎక్కి దూకి మరణిస్తే ఇంతవరకు విద్యాసంస్థల యాజమాన్యాల పైన కేసులు నమోదు చేయలేదు. ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఈరోజు జిల్లా వ్యాప్తంగా ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల బంద్ కు పిలుపునివ్వడం జరిగింది ఈ బంద్ కు విద్యాసంస్థల యాజమాన్యాలు సంపూర్ణంగా మద్దతు తెలుపుతూ స్వచ్ఛందంగా విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించారు. ఈ సందర్భంగా ఐక్య విద్యార్థి సంఘం నాయకులు మాట్లాడుతూ గత వారం రోజులు విద్యార్థి మరణించ గడుస్తొ ఉన్నా నేటి వరకు జిల్లాలో ఉన్నటువంటి పోలీస్ యంత్రాంగం నారాయణ కళాశాల యాజమాన్యాల పైన కేసులు నమోదు చేయకుండా ఉండడం వెనుక అంతర్యం ఏమేమిటని జిల్లా పోలీస్ యంత్రాంగాన్ని విద్యార్థి సంఘాలుగా అడుగుతున్నామన్నారు. మంత్రి నారాయణ కళాశాల కాబట్టే ఇంతవరకు విద్యాసంస్థల యాజమాన్యాల పైన కేసు నమోదు చేయలేదని విద్యార్థి సంఘం నాయకులు మండిపడ్డారు. జిల్లాలో ఉన్న ఆర్ఐఓ ఇంతవరకు విద్యార్థి ఎందువల్ల చనిపోయాడు ఏమి జరిగిందని కనీసం నారాయణ కళాశాల వైపు కన్నెత్తి చూడకుండా విచారణ జరపకుండా తమ కార్యాలయానికి ముడుపులు అందితే చాలు విద్యార్థుల ప్రాణాలు ఎటు పోయినా మాకు పరవాలేదు అన్న రీతిలో జిల్లా ఆర్ఐఓ వెంకటరమణ నాయక్ వ్యవహరిస్తున్నారు. మరోపక్క రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ఏర్పడిన తర్వాత విద్యార్థులకు పెద్దపీట వేస్తామని రాష్ట్ర మంత్రులు పత్రికా సమావేశాలలో తెలుపుతున్నప్పటికీ అనంతపురం జిల్లాలో ఒక విద్యార్థి చనిపోయిన ఇంతవరకు రాష్ట్రంలో ఉన్న ఏ ఒక్క మంత్రులు కూడా మాట్లాడకుండా ఉండడం వెనుక మంత్రి నారాయణ కళాశాల కాబట్టే ఎవరూ కూడా ఈ ఘటనకు సంబంధించి మాట్లాడడం లేదని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల పక్షాన ప్రజల పక్షాన నిలబడుతుందా లేక తమ క్యాబినెట్లో ఉన్నటువంటి మంత్రి ప్రక్షాళన నిలబడుతుందో తేల్చుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా జిల్లాలో ఉన్న విద్యాశాఖ అధికారులు విద్యావ్యవస్థకు సంబంధించి ఏమాత్రం పని చేస్తొ ఉన్నారు లేకుంటే విద్యాసంస్థల యాజమాన్యాలు ఇస్తున్న ముడుపులకు కక్కుర్తి బడి వారు తీసుకున్నటువంటి నిర్ణయాల వల్ల రాష్ట్ర ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందా అన్న కోణంలో కూడా రాష్ట్ర విద్యాశాఖ అధికారి ఆలోచించాల్సినటువంటి అవసరం ఉందన్నారు.. విద్యార్థి చనిపోతే ఇంతవరకు జిల్లా ఆర్ ఐ ఓ కనీసం పత్రిక విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి సంఘటన ఎందుకు జరిగిందని తెలపకపోగా ఆ విద్యాసంస్థల పైన ఏ మాత్రం కూడా చర్యలు తీసుకోకుండా ఉంటున్నారని తెలిపారు తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి జిల్లా ఆర్ఐఓ వెంకటరమణ నాయకులు సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా తన క్యాబినెట్ మినిస్టర్ అనేది పక్కన పెట్టేసి విద్యార్థి మృతికి కారణమైన నారాయణ కళాశాల యాజమాన్యుల పైన క్రిమినల్ కేసులు నమోదు చేయాలని పేర్కొన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారులు గానీ రాష్ట్ర ప్రభుత్వం గానీ స్పందించకపోతే ఈ సంఘటన పైన త్వరలో చలో విజయవాడ కార్యక్రమానికి కూడా పిలుపునిస్తామని ఈ సందర్భంగా విద్యార్థి నాయకులు వైయస్సార్ విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి వంశి యాదవ్ నియోజవర్గ అధ్యక్షులు నారప్ప నాయకులు అంజి అనిల్ రాజశేఖర్ యాదవ్ అశోక్ కేశవ ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ కార్యవర్గ సభ్యుడు అఖిల్ టౌన్ సెక్రటరీ శివమణి ఎస్ఎఫ్ఐ నియోజవర్గ కార్యదర్శి వెంకటేష్ తదితర నాయకులు పాల్గొన్నారులి

# సైబర్ నేరాల పట్ల ఖాతాదారులు అప్రమత్తంగా ఉండాలి

**బ్యాకింగ్ వ్యవస్థ , డిపాజిట్ ఖాతాల పట్ల అవగాహన కలిగి ఉండాలి**

**స్ట్రాంగ్ పాస్వర్డ్ లను ఏర్పాటు చేసుకోవాలి**

**యూనియన్ బ్యాంక్ మేనేజర్ గేదెల బలరాం**




**పొందూరు ,జనవరి 31:** సైబర్ నేరాల పట్ల బ్యాకింగ్ ఖాతాదారులు అప్రమత్తంగా ఉండాలని యూనియన్ బ్యాంక్ మేనేజర్ గేదెల బలరాం అన్నారు. పొందూరు మండల కేంద్రంలో స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగిన రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా ,డిపాజిటర్స్ ఎడ్యుకేషన్ అండ్ అవేర్నెస్ వర్క్ షాప్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ వర్క్ షాప్ కార్యక్రమాన్ని సొసైటి ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ ఆధ్వర్యంలో ప్రాజెక్ట్ డైరెక్టర్ వి ఆంజనేయులు ,ప్రాజెక్ట్ మేనేజర్ వి అశోక్ కుమార్ పర్యవేక్షణ లో నిర్వహించారు. ఈ సందర్భంగా మేనేజర్ బలరాం మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ తప్పనిసరిగా బ్యాంకింగ్ పోర్టల్ లో చేర్చబడాలన్నారు. ఆర్థిక అక్షరాస్యత కలిగి ఉండాలని సూచించారు. బ్యాంక్ ఉత్పత్తులను , బ్యాంక్ సేవలను వినియోగించుకోవాలని తెలిపారు. మీ యొక్క ఓటీపి పిన్ నెంబర్ , వ్యక్తిగత వివరాలను ఇతరులతో పంచుకోకూడదని తెలిపారు. బ్యాంకు ఖాతాలకు స్ట్రాంగ్ పాస్వర్డ్ లను సెట్ చేసుకుని సైబర్ నేరాల బారిన పడకుండా జాగ్రత్తగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీజివిబి పొందూరు బ్యాంక్ మేనేజర్ శ్రీను మాట్లాడుతూ బ్యాంక్ లో ఉండే సదుపాయాలు ,సౌకర్యం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పొందూరు స్టేట్ బ్యాంక్ పి. ఓ యు రవీంద్ర,ట్రైనర్లు ఎస్ హరి , హరనాథ్, బి కుమార్ స్వామి , ప్రోగ్రాం కో ఆర్డినేటర్ ఎం రామారావు ,పాఠశాల ప్రధాన ఉపాద్యాయులు పాలిశెట్టి వెంకటరావు,పొందూరు సచివాలయం మహిళా పోలీస్ మడ్డి లావణ్య పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మామిడి గోవిందరావు తనయుడు సాయి గణేష్ వివాహ మహోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబును నారా లోకేష్ ను ఆహ్వానించిన ఎమ్మెల్యే ఎంజీఆర్..



**పాతపట్నం జనవరి31, ప్రజా జ్యోతి న్యూస్** ఫిబ్రవరి 16-2-2025 వ తేదీన పాతపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు మామిడి గోవిందరావు తనయుడు డాక్టర్ మామిడి సాయి గణేష్ వివాహానికి విచ్చేయాలని ఆహ్వానం పలికిన పాతపట్నం నియోజవర్గం గౌరవ శాసనసభ్యులు మామిడి గోవిందరావు తో పాటు కుమారుడు డాక్టర్ సాయి గణేష్

## 1000 బిసి రుణాలు మంజూరు చేయాలని ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ కి వినతి




**గుంతకల్ టౌన్ ప్రజా జ్యోతి :** గుంతకల్ పట్టణంలో వందలాది మంది నిరుద్యోగులు ఉండటం వలన 117 బిసి కార్పొరేషన్ రుణాలు మంజూరు కరెక్టు కాదు, 1000 బీసీ రుణాలు ఇవ్వాలని జిల్లా సహాయ కార్యదర్శి వంశీకృష్ణ అన్నారు స్థానిక మున్సిపల్ కమిషనర్ కి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వంశీకృష్ణ మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా కార్పొరేషన్ రుణాలు లేవు ,తిరిగి టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిరుద్యోగులకు ఉపాధి కలిగేటట్టు బీసీ కార్పొరేషన్ రుణాలు వదిలారు ఇది నిరుద్యోగుల కి మంచిది ఉపాధి కూడా యువతకు దొరుకుతుంది గుంతకల్ పట్టణంలో జనాభా 1,50,000 ఉన్న పట్టణం లో కేవలం 117 బిసి కార్పొరేషన్ రుణాలు మంజూరు చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్న%శీ% కాబట్టి కనీసం వెయ్యి మంది యువతను ఆదుకోవడానికి రుణాలు ఇవ్వాలని కోరుకుంటు, అట్టడుగున ఉన్నటువంటి ఎస్సీ ఎస్టీ బీసీ వారికి కూడా వెంటనే రుణాలు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తున్నాం ఈ రుణాల్లో లోపం లేకుండా అర్హులను దారిద్య రేఖకు దిగువుగా ఉన్న యువతకు న్యాయం చేయాలని ఏఐవైఎఫ్ గా డిమాండ్ చేస్తున్నాం ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు యశ్వంత్ ఎన్ వేణుగోపాల్ పట్టణ ఉపాధ్యక్షులు సాయి పునీత్ పట్టణ నాయకులు భార్గవ్ నందు తదితరులు నాయకులు పాల్గొన్నారు

## శ్రీ మారెమ్మ దేవాలయం నకు 80 వేల రూపాయలు ఆర్థిక సాయం: ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం




**గుంతకల్ టౌన్ ప్రజా జ్యోతి:** ఈరోజు గుంతకల్ మండలం పులిగుటపల్లి చిన్నతండ గ్రామంలో శ్రీ మారెమ్మ దేవి దేవాలయం కోసం 80 వేల రూపాయల విలువగల గంగావతి ఇటుకలు సిమెంట్ బస్తాలు ఇచ్చి గుడి పూర్తి కావడానికి సహకరించిన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం కి ఎల్లవేళలా రుణపడి ఉంటామని పులుకుటిపల్లి చిన్న తండా గ్రామ పెద్దలు కలిసి ఎమ్మెల్యే ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ని గుంతకల్ మండల ఇంచార్జ్ లిగుమ్మనూరు నారాయణస్వామికి సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు. గ్రామ పెద్దలు నారాయణ నాయక్, హనుమ నాయక్, నేటి నాయక్ శివ నాయక్ ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు బండారు ఆనంద్ డాక్టర్ పతి హిమబిందు తల్లారి మసనప్ప లాయర్ కృష్ణారెడ్డి మాజీ కౌన్సిలర్ అంజి శివన్న మరియు టిడిపి ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## నూకరాజు కుటుంబాన్ని పరామర్శించిన ముదునూరి



**కాకినాడ జిల్లా ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్** ప్రత్తిపాడు మండలం ధర్మవరం గ్రామానికి చెందిన గుమ్మడి నూకరాజు భార్య వరమణికంఠ అమ్మ ఇటీవల కాలుకు చికిత్స చేయించుకున్నారు వారి ప్రతిపాడు ప్రభుత్వ ఆసుపత్రిలో పలకరించి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్న ఎం.ఎం.ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులు ముదునూరి మురళీకృష్ణం రాజు కోలా తాతబాబు పోకనాటి వెంకటేశ్వరరావు గుమ్మడి రామకృష్ణ జువ్వల దొరబాబు పాల్గొన్నారు

# అధికారం అడ్డుపెట్టుకుని జగన్ రెడ్డి లక్షల కోట్లు ప్రజాధనాన్ని కొల్లగొట్టాడు

**గుంతకల్ టౌన్ ప్రజా జ్యోతి:** గుంతకల్ పట్టణంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ గడిచిన నెలలో ఆరోగ్యశ్రీ, ఫీజు రియంబర్స్ మెంట్, లాంటి జగన్ ప్రభుత్వం బకాయిలు 22,000 కోట్లను అప్పు చేస్తే చంద్రబాబు ప్రభుత్వం చెల్లించి అప్పులు కూడా పుట్టని స్థితి ఏర్పడింది ఏడాదికి 71 వేల కోట్లు అసలు వడ్డీ చెల్లించి ఇది చంద్రబాబు నాయుడు కు గుది బ%శీ%డగ ఉంది కానీ సూపర్ సిక్స్ లో మూడు ఇప్పటికే మంజూరు చేశారు సూపర్ సిక్స్ లో మూడు ప్రకటించాడు ఒకటి మెగా డీఎస్సీ, రెండు మహిళలకు గ్యాస్, మూడు వికలాంగులకు పింఛన్లు 6000 నుంచి 15000 దాకా పెంచడం జరిగింది మన రాష్ట్రంలోనే గుంతకల్లు సీఎం రిలీఫ్ ఫండ్ కింద 174 ఎంతమందికే పంపించాను అంతమందికి డబ్బులు వచ్చాయి దాదాపుగా కోటి పైనే చెక్కులు అందజేసిన్న ఘనత తెలుగుదేశం పార్టీ అని చెప్పవచ్చు పార్టీ సభ్యత్వాలు కూడా కోట్ల సభ్యత్వాలు ఏందంటే అది తెలుగుదేశం పార్టీని అని చెప్పవచ్చు నారా లోకేష్ 20 లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పారు గుంతకల్



నియోజకవర్గం లో ప్రతి పల్లెలో సిసి రోడ్లు ,కాలువలు వేసాం ఇది కేంద్రంలో ప్రధాన మంత్రి మోడీ అలాగే రాష్ట్రంలో పెద్దాయన సీఎం చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి గుంతకల్ నియోజకవర్గం తరపున ధన్యవాదాలు తెలుపుతున్న ఈ కార్యక్రమంలో గుంతకల్ ఇన్చార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి,గుంతకల్ పట్టణ అధ్యక్షులు ఆనంద్, అనంతపురం జిల్లా డాక్టర్ సెల్ నాయకురాలు పత్తి హిమబిందు, ఆమ్లెట్ మస్తాన్ యాదవ్ ,కృష్ణారెడ్డి, సప్లయర్ హనుమంతు, తదితరులు పాల్గొన్నారు

### శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం కార్యక్రమాలలో

# పాల్గొన్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.







పోడూరు /పెనుగొండ, జనవరి 31,ప్రజాజ్యోతి న్యూస్.శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం కార్యక్రమంలో పాల్గొనేందుకు పశ్చిమగోదావరి జిల్లా పెనుగొండ మండలం పెనుగొండలో శ్రీ నగరేశ్వర, మహిషాసురమర్దిని శ్రీ వాసవికన్యకా పరమేశ్వరి అమ్మ వారి దేవస్థానంను మరియు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి శాంతి ధామ్ లను ఏపి ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడుశుక్రవారం సందర్శించారు.
తొలుత శ్రీ నగరేశ్వర, మహిషాసురమర్దిని శ్రీ వాసవికన్యకా పరమేశ్వరి అమ్మ వారి దేవస్థానంకు చేరుకున్న ముఖ్యమంత్రికి దేవాదాయ శాఖ జాయింట్ కమిషనర్ కె.సుబ్బారావు స్వాగతం పలుకగా, ఆలయ వేద పండితులు పూర్ణకుంభంతో మంత్రోచ్చారణాల మధ్య అంతరాలయానికి తోడ్కొని వెళ్ళగా శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారికి ముఖ్యమంత్రి పట్టు వస్త్రాలను సమర్పించారు. ఆలయ ప్రధాన అర్చకులు తొలుత శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి వద్ద, అనంతరం శ్రీ నగరేశ్వర స్వామి, మహిషాసురమర్దిని అమ్మవారి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వచనాన్ని అందజేశారు. అనంతరం ఆలయ ఆశీర్వచనం మండపం నందు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు ఆలయ వేద పండితులు శేష వస్త్రాన్ని కప్పి, మంత్రోచ్చరణలతో ఆశీర్వచనాలు పలుకుగా, దేవాదాయ శాఖ జాయింట్ కమిషనర్ అమ్మవారి ప్రతిమను, ప్రసాదాలను అందజేశారు. తదుపరి ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన హెూమగుండం నందు పంచ ద్రవ్యాలను హెూమగుండంలో ఉంచి అమ్మవారికి నమస్కరించారు. ఇరుముడి సమర్పించిన భక్తులకు, ప్రజలకు ముఖ్యమంత్రి అభివాదాలు తెలియజేస్తూ కృతజ్ఞతలు తెలియజేశారు. పెనుగొండ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి శాంతి ధామ్ ను రాష్ట్ర ముఖ్యమంత్రి సందర్శించారు. ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం 90 అడుగుల వాసవి మాత పంచలోహ విగ్రహంనుదర్శించుకున్నారు. మరకత శిలతో చేసిన అమ్మవారి విగ్రహానికి ప్రత్యేక పూజలు చేశారు. శ్రీ వాసవి కన్యక పరమేశ్వరి అమ్మవారి వాసవి శాంతి ధామ్ లో మెడిటేషన్ (యోగ) సెంటర్ కు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు భూమి పూజ కార్యక్రమం చేశారు. వేద పండితుల ఆశీర్వచనంతో దృశ్యాలువాలతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శ్రీ వాసవి మాత శాంతి ధామ్ ట్రస్ట్ సభ్యులు ఘనంగా సన్మానించారు. అనంతరం భక్తులను ఉద్దేశించి రాష్ట్ర ముఖ్యమంత్రి మాట్లాడుతూ అమ్మవారికి నేడు పట్టు వస్త్రాలనుసమర్పించుకోవడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నాను అన్నారు. వైశ్యుల ఆరాధ్య దైవమైన శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందని, రానున్న కాలంలో ఈ దేవాలయం ఇంకా ప్రసిద్ధి చెందుతుందన్నారు. ఆర్యవైశ్యుల స్త్రీల ఆత్మగౌరవాన్ని చాటి చెప్పిన వాసవి కన్యకా పరమేశ్వరి ఆశీర్వాదాలు పొందడం చాలా సంతోషంగా ఉందన్నారు. తల్లి ఆశీస్సులు అందరికీ కలగాలని, అహింసకు, ధర్మనిరతికి, శాంతి, సంపదలకు, రక్షణకు అమ్మవారి ఆశీస్సులు మెండుగా లభిస్తాయన్నారు. దేశం మొత్తంలో వైశ్యులు పూజించే ఏకైక అమ్మవారు శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారు అని తెలిపారు. 2,006 సంవత్సరాల క్రితం అమ్మవారి చరిత్రను భక్తులకు తెలియపరిచారు. వైశ్యులు వ్యాపారాలు చేసి, ఉన్నదానిలో పొదుపు చేసుకునే గొప్ప వ్యక్తులుగా ఆనాటి నుండే పేరు గడించారన్నారు. అమ్మవారి ఆశీస్సులు రాష్ట్ర ప్రజలకు మెండుగా కలగాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమాలలో రాష్ట్ర భారీనీటిపారుదల జల వనరుల శాఖ మంత్రి నిమ్మలరామానాయుడు, రాష్ట్ర పరిశ్రమలు వాణిజ్య శాఖ మంత్రి టి.జి భరత్, ఏ పీ ఐ ఐ సీ చైర్మన్ మంతెన రామరాజు, ఏపీ ఏఎస్ సిపిసి చైర్మన్ పీతల సుజాత, రాష్ట్ర కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు, ఆచంట. నియోజకవర్గంశాసనసభ్యులు పితానిసత్యనారాయణ, జగ్గంపేట ఎమ్మెల్యే శ్రీ రామ రాజగోపాల్, దేవాదాయ శాఖ జాయింట్ కమిషనర్ కే.సుబ్బారావు, జిల్లా దేవాదాయ శాఖ అధికారి ఈ.వీ. సుబ్బారావు, వాసవి అమ్మవారి శాంతి ధామ్ అధ్యక్షులు పి ఎన్. గోవిందరాజు, కార్యదర్శి కె ఆర్ కృష్ణ, సెక్రటరీ కోట్ల రాజా, మాజీ ఎమ్మెల్యేలు అంబికా కృష్ణ, బంగారు ఉషారాణి, బండారు మాధవ నాయుడు, మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, పెద్ద ఎత్తున ఆర్యవైశ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## అలమండ చలమయ్యని పరామర్శించిన జిల్లా బిజెపి నేతలు

**కాకినాడ జిల్లా ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం ఏలేశ్వరం నగర పంచాయితీ మున్సిపల్ చైర్ పర్సన్ అలమండ చలమయ్య బ్రెయిన్ కు ఇటీవల శస్త్రచికిత్స చేయించుకున్నారు. ఈ సందర్భంగా ఆయనను భారతీయ జనతా



పార్టీకాకినాడ జిల్లా మాజీ అధ్యక్షులు చిలుకూరి రామ్ కుమార్,భారతీయ జనతా కాకినాడ జిల్లా పార్టీ వైస్ ప్రెసిడెంట్ ఉమ్మిడి వెంకట్రావు,ఏలేశ్వరం టౌన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు పైల అయ్యప్ప, ఏలేశ్వరం రూరల్ మండల అధ్యక్షులు నీలి సురేష్ తదితరులు వారిని మర్యాదపూర్వకంగా కలిసి పరామర్శించి వారి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా చిలుకూరి రామ్ కుమార్,ఉమ్మిడి వెంకటరావు సీనియర్ రాజకీయ నాయకులైన అలమండ చలమయ్య త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## అంబరాన్నంటిన ఆత్మార్పణ దినోత్సవం

**అన్నవరం ప్రజా జ్యోతి రిపోర్టర్ బి ఎస్ వి ప్రసాద్** ఆర్యవైశ్యుల ఇలవేల్పు వాసవీ మాత. స్త్రీల ఆత్మగౌరవాన్ని చాటిన కలియుగ పార్వతీదేవి వాసవీమాత. అహింస, ఆత్మత్యాగానికి, శాంతికి ప్రతిరూపం వాసవీమాత. అమ్మను వేడుకుంటే శాంతి, సంపద, రక్షణ, ఆశీస్సులు మెండుగా లభిస్తాయని పూజలు చేపట్టారు శుక్రవారం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి



అమ్మవారి ఆత్మల దినోత్సవం సందర్భంగా అన్నవరం గ్రామం నందు దయచేసి ఉన్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయం నందు విశేష పూజలు గావించి బ్రహ్మోత్సవం జపించి అనంతరం వేద మంత్రాల నడుమ మేళతాళాలతో అమ్మవారి పూజించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ప్రత్తిపాడు ఎమ్మెల్యే పరుపుల సత్యప్రభ పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు చేపట్టారు ఈ కార్యక్రమంలో ప్రవేశ సంక్షేమ సమాజం సెక్రటరీ జొన్నాడ రాజేష్ ట్రెజరర్ వెంకటేశ్వర ప్రసాద్ దాసరి శ్రీనివాస్ దాసరి దాసరి శంకర్ దాసరి గణేష్, భువనగిరి శ్రీనివాస్ తదితరులు పాల్గొనడం జరిగింది

## ఎస్ఎఫ్ఎస్ స్కూల్ యాజమాన్యం విద్యార్థుల ప్రాణాలతో చలగాటం.......





**ప్రజా జ్యోతి రిపోర్టర్ సుబ్బు పామిడి** పామిడి పట్టణంలోని ఎస్ఎఫ్ఎస్ స్కూల్ బస్సు గత వారంలో ఎగువపల్లి దగ్గర ఆగిపోయి బస్సు నుండి ఆయిల్ లీకేజ్ మరియు పొగలు రావడం మనందరికీ తెలిసిన విషయమే ఆ ఘటన మీద పామిడి పట్టణ ప్రజలు మరియు విలేకరులు ఆగ్రహం వ్యక్తం చేసి హెచ్చరించడం కూడా జరిగినది కానీ స్కూలు యాజమాన్యం ఆ ఘటనని పెడచెవిన పెట్టింది.
ఆ రోజున బస్సు ఈ రోజున ఆటో.....
అదేవిధంగా ఈ రోజున నాడు స్కూల్ నుండి ఇంటికి వెళ్తున్న పిల్లలను ఒక్కో ఆటోలో దాదాపుగా15 నుండి 20మంది పిల్లలను తరలిస్తున్నారు ఈ స్కూల్ యాజమాన్య నిర్లక్ష్య ధోరణి వల్ల ఏదైనా ప్రమాదం జరిగే అవకాశం ఉందని పామిడి పట్టణ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గత వారంలో ఈ స్కూల్ యాజమాన్యం నిర్లక్ష్యం విషయాన్నిపామిడి మండల ఎంఈఓ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది అయినా కూడా ఈ స్కూల్ యాజమాన్య నిర్లక్ష్యం యధావిధిగా ఉంది పిల్లల ప్రాణాలతో చెలగాటలాడుతున్నారు ఈ స్కూల్ యాజమాన్యం మీద చర్యలు తీసుకునే నాథుడు లేడా అని పట్టణ ప్రజలు వాపోతున్నారు

## ప్లాస్టిక్ వద్దు... పర్యావరణ పరిరక్షణే ముద్దు

**ఆడపిల్ల సేవా సొసైటీ ఫౌండర్,మహిళా పోలీస్ మడ్డి లావణ్య**



**పొందూరు , జనవరి 31:** ప్లాస్టిక్ వద్దు పర్యావరణ పరిరక్షణే ముద్దు అంటూ శ్రీకాకుళం జిల్లా ఆడపిల్ల సేవా సొసైటీ ఫౌండర్ మడ్డి లావణ్య పిలుపునిచ్చారు. పొందూరు మండల కేంద్రంలో సచివాలయంలో మహిళా పోలీస్ గా విధులు నిర్వహిస్తున్న లావణ్య ఇటు విధి నిర్వహణలో కాకుండానే ఆడపిల్లకు చదువు అందించేందుకు పొందూరు పట్టణంలో ఆడపిల్లల కొరకు స్టడీ సెంటర్ ఏర్పాటు చేసింది. వీటితో పాటు పర్యావరణ పరిరక్షణకు తన వంతు కృషి గా ప్లాస్టిక్ నిషేధం పై విద్యార్థులకు అవగాహన కల్పిస్తుంది. ఈ మేరకు మండల కేంద్రంలో స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పర్యటించి విద్యార్థులకు ప్లాస్టిక్ నిషేధం పై అవగాహన కల్పించారు. ప్లాస్టిక్ వాడటం వల్ల కలిగే అనర్థాలను విద్యార్థినీ , విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా మహిళా పోలీస్ లావణ్య మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకం వల్ల పర్యావరణానికి హాని కలగడం ద్వారా ప్రకృతి మనుగడ దెబ్బతింటుందన్నారు. ప్రతీ ఒక్కరి జీవనశైలి లో ప్లాస్టిక్ వాడకం అలవాటు అయిపోయిందని , ఆ వినియోగాన్ని తగ్గించుకోవాలని కోరారు. ప్లాస్టిక్ వస్తువుల్ని వాడేసి అవి బయట పడేయడం వలన పర్యావరణానికి హాని కలుగుతుందన్నారు. ఇటు మన ఆరోగ్యానికి అటు పర్యావరణానికి ముప్పు వాటిల్లకుండా ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించే ప్రయత్నం చేయాలని పిలుపునిచ్చారు. ప్లాస్టిక్ సేకరించి అందజేసిన విద్యార్థులకు పేపర్ బ్యాగ్స్ ,స్టీల్ బాటిల్స్ వంటి తదితర బహుమతులను అందిస్తూ వారిని పోత్సహిస్తున్నమన్నారు. నేటి తరం విద్యార్థుల నుండే ప్లాస్టిక్ వాడకం పై అవగాహన కల్పించడం వల్ల భవిష్యత్ లో ప్లాస్టిక్ మహమ్మారి నుండి పర్యావరణం దెబ్బతినకుండా ఉంటుందని తెలిపారు. యూనియన్ బ్యాంక్ మేనేజర్ బలరాం, ప్రాజెక్ట్ డైరెక్టర్ వి ఆంజనేయులు , ప్రాజెక్ట్ మేనేజర్ వి అశోక్ కుమార్ , పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు పాలి శెట్టి వెంకటరావు , తదితరులు పాల్గొన్నారు.

## జగన్ ప్రభుత్వం పెట్టిన బకాయి 1.40 లక్షల కోట్లు

గడిచిన ఏ నెలలో ఆరోగ్యశ్రీ, ఫీజు రియంబర్స్ మెంట్, లాంటి జగన్ ప్రభుత్వం బకాయిలు 22,000 కోట్లను చంద్రబాబు ప్రభుత్వం చెల్లించి అప్పులు కూడా పుట్టని స్థితి ఏర్పడింది ఏడాదికి 71 వేల కోట్లు అసలు వడ్డీ చెల్లించి ఇది చంద్రబాబు ప్రభుత్వానికి గుద్ధిబండగా మారింది ఇలా మొత్తం జగన్ ప్రభుత్వం పెట్టిన బకాయి 1.40 లక్షల కోట్లు ఉన్నది ఈ స్థాయిలో గత ఏ ప్రభుత్వం బకాయిలు పెట్టలేదు తెచ్చిన అప్పులు ప్రభుత్వం ఆదాయం పెంచి సాగునీటి ప్రాజెక్టులు, అమరావతి నిర్మాణం లాంటి వాటిపై కాకుండా విలాసాల జలసాలకు ఖర్చు చేసి తినేశారు ఐదేళ్లలో అధికారం అడ్డుపెట్టుకొని జగన్ రెడ్డి ఎనిమిది లక్షల కోట్లు ప్రజాధనాన్ని కొల్లగొట్టారు భూ కేటాయింపులు గనులు తవ్వకాలు సోలార్ అనుమతులు ఇలా ప్రతిదాంట్లో వడిగట్టి లక్షల కోట్ల సంపాదించారు ఆంధ్రప్రదేశ్ గుండెకాయ లాంటి సచివాలయాన్ని కూడా తాకట్టు పెట్టాడు టిడిఆర్ బాండ్లు స్మార్ట్ మీటర్లు కొనుగోలు రేషన్ బియ్యం లో చేతివాటం చూపారు చివరకు చిన్నారులు పోషణకు పెట్టే చిక్కీలు కోడిగుడ్లు వంటి వాటిలో కూడా పెద్ద ఎత్తున అవినీతి అక్రమాలకు పాలపడ్డాడు. సీఎం చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ లు మూడు ప్రకటించాడు ఒకటి మెగా డీఎస్సీ, రెండు మహిళలకు గ్యాస్, మూడు వికలాంగులకు పింఛన్లు 6000 నుంచి 15000 దాకా పెంచడం జరిగింది మన రాష్ట్రంలోనే గుంతకల్లు సీఎం రిలీఫ్ ఫండ్ కింద 174 ఎంతమందికే పంపించాను అంతమందికి డబ్బులు వచ్చాయి దాదాపుగా కోటి పైనే చెక్కులు అందజేసిన్న ఘనత తెలుగుదేశం పార్టీ అని చెప్పవచ్చు పార్టీ సభ్యత్వాలు కూడా కోట్ల సభ్యత్వాలు ఏందంటే అది తెలుగుదేశం పార్టీని అని చెప్పవచ్చు నారా లోకేష్ 20 లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పారు గుంతకల్ నియోజకవర్గం లో ప్రతి పల్లెలో సిసి రోడ్లు ,కాలువలు వేసాం ఇది కేంద్రంలో ప్రధాన మంత్రి మోడీ అలాగే రాష్ట్రంలో పెద్దాయన సీఎం చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి గుంతకల్ నియోజకవర్గం తరపున ధన్యవాదాలు తెలుపుతున్న ఈ కార్యక్రమంలో గుంతకల్ ఇన్చార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి,గుంతకల్ పట్టణ అధ్యక్షులు ఆనంద్, అనంతపురం జిల్లా డాక్టర్ సెల్ నాయకురాలు పత్తి హిమబిందు, ఆమ్లెట్ మస్తాన్ యాదవ్ కృష్ణారెడ్డి సప్లయర్ హనుమంతు తదితరులు పాల్గొన్నారు

# ఉరవకొండలో తాగునీటి సమస్య ఉండకూడదు అదే లక్ష్యం

**ఉరవకొండలో తాగునీటి సరఫరా వ్యవస్థను మెరుగుపరిచేందుకోసం సాధ్యమైనంత వేగంగా పనులు చేపడతాం**

**– : రాష్ట్ర ఆర్థిక & ప్రణాళిక, వాణిజ్య పన్నుల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్**





**అనంతపురం, జనవరి 31 :** అనంతపురం జిల్లా ఉరవకొండ నియోజకవర్గం లో తాగునీటి సమస్య లేకుండా చూడాలన్నదే లక్ష్యమనిఉరవకొండలో తాగునీటి సరఫరా వ్యవస్థను మెరుగుపరిచేందుకోసం సాధ్యమైనంత వేగంగా పనులు చేపడతామని రాష్ట్ర ఆర్థిక & ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. శుక్రవారం కూడేరు మండలం ఉదిరిపికొండ నుండి ఉరవకొండ పట్టణానికి తాగునీరు అందించేందుకోసం 22 కోట్ల రూపాయలతో జరుగుతున్న పనులను మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ పరిశీలించారు. అంతకుముందు చిన్నముష్టూరు కలబండ శ్రీ ఆంజనేయ స్వామి సన్నిధిలో ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.

– ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ ఉరవకొండ పట్టణంలో తాగునీటి సరఫరా వ్యవస్థను మెరుగుపరిచేందుకోసం కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పనులను ప్రారంభించడం జరిగిందన్నారు. ఇవాళ పెన్నాహోబిలం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నుంచి ఉదిరిపికొండ కొండమీదికి పంప్ చేయడం గతంలోనే పూర్తి చేసామని, ఇవాళ ఉదిరిపికొండ నుంచి ఉరవకొండ పట్టణానికి, కొన్ని గ్రామాలకు తాగునీటి సరఫరాను చేసేందుకు పైప్లైన్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. సాధ్యమైనంత వేగంగా పనులు జరపాలనేది మా ప్రయత్న అని, ఇందులో భాగంగా వచ్చే వేసవి లోపల పనులు పూర్తిచేసి ఉరవకొండ పట్టణానికి ఎండాకాలంలో తాగునీటి సమస్య లేకుండా చూసే ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. ఇది సహజంగా 6 నెలలు నుంచి 8 నెలల పట్టే కార్యక్రమాన్ని పెద్ద సంఖ్యలో టీములను పెట్టి పనులు చేస్తున్నామని, ఇప్పటికే మూడు టీములను ఏర్పాటు చేయడం జరిగిందని, రోడ్డుకి అటు ఇటు సపరేట్గా పైపులను ఏర్పాటు చేసి వేగంగా పనులు చేయడం జరుగుతోందన్నారు. ఉరవకొండ పట్టణంలో తాగునీటి నాణ్యత మట్టితో కలిసి వచ్చే పరిస్థితి ఉందని, ఇవాళ చాలా సున్నితమైన సమస్యను ఎదుర్కొంటున్నామన్నారు. ఫిల్టర్ బెడ్లను ఐదేళ్లలో ఒక్కసారి కూడా మైంటైన్ చేసిన పాపాన పోలేదని, ఇవాళ వాటిని టచ్ చేస్తే కుప్పకూలే పరిస్థితి ఉందన్నారు. ఈ నేపథ్యంలో కొత్తది కట్టడానికి సమయం పడుతుందని, తాత్కాలికంగా కొత్త టెక్నాలజీతో మైక్రో ఫిల్టర్ బెడ్లు అందుబాటులోకి వచ్చాయని, వాటికోసం ఎంపీ నిధుల నుంచి డబ్బులు తీసుకురావడం జరిగిందని, త్వరలోనే మైక్రో ఫిల్టర్స్ ఏర్పాటు చేసి తాగునీటి నాణ్యతను కూడా అద్భుతంగా మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇందుకు కొంత సమయం పడుతుందని, మైక్రో ఫిల్టర్లు తెచ్చి పనులు చేసే వరకు ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నామని, ఐదు సంవత్సరాల నిర్లక్ష్యం పాపం ఫలితం చూస్తున్నామని, ఒక్క రోజులో దీనిని మెరుగుపరిచే సాధ్యమయ్యే పరిస్థితి లేదని, ప్రతి అంశం మీద దృష్టి పెట్టి సమస్యను పరిష్కారం చేయడం కోసం ప్రయత్నం చేస్తున్నామని పేర్కొన్నారు. మైక్రో ఫిల్టర్ లను పెట్టి నీటి నాణ్యతను మెరుగుపరుస్తామని, సాధ్యమైనంత త్వరలో ఈ పనులతో పాటు ఉరవకొండ నియోజకవర్గంలో ఉన్న తాగునీటి సమస్యలకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో అర్డబ్ల్యూఎస్ డిఈ నిబాన్ సఫ్రీన, జెఈ ఐజయ్య, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాలు జరగకుండా చూడాలి





**ప్రజల జీవితాలు చాలా విలువైనవి..**

**వారిని కాపాడే బాధ్యత మనందరిపై ఉంది.**

**: బ్లాక్ స్పాట్ కు సంబంధించిన పనులను నిర్దేశించిన గడువు లోపల పూర్తి చేయాలి**


**: జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,**


**అనంతపురం, జనవరి 31:** అనంతపురం జిల్లాలో ఎక్కడ రోడ్డు ప్రమాదాలు జరగకుండా చూడాల్సిన బాధ్యత మనందరిపై ఉందనిప్రజల జీవితాలు చాలా విలువైనవని, వారిని కాపాడే బాధ్యత మనందరిపై ఉన్నదని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి పేర్కొన్నారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా రోడ్ సేఫ్టీ కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఆర్డిటి స్టేడియం వద్ద గల ల్ వంతెనకు మరమ్మత్తు కార్యక్రమాలు త్వరితగతిన చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అనంతపురం ఆర్టీసీ రీజినల్ పరిధిలో 803 డ్రైవర్లు ఉన్నారని, వారిలో గత మాసంలో 296 మందికి నైపుణ్యంపై శిక్షణ ఇవ్వడం జరిగిందని, APSRTC ప్రతి 6 నెలలకోసారి రోడ్డు భద్రతకు సంబంధించి APSRTCకి వృత్తిపరమైన శిక్షకులు & కన్సల్టెంట్లు అయిన మహమ్మద్ హనీఫ్ & J.V. రావుతో ప్రమాదానికి గురయ్యే డ్రైవర్లు మరియు సుదూర డ్రైవర్లకు శిక్షణను ఇవ్వడం జరుగుతున్నదని APSRTC ఆర్ఎం సుమంత్ తెలిపారు. ఇంకనూ శిక్షణ ఇవ్వవలసిన వారికి కూడా శిక్షణ ఇవ్వడంతో పాటు వారికి సర్టిఫికెట్లు జారీ చేయాలని, ఆర్టీసీ వాహనం ద్వారా ఎలాంటి ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరగకుండా గట్టి చర్యలు తీసుకోవాలని రీజనల్ మేనేజర్ ను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. పోలీస్ శాఖ వారిచే నిర్వహిస్తున్న రోడ్డు ప్రమాదాల నివారణ అవగాహన కార్యక్రమాలు కొత్తగా విభిన్నంగా విద్యార్థులకు, ప్రజలకు అర్థం అయ్యేవిధంగా ఉండేలా చూడాలని, మనం చేసే కార్యక్రమాలను వారిలో స్ఫూర్తిని నింపే విధంగా ఉండాలని, అలాంటి కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేపట్టాలని అడిషనల్ ఎస్పీకి సూచించారు. జిల్లా వ్యాప్తంగా కళాశాల విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు చురుగ్గా నిర్వహించాలని, మీడియా, సోషల్ మీడియా తదితర మాధ్యమాల్లో ఎప్పటికప్పుడు రోడ్డు భద్రతా నిబంధనలపై అవగాహన కల్పించాలని పోలీసు, రవాణా శాఖల అధికారులను ఆదేశించారు. రోడ్డు ప్రమాదాల నివారణ కార్యక్రమంలో భాగంగా ఫిబ్రవరి 3 తేదీన ఉదయం 9.30 గంటలకు జిల్లాలోని పాఠశాలలు, కళాశాలల్లో ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని చేపట్టాలని తెలిపారు. అనంతపురం నగరంలో 206 సీసీ కెమెరాల ఏర్పాటుకు సంబంధించిన టెండర్లను పూర్తి చేసి ఫిబ్రవరి 15 నాటికి ఇన్స్టాలేషన్ పూర్తి చేయాలని, లేనిపక్షంలో మీపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ మున్సిపల్ అధికారులను ఆదేశించారు. అనంతపురం అర్బన్, అనంతపురం రూరల్, గుంతకల్, కళ్యాణదుర్గం, తాడిపత్రి పట్టణ, మండలాల పరిధిలోని 37 ప్రాంతాలలో బ్లాక్ స్పాట్లను గుర్తించడం జరిగిందని, ఈ బ్లాక్ స్పాట్లలో లైటింగ్, హైమాక్స్ లైట్స్, బోర్డ్, ఇనుప గ్రిల్స్, బోర్డ్, సిగ్నల్ లాంటివి, సైన్ బోర్డులను 15 రోజుల లోపల పూర్తిచేయాలని, నేషనల్ హైవే, ఆర్ అండ్ బి, మున్సిపల్, పంచాయతీరాజ్ తదితర సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ యంత్రాంగం డ్రోన్ ద్వారా ఫోటో చిత్రీకరణ చేసి బ్లాక్ స్పాట్లలో గుర్తించి వివిధ కార్యక్రమాలను చేపట్టినందుకు అభినందించారు. ఈ రోడ్డు ప్రమాదాల నివారణ కార్యక్రమాలకు సంబంధించి నిధుల కొరత ఉంటే తనతో చర్చించి, నివేదికలు తయారుచేసి పంపాలని అధికారులను ఆదేశించారు. ఇప్పుడు గుర్తించిన 37 బ్లాక్ స్పాట్లను పూర్తి చేసి తర్వాత జరగబోయే సమావేశంలోఫోటో ద్వారా చూపించాలని, ప్రతిరోజు దీనిని పర్యవేక్షించాలని డిటిసిని ఆదేశించారు. అలాగే మన జీవితం, మన కుటుంబ సభ్యుల జీవితం ఎంత ప్రాధాన్యతో, అదేవిధంగా ప్రజల ప్రాణాలు ముఖ్యమని, యాక్సిడెంట్ అంటేనే అనుకోకుండా జరగడం , అదేవిధంగా ప్రమాదాన్ని దేనివల్ల నివారించొచ్చు అని గుర్తించి తగిన చర్యలు తీసుకోవడం మన బాధ్యతగా చూడాలని అధికారులకు సూచించారు. వివిధ బ్లాక్ స్పాట్ కు సంబంధించిన పనులను నిర్దేశించిన గడువు లోపల పూర్తి చేయాలని, లేకుంటే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అధికారులకు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ ఇలియాస్ భాష, డి.ఎస్.పి శ్రీనివాసరావు, డిటిసి వీర్రాజు, ఏపీఎస్ఆర్టీసీ ఆర్ఎం సుమంత్, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, డిసిహెచ్ఎస్ డా.పాల్ రవికుమార్, జిల్లా సర్వజన ఆస్పత్రి సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వరరావు, నగరపాలక సంస్థ అడిషనల్ మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్ రెడ్డి, ఎన్టీఆర్ వైద్య సేవ జిల్లా కోఆర్డినేటర్ డా.కిరణ్ కుమార్ రెడ్డి, ఆర్.అండ్.బి ఈఈ, నేషనల్ హైవే అధికారులు, ఆర్ డి టి కోఆర్డినేటర్, వివిధ శాఖల అధికారులు, ఎన్జీవోలు, తదితరులు పాల్గొన్నారు.

# 'ఫీజు పోరు'ను విజయవంతం చేయండి

**– వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి పిలుపు**

**– ఫిబ్రవరి 5న అనంతపురంలోని జెడ్పీ కార్యాలయం నుంచి ర్యాలీ**





**అనంతపురం, జనవరి 31 :** కూటమి ప్రభుత్వంలో అన్యాయానికి గురవుతున్న విద్యార్థులకు అండగా ఉండేందుకు ఫిబ్రవరి 5వ తేదీన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టనున్న 'ఫీజు పోరు'ను విజయవంతం చేయాలని వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం వైసీపీ జిల్లా కార్యాలయంలో ఆ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి 'ఫీజు పోరు'కు సంబంధించిన పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా అనంత మాట్లాడుతూ వైఎస్ జగన్మోహన్రెడ్డి సీఎంగా ఉన్న సమయంలో ప్రతి త్రైమాసికానికి ఒకసారి విద్యార్థుల ఫీజులను విడుదల చేసేవారని తెలిపారు. కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 8 నెలలు అవుతున్నా ఒక్క రూపాయి కూడా చెల్లించలేదన్నారు. గతంలో చంద్రబాబు ప్రభుత్వం రూ.1780 కోట్ల ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు పెట్టిపోతే వైఎస్ జగన్ సీఎం కాగానే ఆ బకాయిలను విడుదల చేసిన విషయాన్ని గుర్తు చేశారు. తాజాగా ఫీజులు చెల్లించాలని కళాశాలల యాజమాన్యాలు విద్యార్థులపై ఒత్తిడి తెస్తున్నారని తెలిపారు. లేకపోతే పరీక్షలకు సైతం అనుమతించేది లేదని తేల్చి చెబుతున్నారన్నారు. దీంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నట్లు చెప్పారు. కొన్ని చోట్ల ఫీజుల ఒత్తిడి తట్టుకోలేక ఆత్మహత్యలు చేసుకుంటున్న పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి తరుణంలోనే విద్యార్థులకు తోడుగా ఉండేందుకు 'ఫీజు పోరు' నిర్వహించనున్నట్లు చెప్పారు. రూ.3900 కోట్ల బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 5వ తేదీన ఉదయం 10.30 గంటలకు అనంతపురంలోని జెడ్పీ కార్యాలయం వద్ద నుంచి ర్యాలీ ప్రారంభమవుతుందన్నారు. సప్తగిరి సర్కిల్, సూర్య నగర్ మీదుగా కలెక్టరేట్ వరకు చేరుకుని జిల్లా కలెక్టర్కు వినతిపత్రం అందివ్వనున్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు 'ఫీజుపోరు'లో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## మత్స్య శాఖ ఆధ్వర్యంలో ఏలేరు జలాశయంలో చేప పిల్లల విడుదల



**కాకినాడ జిల్లా ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్** ఏలేశ్వరం ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన పథకం ద్వారా కాకినాడ జిల్లా ఏలేశ్వరం మండలం జడ్డంగి అన్నవరం గ్రామం వద్ద ఏలేరు జలాశయంలో మండల కమిటీ ఆధ్వర్యంలో సుమారు 1,38,600 కట్ల,రోహు, మృగాలా వంటి మేలు జాతి నాణ్యమైన చేప పిల్లలను ఎస్సీ, ఎస్టీలకు 60% సబ్సిడీతోను,బీసీలకు 40 శాతం సబ్సిడీతోను మండల స్థాయి కమిటీ ఆధ్వర్యంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా మత్స్యశాఖ అధికారి కె కరుణాకరరావు చేప పిల్లలను విడుదల చేసిన్ మాట్లాడుతూ రిజర్వాయరులో మత్స్య సంపదను పెంచుట ద్వారా లైసెన్సుడ్ మత్స్యకారులకు ప్రయోజనకరంగా ఉంటూ వారి జీవన ప్రమాణాలు పెంచుకొనుటకు తోడ్పడుతుందని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా మత్స్యకారులకు ఎన్ఎఫ్డిపి గుర్తింపు ప్రొవిజనల్ ధ్రువపత్రాలను పంపిణీ చేశారు. మండల అభివృద్ధి అధికారి కె.వి సూర్యనారాయణ మాట్లాడుతూ మత్స్యశాఖ తరపున అందించే అన్ని పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ముందంజ వేయాలని,అభివృద్ధి పథంలో నడవాలని మత్స్యకారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాకినాడ ఎఫ్ డి ఓ ఆర్ నూకరాజు,మత్స్య శాఖ ఇన్స్పెక్టర్ బి రాజేంద్రరావు,ఫీల్డ్ మాన్ కె సురేష్,గ్రామ మత్స్య సహాయకులు వి. శ్రీనుబాబు,జె అచ్చిరాజు,జె సునీత,ఎం మౌనిక,మత్స్య సహకార సంఘాల అధ్యక్షులు మరియు మత్స్యకారులు పాల్గొన్నారు

## పరిటాల శ్రీ రామ్ కు ఘన స్వాగతం పలికిన వాసవి ఆలయం బృందం

**ధర్మవరం జనవరి 31:** ధర్మవరం పట్టణంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆత్మార్పణ దినోత్సవ సందర్భంగా అమ్మవారి ప్రత్యేక పూజ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న పరిటాల శ్రీరామ్ కు ప్రధాన అర్చకులు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు సందా రాఘవ వాసవి మహిళా మండలి ఆర్య వైశ్య సోదర,సోదరీమణులు,పలు వురు పాల్గొన్నారు. ధర్మవరం ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు జూటూరు రమణయ్య,వాసవి మహిళా మండలి అధ్యక్షురాలు శ్రీ మతి పొలమడ రూపరాగిణి తదితరులు కలవల మహేష్,మాజీ అధ్యక్షులు కలవల మురళీ, కలవల రామ్ కుమార్,పాల్గొన్నారు. వాసవి అమ్మవారి కి ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు.

## వాసవీ మాత ఆశీస్సులు అనంత ప్రజలపై ఉండాలి

**పాతూరు, కొత్తూరు ఆలయాల్లో అమ్మవారికి పట్టు వస్త్రాల సమర్పణ**

**నగరంలో ఆర్యవైశ్యులకు ఇళ్లు, ఇంటి పట్టాలు ఇస్తామన్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్**

**అనంతపురం జనవరి 31:** కష్టపడి పని చేసే తత్వం, తెలివిగా వ్యాపారం చేసే సత్తా, సేవా కార్యక్రమాల్లో ముందు గుణం ఆర్యవైశ్యుల సొంతమని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. నగరంలో శుక్రవారం జరిగిన వాసవీమాత ఆత్మార్పణ దినోత్సవంలో ఆయన పాల్గొన్నారు. పాతూరు, కొత్తూరు అమ్మవారి శాలల్లో జరిగిన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆలయ మర్యాదలతో, పూర్ణకుంభాలతో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కి పండితులు, ఆలయ కమిటి సభ్యులు స్వాగతం పలికారు. రెండు ఆలయాల్లో అమ్మావార్లకు అధికారికంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పట్టు వస్త్రాలు సమర్పించారు. కొత్తూరులో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటితో పాటు ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొత్తూరు అమ్మవారి శాల నందు ఆర్వో వాటర్ ప్లాంట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ ఆర్యవైశ్యుల కుల దైవం అయిన వాసవీ మాత భౌతిక దేహాన్ని విడిచి భగవంతునితో ఐక్యమైన రోజునే వాసవీ మాత ఆత్మార్పణ దినోత్సవంగా జరుపుకుంటారన్నారు. అమ్మవారు భూమిని విడిచి వెళ్లే సమయంలో తాను ఆదిపరాశక్తి అవతారమని, స్త్రీల గౌరవాన్ని, ధర్మాన్ని కాపడటానికి వాసవీమాత అవతారంలో వచ్చారని పురాణాలు చెబుతున్నాయన్నారు. వాసవీ మాత సందేశాల్లో త్యాగం, శాంతి, కలిసి బతకడం వంటి కీలకమైన విలువలను నిలబెట్టేలా ఆర్య వైశ్యులు జీవిస్తున్నారన్నారు. వాసవీ మాత మనకు నేర్పించిన పాఠాలు ఎంతో గొప్పవని.. ప్రపంచంలో శాంతి స్థాపనకు ఉపయోగపడతాయన్నారు. అందకే వాసవీ మాత ఆత్మార్పణ దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చినట్టు గుర్తు చేశారు. ఇచ్చిన మాట ప్రకారం మొదటి హామీని నెరవేర్చినట్టు చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా పెనుగొండలో జరిగిన ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారన్నారు. ఆర్య వైశ్యులకు మొదటి నుంచి కష్టపడే తత్వం ఉందని, తెలివితేటలతో వ్యాపారాలు చేసి మిగిలిన వర్గాలకు సాయంగా ఉన్నారన్నారు. వారికి మోసం చేయడం తెలియదని.. సేవా కార్యక్రమాల్లో ముందుంటారన్నారు. త్వరలోనే ఆర్యవైశ్య కార్పొరేషన్ కు 140కోట్లు విడుదల చేస్తున్నామన్నారు. పేద ఆర్యవైశ్యులకు సబ్సిడీ రుణలు అందిస్తామన్నారు. ఎన్నికల ముందు హామీ ఇచ్చిన విధంగా ఆర్యవైశుల్యలకు నగరంలో స్థలాన్ని సేకరిస్తున్నామని తెలిపారు. వారికి త్వరలోనే ఇంటి పట్టాలతో పాటు ఇళ్లు కూడా నిర్మించి ఇస్తామని ఎమ్మెల్యే దగ్గుపాటి తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తూరు అమ్మవారి శాల ఆలయ కమిటీ సభ్యులు మచ్చా నర్సింహులు, మిట్ట ఆంజనేయులు, మనోజ్, సూర్య ప్రకాష్, తాటి మధు, కృష్ణం రఘు, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు రత్నమయ్య, పాతవూరు ఆలయ కమిటీ సభ్యులు చల్లా కృష్ణ రంగయ్య, గర్జాల నాగరాజు, పిన్ని నాగరత్నం, పద్మశాలి ఫెడరేషన్ అండ్ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల లక్ష్మీ నరసింహులు, వాల్మికి ఫెడరేషన్ డైరక్టర్ పి ఎల్ ఎన్ మూర్తి, రాయలసీమ బలిజ సంఘం యువజన జిల్లా అధ్యక్షుడు తొండపునాటి రమేష్, కార్పొరేటర్ బాబా, మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, శీన, టీడీపి నాయకుడు చెరుకుతోట పవన్ కుమార్ ఆర్యవైశ్యులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కుమారుడు పెళ్లి కి మెగాస్టార్ ఆహ్వానించిన ఎమ్మెల్యే నల్లమిల్లి

**తూర్పుగోదావరి జిల్లా జనవరి 31:** హైదరాబాద్ జూబ్లీహిల్స్ JRC కన్వెన్షన్ విస్పార్ వ్యాలీ లో ఫిబ్రవరి 8 వ తేదీన జరగబోయే అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మహాలక్ష్మి దంపతుల కుమారుడు యువ నాయకులు నల్లమిల్లి మనోజ్ రెడ్డి & ప్రముఖ పారిశ్రామికవేత్త ఆవుల శ్రీ గిరి ప్రకాష్ రెడ్డి సుమల దంపతుల కుమార్తె సుమేఘరెడ్డి ల వివాహ వేడుకకు హాజరు కావాలని హైదరాబాద్ లో మాజీ మంత్రి, మెగాస్టార్ కొణిదెల చిరంజీవి ని కోరుతూ శుభలేఖను అందించిన అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి,గోదావరి జిల్లాల జనసేన పార్టీ సమన్వయ కర్త రావాడ నాగు, MSN చౌదరి(సాయి).

# ఫిబ్రవరి 1 వతేది ఓంకారేశ్వర స్వామి ఆలయం వార్షికోత్సవ వేడుకలు!

**ధర్మవరం జనవరి 31:** ధర్మవరం నియోజకవర్గం బత్తలపల్లి లో ఎంతో మహిమ గల పుణ్యక్షేత్రం, భక్తుల కొంగుబంగారం, కోరిన కోర్కెలు తీర్చే దివ్యధామము, ఓంకారేశ్వర దేవాలయం. ఎన్నో వ్యయప్రయాసలకు ఓర్చి ఆలయ నిర్మాణం గావించి 1-02-25 తేదీకి 6 సంవత్సరాలు అయినందున 01-02-25 తేదీన 6 వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించాలని అలయకమిటి తీర్మానించింది. శివుని ప్రత్యేక పర్వదినాలలో మన ఆలయంలో అనేక విశిష్టమైన విశేషమైన పూజలు అంగరంగ వైభవంగా జరపడం ఆనవాయితీ..... అలాగే ఈ వార్షికోత్సవం లో క్రింది ఉత్సవాలు కన్నులపండుగగా జరుపుకోబోతున్నాము..... ఉదయం 6 గం'కు స్వామివారికి రుద్రాభిషేకం... మహా మంగళహారతి ... ఉదయం10:30 గం' నుండి స్వామివారి కల్యాణత్సవం .... మధ్యాహ్నం1:00 గం'కు అన్నదాన కార్యక్రమం సాయంత్రం 5 గంటల నుండి గ్రామోత్సవం..నిర్వహించబడును. భక్తులు ఎవరైనా రుద్రాభిషేకం గానీ కల్యాణోత్సవం గానీ జరిపించాలని అనుకుంటే వివరాలకోసం ఆలయ సిబ్బందిని సంప్రదించాలని కోరుతున్నాము. అలాగే బ్రహ్మకుమారీ వారి అధ్వర్యంలో.. మన గుడి వద్ద 31-01-25 సాయంత్రం



నుండి 1-02-25 సాయంత్రం వరకు ద్వాదశ జ్యోతిర్లింగాలు ప్రదర్శన అత్యంత భక్తి ప్రపత్తులతో, ఆకర్షణీయంగా ఏర్పాటు చేయడం జరుగుతుంది. కావున భక్తులు వేలాది గా తరలి వచ్చి ద్వాదశ జ్యోతిర్లింగాలు, విజయ లక్ష్మీ గణపతి స్వామిని, మహిమాన్విత మాత, ఆతల్లి లలిత త్రిపుర సుందరీ దేవిని, శ్రీ ఓంకారేశ్వర స్వామిని, శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని, దర్శించి, స్వామి వార్ల కృపాకటాక్షములు పొందాలని భక్త జనులు మరియు ప్రజలందరిని కోరుకుంటూ, శ్రీ కోటి సూర్య ప్రకాష్



బాబు . భక్తులకు విజ్ఞప్తి చేశారు. ఆలయ శాశ్వత ధర్మకర్త గా ఆయన ఈ సేవలు అందిస్తున్నారు. శ్రీ లలితా త్రిపుర సుందరీ సమేత ఓంకారేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు

# పిల్లలను గర్భిణీలను జాగ్రత్తగా చూసుకోవాలి

అంగన్వాడీ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే పరిటాల సునీతలి

పాలు, గుడ్లు, పౌష్టికాహారాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే

ఎక్కడా నిర్లక్ష్యం వహించవద్దన్న ఎమ్మెల్యే సునీత

**అనంతపురం జనవరి 31:** అనంతపురం జిల్లా రాప్తాదు నియోజకవర్గం లోని రాప్తాదు మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రాన్ని రాప్తాదు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆకస్మికంగా తనిఖీ చేశారు. మండలంలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్న నేపథ్యంలో ఆమె రాప్తాదులోని అంగన్వాడీ కేంద్రానికి వెళ్లారు. అక్కడ పిల్లలు ఎంత మంది ఉన్నారు.. ఎంత మంది హాజరయ్యారన్నది ఆరా తీశారు. అంగన్వాడీ కేంద్రం పరిధిలో గర్భిణీలు, బాలింతలు ఎంత మంది ఉన్నారు.. వారికి క్రమం తప్పకుండా పౌష్టికాహారం



అందిస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. పాలు, గుడ్లు, పౌష్టికాహారం నాణ్యతను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లలు, గర్భిణీలు, బాలింతలకు అందాల్సినవి క్రమం తప్పకుండా



అందించాలన్నారు. ఎక్కడైనా నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవన్నారు. బాలింతలు, గర్భిణీలు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఎప్పటికప్పుడు అవగాహన కల్పించాలని ఎమ్మెల్యే సునీత సూచించారు..

## ఫిబ్రవరి 5న వైయస్సార్‌సీపీ 'ఫీజు పోరు'నిరసన కార్యక్రమం!

కేతిరెడ్డి కార్యాలయంలో పోస్టర్ ఆవిష్కరణ!





ooooooooo**ధర్మవరం జనవరి 31:** రాష్ట్రంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల విడుదల కోసం ఫిబ్రవరి 5న తలపెట్టిన 'ఫీజు పోరు' కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట రామిరెడ్డి తన కార్యాలయంలో శుక్రవారం ఆవిష్కరించారు. కూటమి ప్రభుత్వం విద్యార్థులకు సకాలంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ చేయకపోవడంతో రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారని, ఫిబ్రవరి 5న రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టర్లకు డిమాండ్ పత్రాలు విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి వైయస్ఆర్‌సీపీ ఆందోళన ఇప్పటి వరకు రూ.3900 కోట్ల ఫీజులు, స్కాలర్‌షిప్స్ బకాయి ఫీజులు చెల్లించక పోవడంతో విద్యార్థులకు ఇబ్బందులు విద్యార్థులను నానా ఇక్కట్లకు గురి చేస్తున్న విద్యా సంస్థలు విద్యార్థుల జీవితాలతో కూటమి ప్రభుత్వం చెలగాటం దీన్ని వైయస్సార్‌సీపీ ఏ మాత్రం సహించబోదు. పిల్లలకు న్యాయం జరిగే వరకు తమ పార్టీ పోరాడుతుందని కేతిరెడ్డి తెలిపారు.

## వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం డైరీ ఆవిష్కరణ



**విజయవాడ జనవరి 31:** విజయవాడ ఇరిగేషన్ గెస్ట్ హౌస్ లో గౌరవ వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు గారు ఆంధ్రప్రదేశ్ ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం -2025 డైరీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో కొనసాగుతున్న హైస్కూల్ ప్లస్ లను యధా విధిగా కొనసాగించాలని,కూటమి ప్రభుత్వం వచ్చాక కాలేజీ బ్యాగ్, నోట్ పుస్తకాలు, మధ్యాహ్న భోజనం కల్పించారు. హైస్కూల్ ప్లస్ లో చదువుతున్న పేద విద్యార్థులకు ఎంతో మేలు చేసిన ప్రభుత్వం ఇదేవిధంగా కొనసాగిస్తూ, ల్యాబ్ సౌకర్యం,ఉచిత యూనిఫాం అందజేస్తారని ఈసందర్భంగా వినతి పత్రం సమర్పించారు.

## తిరుమల నాలుగు మాడ వీధుల్లో టిటిడి ఛైర్మన్ పరిశీలన





**తిరుమల జనవరి 31:** ఫిబ్రవరి 4న రథసప్తమి సందర్భంగా తిరుమల మాడ వీధుల్లో జరుగుతున్న ఏర్పాట్లను టిటిడి పాలకమండలి సభ్యులు, టిటిడి ఈవో జె శ్యామల రావు, అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి, ఇంఛార్జి సివిఎస్వో మణికంత చందోలుతో కలిసి శుక్రవారం సాయంత్రం ఛైర్మన్ పరిశీలించారు. తిరుమల మాడ వీధుల్లో భక్తుల సౌకర్యార్థం వేసిన చలువ పందిళ్లను, గ్యాలరీల్లోకి భక్తుల ప్రవేశం, నిష్క్రమణ, అత్యవసర గేట్లను, భక్తులు నడిచే సమయంలో వేడి లేకుండా వైట్ పెయింట్ తదితర ఏర్పాట్లను పరిశీలించారు. గ్యాలరీలలోని భక్తులకు ఎప్పటికప్పుడు పబ్లిక్ అడ్రెస్ సిస్టమ్ ద్వారా సమాచారం చేరవేసేలా ప్రకటనలు ఇవ్వాలని అధికారులకు సూచించారు. భక్తులు గ్యాలరీలోకి ప్రవేశించాక వారికి కావాల్సిన అన్నప్రసాదాలు, తాగునీరు, మజ్జిగ తదితర సౌకర్యాలను క్రమం తప్పకుండా అందించాలని కోరారు. గత అనుభవాల దృష్ట్యా భక్తులు సౌకర్యవంతంగా శ్రీవారి వాహన సేవలను వీక్షించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. తొలుత వాహన మండపానికి చేరుకున్న టిటిడి ఛైర్మన్, పాలక మండలి సభ్యులు, టిటిడి ఈవో, అదనపు ఈవో, తిరుపతి జేఈవో, ఇంఛార్జి సివిఎస్వో, టిటిడి అధికారులు నాలుగు మాడ వీధుల్లో కలియ తిరిగారు. ఈ తణిఖీల్లో టీటీడీ బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ, ఎమ్మెస్ రాజు, భాను ప్రకాష్ రెడ్డి, శ్రీమతి పనబాక లక్ష్మి, ఆనంద్ సాయి, శాంతారామ్, నన్నపనేని సదాశివరావు, నరేష్, శ్రీ నర్సీ రెడ్డి, టీటీడీ ఈవో జె.శ్యామలరావు, అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి, జేఈవో శ్రీ వీరబ్రహ్మం, సీవీఎస్వో మణికంత చందోలు, సీఈ సత్యనారాయణ ఇతర అధికారులు పాల్గొన్నారు.

## కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్, టైమ్ స్కేల్ ఉద్యోగులను రెగ్యులర్ చేయండి

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ కు విజ్ఞప్తి చేసిన పోతుల నాగరాజు



**విజయవాడ జనవరి 31:** రాష్ట్రములో అనేక సంవత్సరాలనుండి వివిధ ప్రభుత్వ శాఖలలో ఉన్నత చదువులు చదివి అన్ని విధాల అర్హత కలిగిన వేలాది మంది కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్, టైమ్ స్కేల్ ఉద్యోగులుగా పని చేస్తున్నారు. వారిని వెంటనే రెగ్యులర్ చేయాలని రిజర్వేషన్ పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు పోతుల నాగరాజు కోరారు. వారి సేవలను ప్రభుత్వం అన్ని రకాల ఉపయోగించు కోవడం జరుగుతుంది. కానీ పని విధానం లో రెగ్యులర్ ఉద్యోగుల తో సమానంగా చేస్తున్నా, వారికీ ఎలాంటి ఉద్యోగ భద్రత లేకపోతే భవిష్యత్తు ఎలా అని ఒక రకమైన మానసిక రుగ్మతకు లోను అవుతున్నారు. అని పోతుల నాగరాజు ఆవేదన వ్యక్తం చేశారు ఈ విధానంలో పని చేస్తూ అనేకమంది ప్రాణాలు కూడా కోల్పోయిన సందర్భం కూడా ఉంది. ఇలాంటి తరుణంలో ఆ కుటుంబాలు రోడ్ల మీద పడుతున్నాయ్. ఇది చాలా బాధాకరం ఎందుకంటె అన్ని అర్హతలు ఉండి ప్రభుత్వ ఉద్యోగుల తో పాటు సేవలు అందిస్తూ ఉన్న కూడా వారి కుటుంబాల కు గాని వారికీ గాని ఈ విధానం లో అనేక ఇబ్బందులు పడుతున్న సందర్భంలో రాష్ట్ర ప్రభుత్వం వారి సేవలను గుర్తించి మానవత్వం తో వారి ఉద్యోగాలను రెగ్యులర్ చేయాలని మిమ్మల్ని రిజర్వేషన్ల పరిరక్షణ సమితి వ్యవస్థాపకులు పోతుల నాగరాజు విన్నపం చేస్తున్నారు. కాంట్రాక్ట్, అవుట్, సోర్సింగ్ ఉద్యోగుల బాధలను అర్థం చేసుకొని,వారిని రెగ్యులర్ ఉద్యోగుల గా ప్రభుత్వం పరిగణలోకి తీసుకొని GO ఇవ్వాలని కోరుకుంటూ..

## బిజెపి లో చేరిన పెద్ద లింగమయ్య,చిన్న లింగమయ్య...



**ధర్మవరం జనవరి 31:** ధర్మవరం శాంతినగర్ 4వ వార్డ్ లోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బోయ పెద్ద లింగమయ్య, చిన్న లింగమయ్య మరియు వారి అనుచరులతో కలిసి బిజెపి పార్టీలో చేరారు. వీరిని సత్య సాయి జిల్లా బిజెపి అధ్యక్షులు జి.యమ్. శేఖర్ అనంతపురం మాజీ జిల్లా అధ్యక్షులు సంధి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి మరియు మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ కగ్గోలు హరీష్ బాబు ఆధ్వర్యంలో . బిజెపి పార్టీ కండువా వేసి వారిని పార్టీలోకి స్వాగతించారు. ఈ సమావేశంలో మంత్రి, నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు,డోలా రాజారెడ్డి వీరిని అభినందించారు. తెలిపారు. భవిష్యత్తులో ధర్మవరం నియోజకవర్గం అభివృద్ధి ధ్యేయం గా అందరూ కృషి చేయాలని వారు పిలుపు నిచ్చారు ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్ స్వామి, అనంతపురం మాజీ జిల్లా అధ్యక్షులు సంధి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మంత్రి కార్యాలయ సిబ్బంది, అంబటి సతీష్, ధర్మవరం పట్టణ అధ్యక్షులు జింక చంద్ర, సాకే ఓబులేసు ,డోల రాజారెడ్డి,డి వి శ్యామ్ రావు రూరల్ అధ్యక్షులు గోట్లురు చంద్ర, బిజెపి నాయకురాలు లీలావతి, బిజెపి నాయకులు కృష్ణాపురం జమీర్ అహ్మద్, కృష్ణాపురం షాహిన్నా అహ్మద్, అంగజల రాజు మరియు బిజెపి సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## హనుమద్ క్షేత్రాన్ని పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దుతాం

-ఎమ్మెల్యే పరిటాల సునీత, ఎంపీ అంబికా



**రాప్తాదు, జనవరి 31:** మండలంలోని హంపాపురం సమీపంలో ఉన్న మౌనగిరి హనుమద్ క్షేత్రాన్ని పర్యాటక క్షేత్రంగా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే పరిటాల సునీత, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ అన్నారు. గురువారం దక్షిణ భారతదేశంలోనే 39 అడుగుల ఎత్తైన ఏకశిలా ఆంజనేయ స్వామి విగ్రహం ఎదురుగా రూ.20లక్షల నిధులతో సీసీ రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే సునీతతోపాటు ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ దంపతులు సాంప్రదాయబద్ధంగా శుక్రవారం ఈశ్వరయ్య స్వామి, మధుతో కలిసి భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. అనంతరం వారు మౌనగిరి ఆంజనేయస్వామిని దర్శించుకున్న ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో కన్వీనర్ పంపు కొండప్ప, ప్రధాన కార్యదర్శి దగ్గుబాటి శీనా, ఎంపీటీసీ మోదుపల్లి రవి, నంబూరు రమణ, ఫీల్డ్ అసిస్టెంట్ నంబూరి మధు, ప్రతాప్, యోగేంద్ర, అధికారులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తొక్కిసలాటలో గాయపడ్డ బాధితురాలికి పరిహారం పంపిణీ



**తిరుమల జనవరి 31:** తిరుపతిలో జనవరి 8న జరిగిన తొక్కిసలాట ఘటనలో గాయపడిన భక్తుడికి టిటిడి ఛైర్మన్ బీఆర్ నాయుడు, కొంతమంది బోర్డు సభ్యులు పరిహారాన్ని శుక్రవారం అందించారు. కడప జిల్లా వీరపనాయనపల్లి మండలం, సర్వరాజుపేట కాలనీకి చెందిన బాధితురాలు శ్రీమతి జి. శైలజకు రూ. 2 లక్షల డిడిని పంపిణీ చేశారు. తిరుమలలోని ఛైర్మన్ క్యాంప్ కార్యాలయంలో బాధితురాలికి ఛైర్మన్ బిఆర్ నాయుడు, బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ, శాంతారాం డిడిని అందజేశారు.

## టిటిడి అన్నప్రసాదం ట్రస్ట్ కు రూ. కోటి విరాళం



**తిరుమల జనవరి 31:** చెన్నైకి చెందిన సంసార్ క్యాపిటల్ కంపెనీ ఎండీ & సీఈఓ వెంకటేష్ కన్నపన్ టీటీడీ ఎస్వీ అన్నప్రసాదం ట్రస్ట్ కు రూ. కోటి టిటిడి అన్నప్రసాదం ట్రస్ట్ కు శుక్రవారం విరాళాన్ని అందజేశారు. ఈ మేరకు డొనేషన్ డిడిని శ్రీవారి ఆలయంలోని రంగనాయకుల మండపంలో అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరికి దాత అందజేశారు.

# జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో ఘనంగా సాయుధ బలగాల డీ-మొబిలైజేషన్ పరేడ్

**ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**




**భద్రాద్రి :** హేమచంద్రాపురం నందు గల జిల్లా పోలీసు హెడ్క్వార్టర్స్ లో 15 రోజుల పాటు సాగిన జిల్లా అర్మడ్ రిజర్వ్ సిబ్బంది మొబిలైజేషన్ ముగింపు కార్యక్రమంలో జిల్లాఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా జిల్లా అర్మడ్ సిబ్బంది నుండి ఎస్పీ గౌరవ వందనాన్ని స్వీకరించారు.05 ప్లటూన్లతో ఏర్పాటు చేసిన ఈ పరేడ్ నకు అడ్మిన్ ఆర్ఐ లాల్ బాబు ప్లటూన్ కమాండెర్ గా వ్యవహరించారు.పదిహేను రోజుల పాటు జరిగిన ఈ కార్యక్రమంలో ఇండోర్,ఔట్డోర్,ఫైరింగ్ ప్రాక్టీస్ లలో సిబ్బంది అంతా ఉత్సాహంగా పాల్గొన్నారని ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ ఎస్పీకి వివరించారు.అనంతరం ఎస్పీ మట్లాడుతూ పోలీసుశాఖలో పనిచేసే ప్రతి ఒక్కరూ క్రమశిక్షణ కలిగి ఉండాలని,భాద్యతగా తమ విధులను నిర్వర్తిస్తూ ప్రజలకు సేవలందించాలని సూచించారు.ఈ మొబిలైజేషన్ కార్యక్రమం ద్వారా శారీరక దృడత్వంతో పాటు మానసిక ఉల్లాసం కూడా లభిస్తుందని అన్నారు.అద్భుతంగా చేసిన పరేడ్ ను చూస్తే తమ శిక్షణ రోజులు గుర్తొస్తున్నాయని తెలిపారు.అనంతరం అక్కడ పాల్గొన్న అధికారులు,సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు.వెంటనే అట్టి సమస్యల పరిష్కారం కోసం చర్యలు చేపడతామని తెలియజేశారు. నిరంతరం విధులలో ఉండే పోలీసు అధికారులు,సిబ్బందికి వ్యక్తిగత, కుటుంబపరమైన,శాఖాపరమైన సమస్యలను పరిష్కరించేందుకు ఎల్లపుడూ ముందుంటామని వివరించారు. ఈ డీ–మొబిలైజేషన్ పరేడ్ కార్యక్రమాన్ని సుందరంగా ఏర్పాటుచేసిన అధికారులను అభినందించారు. పోలీస్ శాఖలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన పోలీసు అధికారులు, సిబ్బందికి మెడల్స్ అందజేసిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

పోలీసు శాఖలో పనిచేస్తూ విశిష్ట సేవలందించిన పోలీస్ అధికారులు సిబ్బందికి ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన జిల్లాకు చెందిన 260 మందికి శుక్రవారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ మెడల్స్ ను అందజేశారు.పోలీసు శాఖలో వారి సేవలకు గాను విభాగాల వారీగా కఠిన సేవా,ఉత్తమ సేవా,సేవా పతకాలతో పాటు యాంత్రిక్ సురక్షా సేవా పతకాలను జిల్లా పోలీస్ హెడ్క్వార్టర్స్ పేరెడ్ మైదానం నందు అందించడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ క్రమశిక్షణ,నిబద్ధతతో పనిచేసే పోలీసు అధికారులు,సిబ్బందికి ఎప్పటికైనా గుర్తింపు లభిస్తుందని అన్నారు.ప్రజలకు ప్రత్యక్షంగా సేవలు అందించడంలో పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు.ఈ పతకాలు సాధించిన వారికి ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు.ప్రజలలో పోలీస్ శాఖపై నమ్మకాన్ని మరింత పెంచే విధంగా పోలీసు అధికారులు,సిబ్బంది భాద్యతగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ,ఎస్బీ సిఐలు నాగరాజు,శ్రీనివాస్ అడ్మిన్ ఆర్ఐ లాల్ బాబు,హోంగార్డ్స్ ఆర్ఐ నరసింహారావు,ఎంటిఓ సుధాకర్,వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు, ఇతర అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని కాంగ్రెస్ పార్టీ కొత్త డ్రామా



**నర్సంపేట :** గ్రామ సభల్లో ప్రకటించిన ఏ ఒక్క పథకం అధికారికంగా ప్రకటించలేదని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి విమర్శించాడు.శుక్రవారం నర్సంపేటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పెద్ది మాట్లాడుతూ, నియోజకవర్గం లోని 179 గ్రామ పంచాయతీ లకు 6 గ్రామ పంచాయతీల్లో మాత్రమే లబ్ధిదారులను ప్రకటించారని, మిగతా గ్రామాల ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయలేదా అని ప్రశ్నించారు. ప్రభుత్వం ప్రకటించిన ప్రొసీడింగులు చూస్తుంటే నవ్వుకునే పరిస్థితి ఏర్పడిందని వ్యాంగంగా మాట్లాడారు. 420 రోజులు దాటినా ఆరు గ్యారంటీలు అమలు కాలేదని, ప్రభుత్వ పనితీరు వల్ల అధికారులు తిట్లు తినే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. అభివృద్ధి కుంటుపడడంతో కాంగ్రెస్ పార్టీకి ఓట్లు పడని పరిస్థితి లేదన్నారు. గతంలో ఎమ్మెల్యే గా గెలిచి తర్వాత ఓడిపోతే గెలిచి ఎమ్మెల్యే పెండింగ్ పనులు పూర్తి చేసి బిల్లులు ఇప్పించే వారని, ఇప్పుడు ఆపరిస్థితి లేదన్నారు. గతంలో తెచ్చిన పనులను పక్కన పెట్టి మీరు తీసుకొచ్చిన పనులకు వెంటనే నిధులు ఎలా మంజూరు అవుతున్నాయని ప్రశ్నించ్చాడు.స్పేషల్ దేవలప్ మెంట్ ఫండ్ ఎస్.డి.ఎఫ్, కింద గతం లో నేను ఎంఎల్ఏ గా జివో 369,384, 452 లద్వారా 53కోట్ల 17 లక్షల నిధులు తీసుకువచ్చానాన్నారు.650 పైచిలుకు పనులకు గాను 360 పైగాపనులు పూర్తి చేశామని,గతంలో తెచ్చిన నిధుల పనుల పురోగతిలో ఉన్నా రిటర్న్ చేశారని ఆవేదన వ్యక్తం చేశాడు.గతంలో ఉన్నటువంటి ప్రొసీడింగ్ పనులు పురోగతి ఉన్నప్పటికి, కొత్తగా నిధులు కేటాయించి ప్రొసీడింగులు తెచ్చుకున్నారని విమర్శించాడు.గతంలో పనిచేసిన కంట్రాక్టరు పరిస్థితి ఎంటిని,వారికి కుటుంబాలు లేవా అన్నాడు.గతంలో పనిచేసిన 70 శాతం పనులకు మళ్ళీ నూతనంగా 10 కోట్ల నిధులు మంజూరు చేసి ప్రొసిడింగ్ ఎలా తెచ్చారని అన్నారు.గతం లో ఎప్పుడైన ఒకరిపై మరొకరు విమర్శలు, అభివృద్ధి పనులను అడ్డుకునే సంస్కృతి ఉందాని ప్రశ్నించ్చాడు. పార్టీలకతీతంగా గతం లో మీ పార్టీ నాయకులకు కాంట్రాక్టు పనులు ఇవ్వలేదా అన్నాడు.ఆర్నెల్ల ముందు మంజూరైన పనులకు పురోగతి లేదని,15రోజుల్లో పెట్టిన పనులకు మంజూరు ఎలా వచ్చిందని ప్రశ్నించ్చాడు.బాధ్యత గా వ్యవహరించని అధికారులకు ఇబ్బందులు తప్పవన్నాడు.వ్యవసాయ యాంత్రికరణ కోసం తెచ్చిన 60 కోట్ల రూపాయల నిధులను ల్యాప్స్ చేసి, రాష్ట్ర వ్యాప్తంగా ఆవే నిధులతో టెండర్లు పిలవడం విడ్డురంగా ఉండదాన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్.ఎస్.ఎస్,రాష్ట్ర మాజీ డైరెక్టర్ రాయిడి రవీందర్ రెడ్డి, జిల్లా నాయకులు డాక్టర్ లెక్కల విద్యాసాగర్ రెడ్డి, బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు గోనే యువరాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి వేనుముద్దల శ్రీధర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్స్ మండల శ్రీనివాస్, బండి రమేష్, పెండెం వెంకటేశ్వర్లు,గంప రాజేశ్వర్, పట్టణ ఉపాధ్యక్షులు పెండ్యాల యాదగిరి, పట్టణ యూత్ ఉపాధ్యక్షులు పైసా ప్రవీణ్ పట్టణ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## కుటుంబ తీసుకొన్న నిర్ణయం వల్ల ఇద్దరికీ చూపు



సెంటినరీకాలనీలో నివాసం ఉండే మాదారపు కేశవరావు కూతురు మదారపు మమత సంస్కరణ సభ వారి సగృహంలో లైన్స్ క్లబ్ ఆఫ్ సెంటనరీ కాలనీ మరియు సదాశయఫౌండేషన్ వారి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. కార్యక్రమనికి విచ్చేసిన లయన్స్ ఆఫ్ సెంటినరీకాలనీ డైరెక్టర్స్ తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి, మాజి జెడ్పిటిసి గంట వెంకటరమణారెడ్డి మరియు సదాశయ ఫౌండేషన్ తరుపున నూక రమేష్, కొండ సమ్మయ్య హాజరై మాట్లాడుతూ కేశవరావు గారు తమ కూతురు తమ నుండి భౌతికంగా దూరమైన చూపు ఇద్దరు అందులకు చూపు ప్రసాదించి ప్రపంచాన్ని చూసేలా చేయడానికి వారు బాధలో ఉండి కూడా గొప్పగా ఆలోచించి తీసుకున్న నిర్ణయం చాలా గొప్పదని, దీనికి సహకరించిన కుటుంబ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రావణ్ కుమార్ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి వారు పంపిన అభినందన పత్రాన్ని కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఉపాధ్యక్షులు కళాధర్ రెడ్డి, సభ్యులు అల్లంకి రామారావు,సత్య రెడ్డి,మేకల మారుతి యాదవ్ మరియు పాశం శ్రీనివాస్ రెడ్డి, సంతోష్ ,రాజశేఖర్ రెడ్డి , అరెండ ప్రకాష్, సురేందర్ రావు,శ్రీకాంత్ రావు, బుడిగే క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

# ఎట్టకేలకు పోలీసులకు చిక్కిన గుర్రం విజయలక్ష్మి

**హైదరాబాద్ :** ప్రభుత్వ భూములు కబ్జా చేయడం, అక్రమ నిర్మాణాలు చేపట్టడం, తప్పుడు డాక్యుమెంట్స్‌తో అమాయకులకు అంటగట్టడం.. ఇదీ ఆ లేడీ రియల్టర్ స్టైల్.. అలా.. అక్రమంగా విల్లాలు కట్టి ఏకంగా రూ.300 కోట్ల మోసానికి తెరలేపిన శ్రీలక్ష్మి కన్‌స్ట్రక్షన్స్ యాజమాని గుర్రం విజయలక్ష్మిని దుండిగల్ పోలీసులు ఎట్టకేలకు అరెస్టు చేశారు. అక్రమ లేఅవుట్స్‌తో ప్రజలను మోసంచేసి కోట్ల రూపాయలు దోచేసిన రియల్టర్ గుర్రం విజయలక్ష్మి శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ నుంచి విదేశాలకు పారిపోతుండగా దుండిగల్ పోలీసులు అరెస్ట్ చేశారు. అనంతరం కోర్టులో ప్రవేశపెట్టి.. రిమాండ్ కు తరలించారు.. దాంతో, తమకు న్యాయం చేయాలంటూ దుండిగల్ పోలీస్‌స్టేషన్‌కు క్యూకట్టారు బాధితులు.. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గుర్రం విజయలక్ష్మిపై దుండిగల్ పోలీస్‌స్టేషన్‌లో అనేక కేసులు ఉన్నాయి. నిజాంపేట బాలాజీనగర్‌కు చెందిన గుర్రం విజయలక్ష్మి (48) శ్రీలక్ష్మి కన్‌స్ట్రక్షన్స్, శ్రీలక్ష్మి మాగ్నస్ కన్‌స్ట్రక్షన్స్ అండ్, భావన జీఎల్‌సీ క్రిబ్స్ పేరుతో నిర్మాణ సంస్థను ప్రారంభించింది. ప్రభుత్వ భూములను కబ్జా చేయడం, అక్రమ నిర్మాణాలు చేపట్టడం, తప్పుడు డాక్యుమెంట్స్‌తో అమాయకులకు అంటగట్టడం.. ప్రశ్నిస్తే బెదిరించడం.. గుర్రం విజయలక్ష్మి మోసాల స్టైల్. ఇలా.. దాదాపు రూ.300 కోట్ల వరకు మోసం చేసింది..లక్ష్మీ శ్రీనివాస్ కన్‌స్ట్రక్షన్స్ పేరుతో దుండిగల్ మల్లంపేటలో విల్లాలు నిర్మించిన గుర్రం విజయలక్ష్మి.. ఎంతోమంది అమాయకులను ముంచేసింది. అయితే, ఆమె ఆటలు హైడ్రా రాకముందు వరకూ సాగాయ్. ఎప్పుడైతే హైడ్రా వచ్చిందో.. గుర్రం విజయలక్ష్మి భూకబ్జాలు, అక్రమాలు ఒక్కొక్కటి బయటపడుతూ వచ్చాయి.. మల్లంపేట సర్వే నెంబర్ 170/3 నుంచి 170/5 వరకు అక్రమ విల్లాలు నిర్మించి ఆర్థిక నేరాలకు పాల్పడింది గుర్రం విజయలక్ష్మి. వీటిపై పెద్దఎత్తున ఫిర్యాదులు రావడంతో విచారణ జరిపిన 11 విల్లాలను కూల్చేసింది హైడ్రా. అప్పట్నుంచి పోలీసుల నుంచి తప్పించుకుని తిరుగుతోంది గుర్రం విజయలక్ష్మి.అయితే.. దుండిగల్ పోలీస్‌స్టేషన్‌లో విజయలక్ష్మిపై 2021–2024 మధ్య 7 కేసులు నమోదయ్యాయని పోలీసులు తెలిపారు. ఈ క్రమంలోనే.. బుధవారం అర్ధరాత్రి విదేశాలకు పారిపోయేందుకు ప్రయత్నించగా.. పాస్‌పోర్టు, వీసా తనిఖీ సమయంలో లుక్అవుట్ నోటీసు ఉన్నట్లు గుర్తించిన ఇమ్మిగ్రేషన్ అధికారులు దుండిగల్ పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో పోలీసులు అక్కడికి చేరుకుని అరెస్టు చేశారు.. ఈ క్రమంలో నిందితురాలు గుండెపోట్లు వచ్చినట్లు నటించిందని పోలీసులు తెలిపారు. కాగా.. లేడీ రియల్టర్ పట్టుబడటంతో తమకు న్యాయం చేయాలంటూ పోలీసులను వేడుకుంటున్నారు బాధితులు..

## విద్యార్థులకు ఉపాధి అవకాశాలు ఇంకా మెరుగవుతాయి

**యూఎస్ కాన్సులేట్ పొలిటికల్ అండ్ ఎకనామిక్ అడ్వైజర్ ఫ్రాంక్ టెలుటో**

**హైదరాబాద్ :** అమెరికా యూనివర్సిటీలలో విద్యను అభ్యసిస్తున్న, విద్యను అభ్యసించాలనుకుంటున్న విద్యార్థులకు భవిష్యత్తులో మరిన్ని ఉపాధి అవకాశాలు పెరుగుతాయని యుఎస్ కాన్సులేట్ పొలిటికల్ అండ్ ఎకనామిక్ అడ్వైజర్ ఫ్రాంక్ టెలుటో అన్నారు. బంజారా హిల్స్ లోని హయత్ ప్లేస్ హోటల్లో గ్లోబల్ ట్రీ సంస్థ ఆధ్వర్యంలో అమెరికా ఎడ్యుకేషన్ ఫెయిర్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఫ్రాంక్ మాట్లాడుతూ విద్యార్థులకు ట్రంప్ అధ్యక్షుడిగా వచ్చిన తర్వాత కొత్తగా వచ్చిన నిబంధనలు ఏమీ లేవని పాత నిబంధనలు అమలు చేస్తున్నారని అన్నారు. విద్యార్థులకు క్యాంపస్ లోపల వచ్చే పార్ట్ టైం ఉద్యోగాలు లీగల్ అని, క్యాంపస్ బయట చేసే ఉద్యోగాలు లీగల్ కాదని ఈ నిబంధనను మాత్రమే కఠిన తరం చేస్తున్నారని అన్నారు.విద్యార్థులకు సంబంధించిన ఎఫ్ఎన్, ఓపీటీ, సీపీటీ వంటి రూల్స్ ఏవీ మారలేదని తెలిపారు. గ్లోబల్ ట్రీ ఫౌండర్ శుభకర్ మాట్లాడుతూ అమెరికా యూనివర్సిటీలలో చదువుకోవాలని విద్యార్థులు తొలిసారి వీసా ఇంటర్వ్యూలకు హాజరవుతున్న విద్యార్థులు కొన్ని మెళకువలు, కొంత సబ్జెక్ట్ నాలెడ్జ్తో వీసాలను సులభంగా పొందవచ్చునిన అన్నారు. వీసా పొందేందుకు అవసరమైన మెళకువలను కూడా ఆయన వివరించారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మేకిన్ అమెరికా నినాదం వల్ల వేలాది మంది మన విద్యార్థులకు సైతం ఉపాధి అవకాశాలు పెరుగుతాయని అన్నారు. ఈ సందర్భంగా వందకుపైగా ప్రఖ్యాత యూనివర్సిటీల ప్రతినిధులతో విద్యార్థుల సందేహాలు నివృత్తి చేస్తున్నట్లు గ్లోబల్ ట్రీ సీఈవో శ్రీకర్ తెలిపారు. ఏ యూనివర్సిటీల్లో స్కాలర్షిష్ప ఇస్తున్నారో, వసతులు, అందిస్తున్న కోర్సుల గురించి అవగాహన కల్పించినట్లు తెలిపారు.

## ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ ప్రాణాలు కాపాడుకోవాలి

**కలెక్టర్ పమేలా సత్పతి**

**ఎస్ఆర్ ఆర్ కాలేజీ నుంచి సర్కస్ గ్రౌండ్ వరకు హెల్మెట్ ర్యాలీ**

**ముగిసిన రోడ్డు భద్రత మాసోత్సవం**



**కరీంనగర్ :** వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ ప్రాణాలు కాపాడుకోవాలని కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. రోడ్డు భద్రత మాసోత్సవం ముగింపు కార్యక్రమంలో భాగంగా జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఎస్ఆర్ఆర్ కాలేజీ గ్రౌండ్ లో జెండా ఊపి హెల్మెట్ ర్యాలీని రోడ్ సేఫ్టీ చైర్ పర్సన్, కలెక్టర్ ప్రారంభించారు. అనంతరం గీతా భవన్ వద్ద ఉన్న సర్కస్ గ్రౌండ్ వరకు హెల్మెట్లు ధరించి బైక్ ర్యాలీ నిర్వహించారు. కలెక్టర్, ఇతర ఉన్నతాధికారులు హెల్మెట్ ధరించి బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్కస్ గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడారు. అతివేగంతో వాహనాలు నడిపి రోడ్డు ప్రమాదాల బారిన పడవద్దు అన్నారు. వాహనదారులు తమపై ఆధారపడిన కుటుంబ సభ్యులను గుర్తుకు తెచ్చుకోవాలన్నారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు ట్రాఫిక్ నిబంధనలపై ప్రతినెల అవగాహన కల్పించాలని రవాణా శాఖ అధికారులకు సూచించారు. ఇందుకు అవసరమైన సౌకర్యాలను కల్పిస్తామని పేర్కొన్నారు. అనంతరం సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో నగరపాలక కమిషనర్ చాహత్ బాజ్ పేయి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, డీటీసీ పురుషోత్తం, డీటీఓ శ్రీకాంత్ చక్రవర్తి, రాజన్న సిరిసిల్ల జిల్లా డీటీవో లక్ష్మణ్, ఎంవీఐలు రవికుమార్, వంశీధర్, ఏఎంవీఐలు హరిత యాదవ్, స్రవంతి, ఆర్టీసీ, ఎక్సైజ్ శాఖ, ట్రాన్స్ పోర్ట్ సిబ్బంది, కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ, సిబ్బంది, పలువురు వాహనదారులు, ఎన్ సీ సీ కేడేట్లు పాల్గొన్నారు.

## హైదరాబాద్ నుంచి బ్యాంకాక్ పుకేట్ కు డైరెక్టు ఫ్లైట్




**రంగారెడ్డి :** శంషాబాద్ విమానాశ్రయం నుండి బ్యాంకాక్ పుకేట్ విమానాశ్రయానికి నేరుగా విమాన సర్వీసులను ఎయిర్ ఇండియా ఎక్స్ ప్రెస్ శుక్రవారం ప్రారంభించింది. బుధ, శుక్ర, ఆదివారాల్లో వారానికి 3 ట్రిప్పుల చొప్పున హైదరాబాద్ నుండి పుకెట్ కు విమానాలను నడపనుంది. హైదరాబాద్‌తో అంతర్జాతీయ ప్రయాణాలను అనుసం ధానం చేయడమే లక్ష్యంగా పెట్టుకుంది. హైదరాబాద్ నుండి బ్యాంకాక్ లోని పుకెట్ కు విమాన సర్వీసులను ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని ఎయిర్పోర్ట్ సీఈవో ప్రదీప్ పాణికర్ కోరారు.

## గురుకుల పాఠశాలో అగ్ని ప్రమాదం

**కొమురంభీం ఆసిఫాబాద్ :** కాగజ్నగర్ పట్టణంలోని పెట్రోల్ పంపు సమీపంలోని జ్యోతి బాపులే బాలుర గురుకుల పాఠశాలలోని వంటశాలలో గ్యాస్ లీక్ కావడంతో మంటలు ఒక్కసారిగా చెలరేగాయి. సమాచారం అందుకోగానే ఫైర్ ఇంజన్ సంఘటనా స్థలానికి చేరుకుంది. మంటలను అదుపు చేసింది. అదృష్టవశాత్తు ఎటువంటి ప్రమాదం చోటుచేసుకోలేదు

## కేతేపల్లి ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్

**నల్గొండ :** నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కేతేపల్లి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం పరిశీలించారు. డాక్టర్లు, సిబ్బంది పనితీరు బాగుందని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అభినందించారు. ఆస్పత్రి ద్వారా నిర్వహిస్తున్న వైద్య సేవలపై ఆమె ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అర్చనతో ఆరా తీశారు. సాధారణ డెలివరీలు, మాతా, శిశు సంరక్షణ తదితర అన్ని అంశాల పట్ల ఆమె సంతృప్తి వ్యక్తం చేస్తూ.. ఆసుపత్రి వైద్యులు, సిబ్బందిని అభినందించారు. లేబర్ రూమ్ ను మరింత పటిష్టపరిచేందుకు చర్యలు తీసుకుంటామని, డ్రైనేజీ సమస్యను పరిష్కరిస్తామని, ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రానికి వచ్చే రహదారి వెంట లైట్లు ఏర్పాటు చేసేందుకు తక్షణమే ఆదేశాలు జారీ చేశారు. అనంతరం.. అంగన్వాడి కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేసి అంగన్వాడి కేంద్రం ద్వారా చిన్న పిల్లలకి అందిస్తున్న పౌష్టికాహారం, ఇతర బరువు తూచే యంత్రాలు, పిల్లల వివరాలు అన్నింటిని అడిగి తెలుసుకున్నారు.

# తేగలతో అద్భుత ఆరోగ్య ప్రయోజనాలు!



తేగల్లో ఏం పోషకాలు ఉంటాయి..? ఈ తేగల్ని మహిళలు తప్పనిసరిగా ఎందుకు తినాలి..? డయాబెటీస్ బాధితులు తేగలను తినొచ్చా..? తేగలు అతిగా తింటే ఏం జరుగుతుంది.. పెద్దలు తేగలు గురించి చెప్పే విషయాలు నిజమేనా...? తేగలకు సంబంధించిన అద్భుత ఆరోగ్య ప్రయోజనాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం. తేగల్లో విటమిన్ దీ, విటమిన్ జ అధికంగా ఉంటాయి. 100 గ్రాముల తేగల్లో 87 కిలో క్యాలరీలతో పాటు 77 గ్రాముల నీరు ఉంటుంది. ఇవి శరీరానికి రోగనిరోధక శక్తిని పెంచుతాయి. ఆస్టియోపోరోసిస్, నరాల సంబంధిత సమస్యలు, కీళ్ల నొప్పులను తగ్గించేందుకు ఇది సహాయపడుతుంది. తేగల్లో ఒమేగా-3 ఫ్యాటీ ఆసిడ్ ఎక్కువ మోతాదులో ఉండటం వల్ల శరీరంలో మంచి కొలెస్ట్రాల్ పెరుగుతుంది. ఇది గుండె జబ్బుల అవకాశాన్ని తగ్గిస్తుంది. అంతే కాకుండా.. ఇది శరీర కణాలను రక్షించడంతో పాటు శరీర అవయవాలకు రక్షణ కల్పిస్తుంది. తేగల్లో అధికంగా ఫైబర్ ఉండటం వల్ల రక్తంలో షుగర్ స్థాయిని నియంత్రించేందుకు సహాయపడుతుంది. దీని వల్ల మధుమేహ రోగులు దీనిని తినొచ్చు. అయితే దీనిలోని కొన్ని పోషకాలు ఇన్సులిన్ ఉత్పత్తిని పెంచుతాయి. అందువల్ల డాక్టర్ల సలహాతో లిమిటెడ్ గా మాత్రమే తీసుకోవడం మంచిది. తేగల్లో అధిక ఫైబర్ ఉండటం వల్ల జీర్ణవ్యవస్థకు మంచిది. ఇది మలబద్ధకాన్ని తొలగించడంతో పాటు కడుపులో పేరుకునే పురుగులను నివారించగలదు. అలాగే రక్తంలో కొలెస్ట్రాల్ పెరగకుండా అదుపు చేస్తుంది. తేగల్లో కాల్షియం ఎక్కువగా ఉండటం వల్ల ఇది ఎముకలకు, దంతాలకు బలాన్ని అందిస్తుంది. పిల్లలకు ఇది మేలైన ఆహారం. ఇది ఎముకల సమస్యలు, కండరాల నొప్పులను తగ్గించేందుకు సహాయపడుతుంది. దీనిలో మెగ్నీషియం కూడా ఉండటం వల్ల ఎముకల ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది.తేగలను ఉడకబెట్టి మెత్తగా చేసి బెల్లం లేదా చక్కెరతో కలిపి తీసుకోవడం వల్ల గర్భాశయం బలంగా అవుతుంది. కొబ్బరి పాలతో కలిపి తీసుకుంటే ఇంకా ఎక్కువ ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి.నీరసంగా ఉండే మహిళలు తేగలను ఎండబెట్టి పొడి చేసి బెల్లం లేదా తాటి సిరప్‌తో కలిపి తీసుకుంటే శక్తి వస్తుంది.ప్రసవం తర్వాత తేగలను తినడం వల్ల పోయిన పోషకాలు తిరిగి వస్తాయి. పైగా మొత్తం ఆరోగ్యం మెరుగుపడుతుంది. తేగలలో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి మహిళల్లో క్యాన్సర్ కణాలు పెరగకుండా నిరోధించడంలో సహాయపడతాయి. ఇందులో విటమిన్ ఎ, అమైనో ఆమ్లాలు, ప్రోటీన్లు ఉంటాయి. ఇవి క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గిస్తాయి. 40 ఏళ్లు పైబడిన మహిళలు తరచుగా ఐరన్ లోపంతో బాధపడుతుంటారు. ఇది రుతుక్రమం ఆగిపోయే సంబంధిత ఆరోగ్య సమస్యలకు కారణమవుతుంది. తేగలను ఎర్ర రక్త కణాల ఉత్పత్తిని పెంచడానికి, సరైన రక్త ప్రసరణను నిర్ధారించడానికి, శరీరానికి ఆక్సిజన్ అందించడానికి సహాయపడుతుంది.

# శొంఠి వాడకంతో అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు



శొంఠి పొడిలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు ఇమ్యూనిటీ పెంచడంతో పాటుగా నొప్పులు, వాపులు నుండి ఉపశమనం కలిగిస్తాయి. శొంఠి పొడిని అన్నంలో కూడా కలుపుకొని తినవచ్చు. ఇందుకోసం ముందుగా శొంఠిని వేయించుకోవాలి. ఆ తర్వాత కొద్దిగా జీలకర్ర, మెంతులు, వాము, ధనియాలు వేయించుకొని. అన్ని కలిపి మిక్సీలో పొడి చేసుకోవాలి. శొంఠి.. అల్లానికి ప్రతిరూపమే ఇది..అల్లాన్ని ఎండబెడితే తయారయ్యేదే శొంఠి. శొంటితో బోలెడన్నీ ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. ఈ శొంఠి పొడిని ఆహారంలో భాగంగా చేసుకుంటే అది మన శరీరానికి ఊహించని మేలు కలిగిస్తుందని చెబుతున్నారు.. ముఖ్యంగా బరుగు తగ్గాలని ప్రయత్నించే వారికి ఇది దివ్యౌషధంగా పనిచేస్తుందని అంటున్నారు. ఇందుకోసం గోరువెచ్చటి నీళ్లలో ఒక చెంచా యాపిల్ సైడర్ వెనిగర్, అర చెంచా శొంఠిపొడి కలిపి తాగితే మీ శరీరంలో ఉన్న అదనపు కొవ్వు కరిగి బరువు తగ్గుతారని అంటున్నారు. ఒక గ్లాసు నీళ్లలో అర చెంచా శొంఠిపొడి కలిపి మరిగించాలి. ఆ తర్వాత అందులో రుచి కోసం కొద్దిగా నిమ్మరసం, తేనే కలిపి తాగినట్లయితే మీ శరీరంలో కొవ్వును కరిగించుకోవచ్చు.అంతేకాదు.. శొంఠిలో జీర్ణక్రియను మెరుగుపరిచే లక్షణాలు పుష్కలంగా ఉన్నాయి. శరీరంలో పేరుకుపోయిన చెడు కొలెస్ట్రాల్ ను ఐస్‌లా కరిగిస్తుంది. శొంఠి పొడిలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు ఇమ్యూనిటీ పెంచడంతో పాటుగా నొప్పులు, వాపులు నుండి ఉపశమనం కలిగిస్తాయి. శొంఠి పొడిని అన్నంలో కూడా కలుపుకొని తినవచ్చు. ఇందుకోసం ముందుగా శొంఠిని వేయించుకోవాలి. ఆ తర్వాత కొద్దిగా జీలకర్ర, మెంతులు, వాము, ధనియాలు వేయించుకొని. అన్ని కలిపి మిక్సీలో పొడి చేసుకోవాలి. ఈ పొడిని అన్నంలో కలుపుకొని తింటే రుచికి రుచి ఆరోగ్యం కూడా అంటున్నారు నిపుణులు. గోరువెచ్చని నీటిలో ఒక చెంచా శొంఠి పొడి కలుపుకుని తాగడం వల్ల మన జీవ క్రియ మెరుగుపడుతుంది. ఇది చర్మ ఆరోగ్యాన్ని కూడా కాపాడుతుంది. మన చర్మాన్ని మరమ్మతు చేయడంలోనూ రక్షించడంలోనూ ఉపయోగపడుతుంది. ఒక గ్లాసు గోరు వెచ్చట నీటిలో శొంఠి పొడి, తేనే, దాల్చిన చెక్క, నిమ్మరసం కలిపి తాగితే చాలా రుచికరంగా ఉంటుంది.



# ముత్యాలాంటి దంతాల కోసం అరటి తొక్క..

మన దంతాలు ముఖ సౌందర్యంలో ముఖ్యమైన భాగం. పళ్ళు తెల్లగా ముత్యాల్లా మెరిసిపోతూ ఉంటే.. మనలో ఆత్మవిశ్వాసం కూడా రెట్టింపు అవుతుంది.. అందమైన చిరునవ్వుకు కారణంగా కూడా మెరిసే దంతాలే అని చెప్పాలి. అదే పళ్ళు పాచి పట్టి పసుపు రంగులోకి మారితే.. చాలా ఇబ్బందిగా ఫీల్ అవుతుంటారు. అందరిలో ఉన్నప్పుడు మనసారా నవ్వలేకపోతుంటారు. అందుకే మన నోటి పరిశుభ్రత, తెల్లటి దంతాల విషయంలో తప్పనిసరని జాగ్రత్తలు తీసుకోవాలి. ఇందుకోసం కొన్ని వంటింటి చిట్కాలు అద్భుతంగా పనిచేస్తాయి. ఇందుకోసం అరటి పండు తొక్క కూడా చక్కటి హోంరెమిడీగా పనిచేస్తుంది. మీ దంతాలు పసుపు రంగులోకి మారినట్లయితే, దానిని తొలగించడానికి అరటి తొక్కను ఉపయోగించండి. దీంతో మీ దంతాలు మెరుస్తాయి. ఇందుకోసంఒక పండిన అరటి పండు తీసుకొని దాని పై తొక్కను తీసివేయండి. అరటి తొక్కలోని తెల్లని భాగాన్ని దంతాల మీద రుద్దాలి. ఇలా చేయడం వల్ల దంతాలపై పసుపు మరక పోతుంది. దంతాలపై పేరుకుపోయిన పసుపు మరకలను తొలగించడానికి అరటి తొక్కను వారానికి 2-3 సార్లు దంతాలపై రుద్దాలి. ఇలా చేయడం వల్ల దంతాలు మెరుస్తాయి. అరటిపండు తొక్కను దంతాల మీద రుద్దిన తర్వాత గోరువెచ్చని నీటితో నోరు కడుక్కోవాలి. అయితే, అరటి తొక్కలో బోలేడు లాభాలు నిండివున్నాయి.. అరటి తొక్కలో పొటాషియం, మెగ్నీషియం, మాంగనీస్ వంటి ఖనిజాలు ఉంటాయి. ఇవి దంతాలు తెల్ల రంగులో మెరిసేలా చేయడంలో సాయపడతాయి. అరటి తొక్కతో పాటు బేకింగ్ సోడా కలిపితే.. ఈ రెమిడీ అద్భుతంగా పనిచేస్తుంది. అరటి తొక్కలో యాంటీ ఆక్సిడెంట్ గుణాలున్నాయి. దంతాల మీద రుద్దడం వల్ల చిగుళ్లకు తగిన పోషకాహారం లభించి పసుపురంగు పోతుంది. అరటిపండు తొక్కను ఉపయోగించడం వల్ల చాలా మందికి చిగుళ్లలో మంట వస్తుంది. అలాంటి వారు దీనిని ఉపయోగించే ముందు దంతవైద్యుడిని సంప్రదించాలి. మరొక పద్ధతిలో ఒక చెంచా బేకింగ్ సోడా తీసుకుని, దానికి కొంచెం నీళ్ళు పోసి పేస్ట్‌లా మిక్స్ చేసుకోండి. ఈ పేస్ట్‌ని అరటిపండు తొక్కతో మిక్స్ చేసి దంతాల మీద స్మూత్‌గా అప్లై చేయాలి. రెండు మూడు నిమిషాల పాటు అలాగే వదిలేయాలి. ఆ తరువాత నీటితో వాష్ చేసుకోవాలి. ఈ రెమెడీని వారానికి రెండు సార్లు చేస్తే మంచి ఫలితం ఉంటుంది.

# బొప్పాయి పండు తినేవారు ఇవి తెలుసుకోండి?

శరీరానికి అవసరమైన పోషకాలు, ఔషధ గుణాలు బొప్పాయి పండులో సమృద్ధిగా లభ్యమవుతాయి. బొప్పాయి పండ్లు ఏడాది పొడవున అందరికీ అందుబాటు ధరల్లోనే ఉంటూ మన ఆరోగ్యాన్ని పెంపొందించే విటమిన్ ఏ , సి,డి, బీ ఫైబర్, క్యాల్షియం,పాంతోనిక్ ఆమ్లాలు, బిటాకెరోటిన్, పోలేటు వంటి ఖనిజలవణాలు పుష్కలంగా లభ్యమవుతాయి.బొప్పాయి లో విటమిన్ సి అధికంగా ఉంటుంది ఇది మనలో వ్యాధి నిరోధక శక్తిని పెంపొందిస్తుంది. అలాగే చిగుళ్ల సమస్యను, చర్మ సమస్యను దూరం చేస్తుంది.అయితే విటమిన్ సి అధికంగా తీసుకుంటే గ్యాస్టిక్, ఉబ్బసం వంటి సమస్యలతో బాధపడాల్సి వస్తుంది. బొప్పాయి పండ్లలో అధికంగా ఉండే పీచు పదార్థం మలబద్దక సమస్యను దూరం చేసి పొట్టను శుభ్రంగా ఉంచుతుంది. అయితే బొప్పాయి పళ్ళను అధికంగా తింటే కడుపునొప్పి, విరేచనాలు వంటి సమస్యలు తలెత్తుతాయి.బొప్పాయి పండ్లలో రక్తాన్ని పలుచన చేసే గుణాలు ఉంటాయి. కావున బ్లడ్ షుగర్ లెవెల్స్ తీవ్రంగా తగ్గుతాయి.అలాగే గుండె సమస్యలు ఉన్నవారు బొప్పాయిని అధికంగా తీసుకుంటే గుండె వేగం తగ్గే ప్రమాదం ఉంది.గర్భిణీ స్త్రీలు అధికంగా బొప్పాయిని ఆహారంగా తీసుకుంటే ఇందులో ఉండే ల్యాక్టేషన్ వల్ల యుటేరియన్ మీద ప్రభావం చూపుతుంది. దాంతో గర్భిణీ స్త్రీలలో అబార్షన్ కు కారణం అవుతుంది. బొప్పాయి పండులో పపైన్ అధికంగా ఉంటుంది. ఇది మన శరీరంలో అధిక వేడిని తొలగిస్తుంది.శ్వాస సమస్యలు, ఆస్మా, అలర్జీ సమస్యలున్నప్పుడు బొప్పాయిని తీసుకోకపోవడమే మంచిది.బొప్పాయి పండ్లను ఎక్కువగా తినడం వల్ల ఇందులో ఉండే బీటా కెరోటిన్, పపైన్ వల్ల చర్మాన్ని పసుపు రంగులో మారుస్తుంది, కళ్ళు కాంతిహీనంగా కనిపిస్తాయి, మన శరీరంలో పసుపు వర్ణాన్ని కలిగిస్తుంది ఇది కామెర్ల గారికి దారి తీయవచ్చు.బొప్పాయి పండుకు తినడం వల్ల రక్తంలో ప్లేట్‌లెట్స్ సంఖ్య పెరుగుతుంది. అయితే, హై ఫీవర్ ఉన్నప్పుడు బొప్పాయి పండును తినడం వల్ల మన శరీరంలో మరింత తీవ్రమైన వేడి కలుగుతుంది. అందువల్ల అధిక జ్వరంతో ఉన్నప్పుడు బొప్పాయి పండును తినకపోవడమే మంచిది. ఏది ఏమైనా బొప్పాయి పండును తగు పరిమాణంలో తీసుకుంటే ఆరోగ్యానికి మంచిదే. అతిగా తింటే ఏదైనా కూడా మనకు అనారోగ్యాన్ని కలగజేస్తుంది.



బిజినెస్

## ఆర్థిక వ్యవస్థ గొప్ప స్థితిలో లేదు




భారత ఆర్థిక వ్యవస్థ గొప్ప స్థితిలో ఏమీ లేదని మోడీ ప్రభుత్వ మాజీ ప్రధాన ఆర్థిక సలహాదారు (సిఇఎ) అరవింద్ సుబ్రమణియన్ అన్నారు. సమస్యను పరిష్కరించడానికి ప్రభుత్వం తన విధానాన్ని, ప్రవృత్తిని మార్చుకోవాలన్నారు. 2014 నుండి 2018 వరకు ఆయన మోడీ ప్రభుత్వం మొదటి సిఇఎగా ఉన్నారు. ఆర్థిక వ్యవస్థ మందగమనంలో పడుతోందనడంలో ఎలాంటి సందేహం లేదని స్పష్టం చేశారు. ఇది స్వల్పకాలిక మందగమనం కాదని, నిర్మాణాత్మకమని ఆయన విశ్లేషించారు. సమస్యను పరిష్కరించడానికి ప్రభుత్వం తన ప్రవృత్తిని మార్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఆర్థిక వ్యవస్థను నిర్వహించే ప్రస్తుత నమూనా పని చేయడం లేదన్నారు. ప్రస్తుతం వాషింగ్టన్ డిసిలోని పీటర్సన్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ ఇంటర్నేషనల్ ఎకనామిక్స్‌లో సీనియర్ ఫెలోగా ఉన్నారు. ఆర్థిక వ్యవస్థను నిర్వహించడంపై ప్రభుత్వం పునరాలోచించకపోతే.. 2047 నాటికి భారతదేశం విక్షిత్ భారత్, అభివృద్ధి చెందిన దేశంగా మారగలదనే నమ్మకం ఆమోదయోగ్యం కాదన్నారు. భారతదేశం ధనవంతులుగా మారకముందే వృద్ధాప్యం అయ్యే ప్రమాదం ఉందా అని అడిగిన ప్రశ్నకు సుబ్రమణియన్ వివరణ ఇస్తూ.. మధ్యతరగతి ఆదాయం 5,000 డాలర్లకు చేరకముందే వృద్ధాప్యంలోకి జారుకోవచ్చని అంచనా వేశారు. ప్రస్తుతం తలసరి ఆదాయం 2500-2600 డాలర్లుగా ఉంది.

## అమెజాన్‌లో మరోమారు ఉద్వాసనలు..!




ఇ-కామర్స్ దిగ్గజం అమెజాన్‌లో మరోమారు ఉద్వాసనలు నెలకొనే అవకాశాలున్నాయి. ఈ దఫా కమ్యూనికేషన్ విభాగానికి చెందిన ఉద్యోగులను ఇంటికి పంపించనుందని రిపోర్టులు వస్తోన్నాయి. ఇందుకోసం కార్యాచరణను ప్రారంభించినట్లు సమాచారం. సంస్థను సమర్థవంతంగా మార్చడంతో పాటు ఖర్చులను తగ్గించడంలో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు కంపెనీ వర్గాలు పేర్కొన్నాయి. అమెజాన్ కార్యకలాపాల సమర్థతను పెంచేందుకు ఉద్యోగుల తొలగింపు సహాయపడుతుందని కంపెనీ భావించింది. వేటుకు గురైన ఉద్యోగులకు అవసరమైన సాయం చేస్తామని తెలిపింది. సంస్థ వ్యయ తగ్గింపు చర్యల్లో భాగంగా 2022లో ఏకంగా 27వేల మంది ఉద్యోగులను ఇంటికి పంపించింది. తాజా రౌండ్‌లో ఎందరు రోడ్డున పడేది తెలియరాలేదు.

# చాట్‌జీపీటీ, డీప్‌సీక్‌కు భారత్ పోటీ




కృత్రిమ మేధ (ఏఐ) రంగంలో ప్రపంచ దిగ్గజాలకు సవాలు విసిరేందుకు భారత్ సన్నద్ధమవుతోంది. ఓపెన్‌ఏఐకి చెందిన చాట్‌జీపీటీ, చైనా తాజా సంచలనం డీప్‌సీక్ ఆర్1, గూగుల్ జెమినీతో పాటు ఇతర జెనరేటివ్ ఏఐ అప్లికేషన్లకు పోటీగా భారత్ సొంత ఫౌండేషనల్ మోడల్‌ను అభివృద్ధి చేయనుంది. వచ్చే పది నెలల్లో ఇది సిద్ధం కానుందని కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీ శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ గురువారం ఉత్కర్ష్ ఒడిశా సదస్సులో వెల్లడించారు. కృత్రిమ మేధ సాంకేతికతలో స్వయం సమృద్ధి దిశగా భారత ప్రయాణంలో ఇది కీలక మైలురాయి కానుందన్నారు. సొంత లార్జ్ లాంగ్వేజ్ మోడల్ (ఎల్ఎల్ఎం) అభివృద్ధికి ఇప్పటికే రంగం సిద్ధం చేసినట్లు చెప్పారు. ఇందుకు సంబంధించిన ఫ్రేమ్‌వర్క్ సిద్ధంగా ఉందని.. భారత వినియోగదారుల వినూత్న అవసరాల తీర్చే వ్యవస్థను అభివృద్ధి చేయడంపై భారత్ దృష్టిసారించిందన్నారు. గత వారం విడుదలైన ఓపెన్‌సోర్స్ మోడల్ డీప్‌సీక్ ఆర్1.. ప్రపంచవ్యాప్త సాంకేతిక నిపుణుల దృష్టిని తనవైపుకు తిప్పుకుంది. అంతేకాదు, ఏఐ రంగంలో ఓపెన్‌ఏఐ సహా అమెరికన్ సిలికాన్ కంపెనీల ఆధిపత్యానికి సవాలు విసిరింది. ఈ నేపథ్యంలో భారత్ కూడా ఈ దిశగా వడివడిగా అడుగులు వేస్తోంది. 18,693 జీపీయూల సమీకరణ: చాట్‌జీపీటీ, డీప్‌సీక్ వంటి ఏఐ మోడళ్ల అభివృద్ధికి అత్యాధునిక జీపీయూ (గ్రాఫిక్స్ ప్రాసెసింగ్ యూనిట్)లు వేల సంఖ్యలో అవసరం. ఎందుకంటే, ఏఐ మోడల్ ట్రైనింగ్‌కు ఈ ఆధునిక జీపీయూలే కీలకం. డీప్‌సీక్ ఏఐ మోడల్‌కు 2,500 జీపీయూలతో సమాచార ప్రాసెసింగ్‌లో శిక్షణ ఇవ్వగా.. చాట్‌జీపీటీ అభివృద్ధికి ఏకంగా 25,000 జీపీయూలను వినియోగించారు. భారత్ సొంత ఏఐ మోడల్‌ను అభివృద్ధి చేసుకునేందుకు ఇప్పటివరకు 18,693 జీపీయూలను సమకూర్చుకుంది. అందులో 10,000 జీపీయూలు ఇప్పటికే అందుబాటులో ఉండగా.. త్వరలో మరిన్ని ఆన్‌లైన్‌లో అందుబాటులోకి రానున్నాయి. ఏఐ మోడల్ అభివృద్ధి కోసం కామన్ కంప్యూటింగ్ సదుపాయాన్ని కూడా ఏర్పాటు చేసింది.

# బడ్జెట్ 2025 శనివారం రోజు స్టాక్ మార్కెట్ తెరిచే ఉంటుందా

2025 కేంద్ర బడ్జెట్ ఈసారి శనివారం, ఫిబ్రవరి 1న ఉంటుంది. ఈ రోజున కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్‌ను ప్రవేశపెడతారు. అయితే ఈ బడ్జెట్ రోజు శనివారం అయిన క్రమంలో స్టాక్ మార్కెట్లు ఉంటాయా లేదా అనే ప్రశ్న వచ్చింది. సాధారణంగా దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం నుంచి శుక్రవారం వరకు మాత్రమే పని చేస్తాయి. శని, ఆదివారాలు బంద్ ఉంటాయి. కానీ ఈసారి ఫిబ్రవరి 1 బడ్జెట్ రోజు శనివారం వచ్చింది. ఈ క్రమంలో ప్రత్యేక సందర్భంగా బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్, నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ తెరిచే ఉంటాయని అధికారులు ప్రకటించారు. 2025 కేంద్ర బడ్జెట్ సందర్భంగా శనివారం ప్రత్యేక ట్రేడింగ్ సెషన్ ఏర్పాటు చేయబడుతుంది. ఈ క్రమంలో ఈక్విటీ మార్కెట్లు ఉదయం 9:15 నుంచి మధ్యాహ్నం 3:30 గంటల వరకు సాధారణ రోజుల మాదిరిగానే పనిచేస్తాయి. అలాగే కమోడిటీ డెరివేటివ్ మార్కెట్లు సాయంత్రం 5:00 గంటల వరకు పొడిగించబడతాయి. ప్రతి ట్రేడింగ్ రోజు మాదిరిగానే శనివారం కూడా ప్రీ-మార్కెట్ ట్రేడింగ్ ఉదయం 9:00 నుంచి 9:08 వరకు జరుగుతుంది. తర్వాత సాధారణ మార్కెట్ గంటలు అమల్లో ఉంటాయి. జనవరి 31న జరిగే లావాదేవీలు సోమవారం, ఫిబ్రవరి 3న పరిష్కరించబడతాయి. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియా కూడా ఈ రోజున బడ్జెట్ ప్రకటనతో అనుగుణంగా ప్రత్యక్ష ట్రేడింగ్ సెషన్‌లను నిర్వహించనుంది. వీటిని ఉదయం 9:00 గంటల నుంచి సాయంత్రం 5:00 గంటల వరకు సాధారణ ట్రేడింగ్‌ను అందిస్తుంది. ఇది మార్కెట్లో పాల్గొనే వారికి రియల్-టైమ్ రిస్క్ మేనేజ్‌మెంట్, హెడ్జింగ్ అవసరాలకు సహాయం చేస్తుంది. అయితే ఇలా చేయడం ఇదే మొదటి సారి కాదు. 2020 ఫిబ్రవరి 1 (శనివారం), 2015 ఫిబ్రవరి 28న (శనివారం) బడ్జెట్ సందర్భంలో కూడా స్టాక్ మార్కెట్లు తెరిచిన సందర్భాలు ఉన్నాయి. గత 2024 బడ్జెట్ అనంతరం స్టాక్ మార్కెట్లు కొన్ని క్షీణతలను అనుభవించాయి.




ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం మూలధన లాభాల పన్ను పెంచి, ట్రేడింగ్ డెరివేటివ్‌లపై అధిక పన్నులు విధించాలనే నిర్ణయం తీసుకుంది. దీని ఫలితంగా నిఫ్టీలో 0.13 శాతం క్షీణత ఏర్పడింది. ఆ క్రమంలో మరిన్ని సూచికలలో కూడా కొంత నష్టాలు చోటుచేసుకున్నాయి.

స్పోర్ట్స్

# ఫైనల్‌లో యువ భారత్

## ఫిబ్రవరి 2న దక్షిణాఫ్రికాతో టీమిండియా ఫైట్!

కౌలాలంపూర్ వేదికగా జరిగిన అండర్-19 వుమెన్స్ టీ20 ప్రపంచకప్‌లో యువ భారత్ ఫైనల్‌లోకి ప్రవేశించింది. ఇంగ్లాండ్‌తో జరిగిన రెండో సెమీ ఫైనల్‌లో ఇంగ్లాండ్‌ను తొమ్మిది వికెట్ల తేడాతో టీమిండియా ఓడించింది. 114 పరుగుల విజయలక్ష్యంతో బరిలోకి దిగిన టీమిండియా.. మరో ఐదు ఓవర్లు మిగిలి ఉండగానే.. ఘన విజయం సాధించింది. ఫిబ్రవరి 2న ఆదివారం దక్షిణాఫ్రికాతో టీమిండియా తలపడనున్నది. మొదట బ్యాటింగ్ చేసిన ఇంగ్లాండ్.. నిర్ణీత 20 ఓవర్లలో ఎనిమిది వికెట్ల నష్టానికి 113 పరుగులు చేసింది. టీమిండియా బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేసి ఇంగ్లిష్ జట్టును తక్కువ స్కోర్‌కే పరిమితం చేశారు. ఆ తర్వాత బరిలోకి దిగిన టీమిండియా వికెట్ నష్టపోయి 15 ఓవర్లలోనే 117 పరుగులు చేసి ఫైనల్‌లోకి అడుగుపెట్టింది. లక్ష్య చేధనలో కమలిని-త్రిష జోడీ టీమిండియాకు మంచి శుభారంభం అందించింది. ఇద్దరు తొలి వికెట్‌కు 60 పరుగుల భాగస్వామ్యాన్ని నెలల్పారు. ఫోబ్ బ్రెట్ బౌలింగ్ త్రిష అవుట్ అయ్యింది. 29 బంతుల్లో 35 పరుగులు చేసింది. త్రిష తొలి సూపర్ సిక్స్ మ్యాచ్‌లో సెంచరీ చేసిన తొలి బ్యాట్స్‌వుమెన్‌గా నిలిచింది. ఆ తర్వాత కమలిని, సానిక చల్కే జోడీ టీమిండియా విజయాన్ని ఖరారు చేశారు. భారత్ ఐదు ఓవర్లు మిగిలి ఉండగానే విజయం సాధించింది.




కమలిని 50 బంతుల్లో 56 పరుగులతో రాణించింది. సానికా 12 బంతుల్లో ఒక ఫోర్ సహాయంతో 11 పరుగులు చేసి అజేయంగా నిలిచింది. ఇంగ్లాండ్ టాస్ గెలిచి ముందుగా బ్యాటింగ్ ఎంచుకుంది. డేవినా పెర్రిన్, కెప్టెన్ అబి నార్గ్రోవ్ తప్ప ఇతర బ్యాటర్స్ రాణించలేకపోయారు. పెర్రిన్ 40 బంతుల్లో ఆరు ఫోర్లు, రెండు సిక్సర్లతో 45 పరుగులు చేయగా, నార్గ్రోవ్ 25 బంతుల్లో మూడు ఫోర్లు, ఓ సిక్సర్‌తో 30 పరుగులు చేసింది. పారుణిక సిసోడియా, వైష్ణవి శర్మ బంతితో ఆకట్టుకున్నారు. ఇద్దరు చెరో మూడు వికెట్ల పడగొట్టారు. ఆయుషి శుక్లాకు రెండు వికెట్లు దక్కాయి.

## 35 బంతుల్లో విధ్వంసం సృష్టించిన కరేబియన్ ఖతర్నాక్ ప్లేయర్

కరేబియన్ బ్యాట్స్‌మెన్ జాన్సన్ చార్లెస్ 35 బంతుల్లో 65 పరుగులతో తుఫాను ఇన్నింగ్స్‌తో చెలరేగిపోయాడు. షార్జా వారియర్స్ ఇంటర్నేషనల్ లీగ్ టీ20 25వ మ్యాచ్‌లో అబుదాబి నైట్ రైడర్స్‌పై 4 వికెట్ల తేడాతో ఉత్కంఠ విజయం సాధించింది. 9 మ్యాచ్‌ల్లో వారియర్స్‌కు ఇది నాలుగో విజయం కాగా, 8 పాయింట్లతో పాయింట్ల పట్టికలో మూడో స్థానానికి చేరుకుంది. కాగా, నైట్ రైడర్స్‌కి 8 మ్యాచ్‌ల్లో ఇది 5వ ఓటమి కాగా, ఆరు జట్ల ఈ టోర్నీలో 6 పాయింట్లతో 5వ స్థానంలో ఉంది. తొలుత బ్యాటింగ్ చేసిన నైట్ రైడర్స్ 8 వికెట్లకు 161 పరుగులు మాత్రమే చేయగలిగింది. నైట్ రైడర్స్ తరపున కైల్ మేయర్స్ అత్యధికంగా 56 పరుగులు చేశాడు. వీరితో పాటు రోస్టన్ చేజ్ 21 బంతుల్లో 33 పరుగులు, జాసన్ హోల్డర్ 17 బంతుల్లో 26 పరుగులు చేశారు. వారియర్స్ ఆటగాడు ఆడమ్ జంపా 4 ఓవర్లలో 27 పరుగులిచ్చి మూడు వికెట్లు తీయగా, ఆడమ్ మిల్నే 33 పరుగులిచ్చి 3 వికెట్లు తీశాడు. 162 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన వారియర్స్ 19 ఓవర్లలో ఆరు వికెట్ల నష్టానికి ఛేదించింది. చార్లెస్ 35 బంతుల్లో 65 పరుగులు చేశాడు. ఈ సమయంలో అతను ఆరు ఫోర్లు, నాలుగు సిక్సర్లు బాదాడు. అతనితో పాటు టామ్ కూల్హర్ కాడ్మోర్ 21 బంతుల్లో 39 పరుగులు చేశాడు. వీరిద్దరి మధ్య 66 పరుగుల భాగస్వామ్యం కూడా ఉంది.




### ఐపీఎల్ వేలంలో మొండిచేయి..

ఈ లీగ్ సీజన్‌లో చార్లెస్‌కి ఇది మూడో అర్ధశతకం. వరుసగా రెండో హాఫ్ సెంచరీ బాదేశాడు. ఐపీఎల్ 2025 వేలంలో ఈ ఆటగాడిపై ఏ ఫ్రాంఛైజీ ఆసక్తి చూపలేదు. కాగా, ఈ లీగ్‌లో 9 మ్యాచ్‌లలో 291 పరుగులు చేశాడు. నిజానికి, 2025 మెగా వేలంలో చార్లెస్‌కు కొనకపోవడం గమనార్హం. వికెట్ కీపర్ కం బ్యాట్స్‌మెన్ చార్లెస్ రూ. 75 లక్షల బేస్ ధరతో వేలంలోకి ప్రవేశించాడు. అయితే ఏ ఫ్రాంఛైజీ అతనిపై ఆసక్తి చూపలేదు. అతను అమ్ముడవ్వలేదు. అతను %ఖ్రూా% 2023లో కోల్‌కతా నైట్ రైడర్స్‌లో భాగమయ్యాడు. లిటన్ దాస్ స్థానంలో అతడిని రూ. 50 లక్షలకు నైట్ రైడర్స్‌లో చేర్చారు. కానీ, అతనికి అరంగేట్రం చేసే అవకాశం రాలేదు.

## సచిన్‌కు లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు.. ప్రకటించిన బీసీసీఐ..



టీమిండియా దిగ్గజ క్రికెటర్, మాజీ కెప్టెన్ సచిన్ టెండూల్కర్‌కు బీసీసీఐ లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డును ప్రకటించింది. శనివారం బీసీసీఐ వార్షిక కార్యక్రమంలో సచిన్‌ను అవార్డుతో సత్కరించనున్నది. సీకే నాయుడు లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డుకు సచిన్‌ను ఎంపిక చేసినట్లు బీసీసీఐ వర్గాలు తెలిపాయి. భారత క్రికెట్‌కు దిగ్గజ ఆటగాడు అందించిన సేవలు అమోఘమని పేర్కొన్నాయి. ఈ పురస్కారాన్ని స్వీకరించనున్న 31వ ఆటగాడు సచిన్ టెండూల్కర్ కావడం విశేషం. గతంలో మాజీ హెడ్‌కోచ్ రవిశాస్త్రి, లెజెండరీ వికెట్ కీపర్ ఫరూక్ ఇంజినీర్ సహా పలువురు ఈ అవార్డును అందుకున్నారు. 1994లో భారత జట్టు తొలి కెప్టెన్ కర్నల్ సీకే నాయుడు గౌరవార్థం ఈ అవార్డును బీసీసీఐ తీసుకువచ్చింది. సీకే నాయుడు 1916 నుంచి 1963 వరకు సుదీర్ఘంగా 47 సంవత్సరాల పాటు ఫస్ట్‌క్లాస్‌లో కొనసాగారు. ఇది ప్రపంచ రికార్డు కావడం విశేషం.

### సచిన్ గణాంకాలు..

ఇంటర్నేషనల్ క్రికెట్ అత్యధిక పరుగులు చేసిన ఏకైక ఆటగాడు సచిన్. సెంచరీల్లోనూ సెంచరీ కొట్టిన ఏకైక ఆటగాడు. టెస్ట్ క్రికెట్‌తో పాటు, వన్డే ఫార్మాట్‌లోనూ సచిన్ అనేక రికార్డులు నెలకొల్పాడు. అతను వన్డేల్లో 44.83 సగటుతో 18,426 పరుగులు చేయగా.. ఇందులో 49 సెంచరీలు, 96 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. ఇక టెస్ట్‌ల్లో 53.78 సగటుతో 15,921 పరుగులు చేశాడు. ఇందులో 51 సెంచరీలు, 68 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. తన కెరియర్‌లో కేవలం ఒకే ఒక టీ20 ఇంటర్నేషనల్ మ్యాచ్ ఆడాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యధిక పరుగులు ఆటగాడు సచిన్ టెండూల్కర్. భారత్ తరపున మొత్తం 664 మ్యాచ్‌లు ఆడాడు. 48.52 సగటుతో 34,357 పరుగులు చేశాడు. వీటిలో 100 సెంచరీలు, 164 హాఫ్ సెంచరీలు ఉన్నాయి.

### క్రికెట్ ఐకాన్‌గా..

సచిన్ కేవలం అద్భుతంగా పరుగులు సాధించడమే కాకుండా క్రికెట్‌కు ఐకాన్‌గా మారాడు. 1989లో 16 సంవత్సరాల వయసులో పాకిస్తాన్‌తో జరిగిన టెస్ట్ మ్యాచ్‌లో అరంగేట్రం చేశాడు. రెండు దశాబ్దాల పాటు భారత జట్టుకు విశేష సేవలు అందించాడు. 2011లో వరల్డ్ కప్ గెలిచిన జట్టులో సచిన్ సభ్యుడు కాగా.. కప్‌ని గెలువడంలోనూ తన వంతు పాత్ర పోషించాడు. సచిన్ తన బ్యాట్‌తో ప్రపంచవ్యాప్తంగా ప్రముఖ బౌలర్లు సైతం వణికించాడు. దివంగత షేన్ వార్న్ నుంచి ముత్తయ్య మురళీధరన్ వరకు అందరూ సచిన్‌ను ప్రశంసించారు. ఏ సమయంలోనైనా మ్యాచ్ గమనాన్ని మార్చగల సత్తా సచిన్లో ఉందని చెప్పారు. అలాగే, పలువురు ప్రముఖ బౌలర్లు సైతం సచిన్‌కు బౌలింగ్ చేయడం కష్టమని పనిగా చెప్పారు. పోటీ జట్లు సచిన్‌ను అవుట్ చేసేందుకు ప్రత్యేకంగా ప్రణాళిక రూపొందించేవి. అవార్డుకు ఎంపికైన సచిన్ టెండూల్కర్‌కు పలువురు క్రికెటర్లతో పాటు అభిమానులు సైతం సోషల్ మీడియా వేదికగా శుభాకాంక్షలు తెలిపారు.




# విజయ్ దేవరకొండ కొత్త సినిమా సామ్రాజ్యం?

రౌడీ హీరో విజయ్ దేవరకొండ, జెర్సీ ఫేమ్ గౌతమ్ తిన్ననూరి కాంబినేషన్ లో ఓ సినిమా తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. 'వీడీ12' అనే వర్కింగ్ టైటిల్‌తో ఈ ప్రాజెక్ట్ రానుండగా విజయ్ దేవరకొండ కెరీర్‌లోనే అత్యంత భారీ బడ్జెట్‌తో ఈ సినిమా తెరకెక్కుతుంది. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్–శ్రీకర స్టూడియోస్ బ్యానర్ సంయుక్తంగా తెరకెక్కిస్తుండగా.. అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్నాడు. అయితే ఈ మూవీ టైటిల్‌కి సంబంధించి నిర్మాత నాగవంశీ నేడు ఒక పోస్ట్ పెట్టాడు. మీ అందరి (విజయ్ అభిమానుల) నిందల తర్వాత.. నేను గౌతమ్‌ను చాలా హింస పెట్టాక.. ఫైనల్‌గా టైటిల్‌ను లాక్ చేశాం. వీడీ 12 టైటిల్ త్వరలోనే వెల్లడిస్తామని నాగవంశీ ట్వీట్ చేశాడు. అయితే నాగవంశీ ప్రకటించడమే ఆలస్యం ఈ సినిమా టైటిల్ ఇదే అంటూ సోషల్ మీడియాలో ఒక పేరు హల్చల్ చేస్తోంది. ఈ సినిమాకు సామ్రాజ్యం అనే టైటిల్ ఖరారు చేసినట్లు తెలుస్తుంది. తన సామ్రాజ్యం కోసం విజయ్ ఏం చేశాడు.. ? అనే స్టోరీతో ఈ మూవీ రాబోతున్నట్లు తెలుస్తుంది. ఇక ఈ మూవీ టైటిల్ చాలా కొత్తగా ఉందని ఫ్యాన్స్ చెప్పుకొస్తున్నారు. మరోవైపు ఈ చిత్రంలో పోలీస్‌తో పాటు ఖైదీగా విజయ్ నటిస్తున్నాడని వార్తలు వస్తున్నాయి.

# పెళ్లి కూతురైన మన్మథుడు హీరోయిన్ అన్షు.. స్పెషల్ లుక్‌తో సూపర్ హైప్

అక్కినేని నాగార్జున నటించిన మన్మథుడు సినిమాతో హీరోయిన్‌గా సూపర్ ఫేం సంపాదించింది అన్షు. ఈ భామ లాంగ్ గ్యాప్ తర్వాత మళ్లీ తెలుగు సినిమాలో నటిస్తుందని తెలిసిందే. టాలీవుడ్ యాక్టర్ సందీప్ కిషన్ ధమాకా ఫేం త్రినాథరావు నక్కిన దర్శకత్వంలో నటిస్తోన్న చిత్రం మజాకా ఈ చిత్రంలో రీతూ వర్మ హీరోయిన్‌గా నటిస్తుండగా.. రావు రమేశ్, అన్షు మరో కీలక పాత్రల్లో నటిస్తున్నారు. తాజాగా అన్షుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఈ మూవీ లుక్ ఒకటి విడుదల చేశారు మేకర్స్. ఇందులో అన్షును స్టైలిష్ గాగుల్స్ పెట్టుకున్న పెళ్లికూతురు గెటప్‌లో చూడొచ్చు. ఈ లుక్ నెట్టింట వైరల్ అవుతూ సినిమాపై క్యూరియాసిటీ పెంచేస్తుంది. మాస్ ఎంటర్‌టైనర్‌గా వస్తోన్న మజాకా ఫిబ్రవరి 21న విడుదల కానుంది. ఈ మూవీని ఏకే ఎంటర్ టైన్ మెంట్స్, హాస్య మూవీస్, జీ స్టూడియోస్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఇప్పటికే విడుదల చేసిన మజాకా టైటిల్, ఫస్ట్ లుక్‌లో సందీప్ కిషన్ పంచె కట్టులో సరికొత్తగా కనిపిస్తూ సినిమాపై ఆసక్తిని పెంచుతున్నాడు. ఇటీవలే విడుదల చేసిన బ్యాచిలర్స్ ఆంథెమ్ సాంగ్‌కు మంచి స్పందన వస్తోంది. ఇక హీరోహీరోయిన్లు స్టేషన్‌లో ఉన్న సీన్లతో మొదలైన టీజర్.. అక్కడ పోసుకున్నది బీరు కాదండి.. నా ఉసురు అని సందీప్ కిషన్ అంటుంటే.. నాకు తెలియక అడుగుతున్నాను బీర్ బెటరా.. విస్కీ బెటరా అని అడుగుతోంది రీతూవర్మ. దీనికి రకుల్ బెటరా.. రెజీనా బెటరా అంటే ఏం చెప్తానండీ అంటూ రీతూ వర్మ డైలాగ్స్‌తో సినిమా ఫన్ ఎలిమెంట్స్‌తో సాగనున్నట్టు క్లారిటీ ఇచ్చేసింది.









# 'తమిళ్ అమ్మాయి' కీర్తి సురేశ్..

'మహానటి' సినిమాతో తెలుగుతోపాటు తమిళంలోనూ సూపర్ ఫేం సంపాదించుకుంది నేషనల్ అవార్డు విన్నింగ్ బ్యూటీ కీర్తి సురేశ్ తెలుగు, తమిళం, హిందీలో వరుస చిత్రాలతో బిజీగా మారిపోయింది. ఇటీవలే తన చిన్ననాటి మిత్రుడు ఆంటోనీ తట్టిల్ ను కీర్తి ప్రేమ వివాహం చేసుకున్న విషయం తెలిసిందే. గతేడాది డిసెంబర్‌లో గోవాలో డెస్టినేషన్ వెడ్డింగ్ చేసుకున్నారు. పెళ్లి అనంతరం వేడుకకు సంబంధించిన ఫొటోలను సోషల్ మీడియా వేదికగా అభిమానులతో పంచుకుంటోంది. తాజాగా తన ప్రీ వెడ్డింగ్‌కు సంబంధించిన అద్భుతమైన ఫొటోలను కీర్తి షేర్ చేసింది. 'తమిళ్ అమ్మాయి' అంటూ సంగీత్, మెహందీ ఫోటోలను పంచుకుంది. ఈ వేడుకల్లో కీర్తి ఎంతో జాయ్‌ఫుల్‌గా కనిపించింది. తన భర్త ఆంటోనీతో ఆటోలో వచ్చిన ఈ బ్యూటీ డ్యాన్స్ చేసి ఆకట్టుకుంది. సంగీత్ సందర్భంగా కీర్తి ధరించిన డ్రెస్ మరింత ఆకర్షణీయంగా కనిపించింది. ఈ ఫొటోలు ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతున్నాయి.



# స్పిరిట్ షూటింగ్‌కు ముహూర్తం ఫిక్స్!

సలార్, కల్కి సినిమాలతో బ్యాక్ టు బ్యాక్ హిట్స్ సొంతం చేసుకున్నాడు పాన్ ఇండియా స్టార్ నటుడు ప్రభాస్. ప్రస్తుతం ఈ స్టార్ హీరో చేతిలో దాదాపు అరడజనుకు పైగా సినిమాలున్నాయి. కాగా కొవిడ్‌కి ముందు ఏడాదిలో ప్రభాస్ ఒక్క సినిమా మాత్రమే రిలీజయ్యేది. అయితే 2023లో ఆ రూల్ ని బ్రేక్ చేశాడు ప్రభాస్. 2023లో డార్లింగ్ నటించిన రెండు సినిమాలు విడుదలయ్యాయి. కానీ 2024లో మళ్లీ కల్కి సినిమా మాత్రమే ప్రేక్షకుల ముందుకు వచ్చింది. అయితే ఇప్పుడు ఏడాదికి రెండు సినిమాల రూల్ ను కచ్చితంగా ఫాలో అవ్వాలని ప్రభాస్ గట్టిగా అనుకుంటున్నాడట. అందులో భాగంగానే ఈ ఏడాది డార్లింగ్ నటించిన రెండు సినిమాలు రిలీజ్ కానున్నాయని తెలుస్తోంది. త్వరలోనే ప్రభాస్ కొత్త సినిమా షూటింగ్ కూడా ప్రారంభించనున్నారు. ప్రస్తుతం ప్రభాస్ నటిస్తున్న 'ది రాజా సాబ్' సినిమా షూటింగ్ దాదాపు పూర్తి కావొచ్చింది. ఇక హను రాఘవపూడి దర్శకత్వంలో సినిమా షూటింగ్ కూడా జరుగుతోంది. వీటితో పాటు సందీప్ రెడ్డి వంగ దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'స్పిరిట్' సినిమా షూటింగ్ కూడా స్టార్ట్ చేయనున్నాడు డార్లింగ్. మేలో 'స్పిరిట్' సినిమా షూటింగ్‌ను ప్రారంభించే అవకాశముంది. ఏడాదిలోగా ఈ సినిమా షూటింగ్ పూర్తవుతుందని సమాచారం. 2026 ప్రారంభంలో లేదా మధ్యలో స్పిరిట్ విడుదల అయ్యే అవకాశముంది. నిజాయతీపరుడైన ఓ పోలీస్ ఆఫీసర్ పగ ప్రతీకార కథతో 'స్పిరిట్' సినిమా తెరకెక్కుతోందని తెలుస్తోంది. తన నిజాయితీ కారణంగా ఉద్యోగం పోగొట్టుకున్న ఓ పోలీసు అధికారి తన కుటుంబాన్ని చంపడానికి ప్రయత్నించిన విలన్‌ని వేటాడడం అనే కథాంశంతో ఈ సినిమా సాగుతుందని సమాచారం. సినిమా ఫస్ట్ హాఫ్‌లో నిజాయితీగా, క్రమశిక్షణతో ఉండే ప్రభాస్ సెకండ్ హాఫ్‌లో మోస్ట్ వయలెంట్ గా కనిపించనున్నడని టాక్ . 'అర్జున్ రెడ్డి', 'యానిమల్' వంటి సినిమాలకు దర్శకత్వం వహించిన సందీప్ రెడ్డి ఈ స్పిరిట్ సినిమాను తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రం తన గత రెండు చిత్రాలకు భిన్నంగా ఉంటుందని ఇది వరకే సందీప్ వంగా తెలిపారు. బాలీవుడ్ కు చెందిన భూషణ్ కుమార్ ఈ చిత్రానికి నిర్మాతగా వ్యవహరించనున్నారు.




# 'తండేల్' కోసం రాబోతున్న పుష్పరాజ్!

పుష్ప 2 సినిమాతో ఇండియా వైడ్ బ్లాక్ బస్టర్ అందుకున్న ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ చాలా రోజుల తర్వాత ఒక సినిమా వేడుకలో పాల్గొనబోతున్నట్లు తెలుస్తుంది. పుష్ప 2 విడుదల సందర్భంగా సంధ్య థియేటర్ వద్ద జరిగిన ఘటనలో అరెస్ట్ అయిన అల్లు అర్జున్ ఆ తర్వాత బెయిల్ మీద బయటికి వచ్చిన విషయం తెలిసిందే. ఆ ఘటన అనంతరం మీడియా ముందుకు రావడం చాలా తగ్గించాడు అల్లు అర్జున్. తాజాగా ఆయన తన తండ్రి నిర్మాణంలో వస్తున్న సినిమా ఈవెంట్‌కి గెస్ట్‌గా హాజరుకాబోతున్నాడు. నటుడు అక్కినేని నాగ చైతన్య ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం తండేల్ మలయాళీ బ్యూటీ సాయి పల్లవి కథనాయికగా నటిస్తుండగా.. చందు మొండేటి దర్శకత్వం వహిస్తున్నాడు. గీతా ఆర్ట్స్ బ్యానర్‌పై అల్లు అరవింద్ ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం ఫిబ్రవరి 07న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా వరుస ప్రమోషన్స్ నిర్వహిస్తుంది చిత్రబృందం. తాజాగా తండేల్ ప్రీ రిలీజ్ వేడుకను నిర్వహించబోతుండగా.. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా అల్లు అర్జున్ రాబోతున్నట్లు తెలుస్తుంది. ఇక చాలా రోజుల తర్వాత అల్లు అర్జున్ ఒక మూవీ వేడుకకు వస్తుండటంతో ప్రేక్షకులతో పాటు ఆయన అభిమానులు ఆసక్తికరంగా ఎదురుచూస్తున్నారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com